PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 73 | విజయవాడ, శుక్రవారం 13 అక్టోబర్ 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 13 October 2023 | Rs

ట్రాక్ నిర్వహణ అధ్వానం

- బీహార్ రైలు ప్రమాదానికి కారణమిదే
- ప్రాథమిక విచారణ నివేదిక

7

8

ఈ నిబంధనలు పాటించాల్సిందే!

- టోపీలు, మొబైల్స్, అత్యవసర మందులకే అనుమతి
- రేపు అహ్మదాబాద్‌లో భారత్ × పాకిస్తాన్ మ్యాచ్

ఆకలి కేకలు!

- 125 దేశాల్లో 111వ స్థానంలో భారత్
- గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 2023 విడుదల
- 2015 నుండి పురోగతి శూన్యం
- మన తరువాత ఆఫ్ఘనిస్తాన్, సబ్ సహారా దేశాలు

న్యూఢిల్లీ : పేదరిక నిర్మూలన గురించి, అభివృద్ధి గురించి కేంద్ర ప్రభుత్వం చెబుతున్న మాటల్లోని డొల్లతనం మరోసారి బట్టబయలైంది. ఏదో ఒకటి తిని కడుపునింపుకోవడానికి కూడా వీలుకాని కటిక పేదరికంలో పెద్ద సంఖ్యలో ప్రజానీకం మగ్గుతున్నారు. గురువారం విడుదలైన గ్లోబల్ హంగర్ ఇండెక్స్- 2023 నివేదిక దేశ వ్యాప్తంగా నెలకొన్న ఆకలికేకల పరిస్తితిని కళ్లకు కడుతోంది. 125 దేశాల ఆకలి సూచిలో భారతదేశం 111వ స్థానంలో ఉన్నట్లు ఈ నివేదిక పేర్కొంది. గత ఏడాది 121 దేశాల్లో ఈ సర్వే నిర్వహించగా 107వ స్థానంలో మన దేశం నిలిచింది. ఈ ఏడాది నాలుగుదేశాలను ఆదనంగా పరిగణలోకి తీసుకోగా దేశ స్థానం కూడా దిగజారింది తాజా నివేదక ప్రకారం వంద పాయింట్ల స్కేలులో ఆఫ్ఘనిస్తాన్, హైతి, సబ్ సహారా దేశాల సరసన భారత్ నిలవడం చర్చనీయాంశంగా మారింది. ఆ దేశాల కన్నా కొంచెం మెరుగైన స్థానంలో భారత్ ఉన్నట్లు నివేదికలో పేర్కొన్నారు. 2015వ సంవత్సరం నుండి దేశ వ్యాప్తంగా ఆకలిపై పోరాటంలో పురోగతి లేదని, ఫలితంగా ఈ పరిస్తితి ఏర్పడిందని వివరించింది. వంద పాయింట్ల స్కేలులో జీరో అంటే అస్సలు ఆకలి బాధలు లేకపోవడమని అర్థం. వంద అంటే అత్యంత అధ్వాన్నమైన పరిస్థితి. ఈ స్కేలులో భారత్ 28.7 స్కోర్ వద్ద వుంది. పోషకాహార లోపం, పిల్లల్లో ఎదుగుదల సమస్యలు, బరువు తగ్గుదల, బాలల మరణాలు తదితర అంశాలతో కూడిన ఫార్ములా ఆధారంగా జిహెచ్ఐ స్కోర్‌ను లెక్కిస్తారు. 2000, 2015 మధ్యలో ఆకలి బాధలను పరిష్కరించడంలో భారత్ పనితీరు బాగుందని, ఆ సమయంలో గణనీయమైన విజయాలను సాధించిందని నివేదిక పేర్కొంది. 2వేల సంవత్సరంలో 38.4గా వున్న స్కోర్ 2008లో 35.5గా వుండగా, 2015లో 29.2కి చేరింది. గత ఎనిమిదేళ్ళలో కేవలం 0.5పాయింట్లు మాత్రమే తగ్గింది. పోషకాహారం లోపంతో బాధపడే వారి సంఖ్య 2017లో 7.5శాతంగా వుండగా, 2022లో 9.2శాతానికి పెరిగింది. అంటే 73.5 కోట్ల మంది ప్రజలు పోషకాహారం లోపం బారిన పడ్డారు. తీవ్రమైన ఆకలి బాధలను ఎదుర్కొంటున్న దేశాల్లో దక్షిణాసియా, ఆఫ్రికా, దక్షిణ సహారా ప్రాంతాలు వున్నాయి. వీటి జిహెచ్ఐ స్కోర్లు 27గా వున్నాయి.

రియల్ ఎస్టేట్ కోసమే విశాఖకు

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

తన నివాసాన్ని, క్యాంపు కార్యాలయాలను ముఖ్యమంత్రి విశాఖకు తరలిస్తామనడం కేవలం విశాఖలో ఉండే రియల్ ఎస్టేట్ ప్రయోజనాల కోసం తప్ప అందులో రాష్ట్ర ప్రయోజనాలు లేవని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. తరలింపు వల్ల రాష్ట్ర ప్రయోజనాలు ఏమి లేవన్నారు. వ్యవసాయరంగ పరిస్థితులు- ప్రత్యామ్నాయ విధానాలు అనే రాష్ట్రస్థాయి సదస్సుకు కర్నూలుకు విచ్చేసిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై సమీక్ష చేయడానికి ఈ హంగామా చేస్తున్నట్లుగా ప్రభుత్వం నమ్మబలుకుతోంద న్నారు. ఇంత కన్నా పచ్చిదగా, మోసం లేదన్నారు. ఎందుకంటే సిఎం మూడు రాజధానుల గురించి మాట్లాడారని, అలాంటప్పుడు కర్నూలులో క్యాంపు కార్యాలయం పెట్టరా? కర్నూలుకు ప్రభుత్వ శాఖలు తరలించారా? అని ప్రశ్నించారు. ఒకవైపు అమరావతి రాజధానిని అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. అక్కడి రైతులను తుంగలో తొక్కి ఇప్పుడు ఎవరినో ఉద్ధరిస్తామని అంటున్నారని తెలిపారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయకుండా ఈ నాలుగేళ్ల నిద్ర పోతున్నారా? రాయలసీమ అభివృద్ధికి క్యాంపు ఆఫీస్ అవసరం లేదా? అని ప్రశ్నించారు. ఈ రకమైన మోసపు మాటలను ప్రజలు విశ్వసించరన్నారు.

సొంతింటి కల నెరవేర్చాం

- రాష్ట్రవ్యాప్తంగా 17వేల జగనన్న కాలనీలు
- సామర్లకోట సభలో సిఎం జగన్మోహన్‌రెడ్డి

7.43 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే పేదల సొంతింటి కలను నిజం చేశామని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 17వేల జగనన్న కాలనీలు ఏర్పాటు అవుతున్నాయన్నారు. 21.76 లక్షల ఇళ్ల నిర్మాణాలు చేపట్టి, 7.43 లక్షల ఇళ్లను పూర్తి చేశామన్నారు. లక్షల విలువైన ఆస్తిని అక్కచెల్లెమ్మల చేతిలో పెడుతున్నామన్నారు. 77 వేల ఎకరాలు సేకరించి పట్టాలు ఇచ్చామన్నారు. ఇళ్ల పట్టాల మార్కెట్ విలువ ప్రాంతాన్ని బట్టి ఒక్కో ఇంటిస్థలం విలువ రూ.2.5 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు ఉందన్నారు. రూ. 75 వేల కోట్ల విలువైన స్థలాలను పేదలకు ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు. ఒక్కో ఇంటికి రూ.2.70 లక్షలు సాయం చేస్తున్నామన్నారు. కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం మరో రూ.32 వేల కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. కాకినాడ జిల్లా సామర్లకోట ఇటిసి జగనన్న కాలనీలో గురువారం సామూహిక గృహ ప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులతో మాట్లాడారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. తర్వాత ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని మిగతా 2లో

సభలో సిఎంకు జగనన్న ఇంటి నమూనాను అందిస్తున్న మంత్రులు వేణు, విశ్వరూప్, కలెక్టర్ తదితరులు

సివిల్స్ అభ్యర్థులకు ఆర్థిక సహాయం

- 'జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహం' పథకం ప్రారంభం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

యునియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యుపిఎస్‌సి) నిర్వహించే సివిల్ సర్వీసెస్ రాసే అభ్యర్థులకు రాష్ట్రప్రభుత్వం ఆర్థిక సహాయం అందించనుంది. 'జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం' పథకం కింద ఈ సహాయాన్ని అందించనున్నట్లు జివో 58ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి గురువారం విడుదల చేశారు. ఈ జిఓ ప్రకారం యుపిఎస్‌సి నిర్వహించే సివిల్ ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు ప్రధాన పరీక్షకు సన్నద్ధమయ్యేందుకు రూ.1లక్ష ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించనుంది. ప్రధాన పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు రూ.50వేల ఆర్థిక సహాయం అందించనుంది. యుపిఎస్‌సి ఫలితాలు విడుదల అయిన వెంటనే దరఖాస్తులు ఆహ్వానిస్తూ ప్రభుత్వం ప్రకటన విడుదల చేస్తుంది. ఈ ప్రకటన వెలుబడిన 15 రోజుల్లో అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి. అర్హులైన దరఖాస్తులను మూడు రోజుల్లో ప్రభుత్వం ఎంపిక చేస్తుంది.

వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలి

- పారిశ్రామికవేత్తలకు భూములు కట్టబెట్టడమే అభివృద్ధా?
- వ్యవసాయ రంగానికి ప్రధాన శత్రువు మోడీనే
- నవంబర్ 7న విజయవాడలో బహిరంగ సభ
- 'వ్యవసాయ రంగ పరిస్థితులు-ప్రత్యామ్నాయ విధానాలు' సదస్సులో వి.శ్రీనివాసరావు

సదస్సులో మాట్లాడుతున్న శ్రీనివాసరావు, వేదికపైన నాయకులు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలని, అందుకు అందరూ ఐక్యంగా పోరాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కోరారు. 'వ్యవసాయ రంగ పరిస్థితులు-ప్రత్యామ్నాయ విధానాలు' అనే అంశంపై కర్నూలు బిఎఎస్ కల్యాణమండపంలో గురువారం రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించారు. తొలుత హరిత విప్లవ పితామహుడు ఎంఎస్.స్వామినాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ రంగం అస్తవ్యస్తంగా ఉందన్నారు. చావలేక సాగు చేస్తున్నారని, సాగు చేసి చస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్నాయని, అందులో కౌలు రైతులు ఎక్కువగా ఉన్నారన్నారు. తొమ్మిది గంటల విద్యుత్ ఇస్తామని ప్రభుత్వం బాకా ఊదుతోందని, ఎక్కడ ఇస్తున్నారని ప్రశ్నించారు. వ్యవసాయ రంగాన్ని దెబ్బకొట్టి పారిశ్రామికవేత్తలకు భూములు కట్టబెట్టడమే ప్రభుత్వం దృష్టిలో అభివృద్ధి అని చెప్పారు. వ్యవసాయాన్ని కార్పొరేట్ వ్యవసాయంగా మార్చేందుకు కుట్ర కొనసాగుతోందని, రైతులు చైతన్యంతో తిప్పికొట్టాలని కోరారు. . భూములను అప్పనంగా కార్పొరేట్లకు కట్టబెడితే దేశానికి తిండి పెట్టేదెవరని ప్రశ్నించారు. మోడీ చట్టాలను రాష్ట్రంలో జగన్ సమర్థిస్తూ మళ్లీ రైతులకు జిందాబాద్ కొట్టడం రైతులను మోసం చేయడం తప్ప మరొకటి కాదన్నారు. వ్యవసాయ రంగానికి ప్రధాన శత్రువు కేంద్రంలోని మోడీ ప్రభుత్వమేనన్నారు. ఆదాయం రెట్టింపు చేస్తామని అప్పులు, ఆత్మహత్యలు రెట్టింపు చేశారని విమర్శించారు. రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా సాయం చేస్తున్నామని చెప్పడం ఎవరిని ఉద్ధరించడానికి అని ప్రశ్నించారు. గిట్టుబాటు ధరను, నీటి వనరులను గ్యారెంటీ చేయాలన్నారు. ఎన్‌డిఎతో ఎందుకు ఉండాల్సి వచ్చిందో పవన్ కల్యాణ్ ఇంత వరకూ వివరణ ఇవ్వలేదన్నారు. రాష్ట్ర రాజకీయ ఎజెండాను ప్రజా సమస్యల మీదకు మిగతా 2లో

'మార్షల్ లా' రోజులు గుర్తుకొస్తున్నాయి

- స్వతంత్ర మీడియాపై ఆగని కక్షసాధింపు

26 వారాల గర్భస్థ శిశువును చంపలేం

- సుప్రీం విచారణ నేటికి వాయిదా

పేటియం పేమెంట్స్ బ్యాంక్‌కు భారీ జరిమానా

- కెవైసి నిబంధనల అమల్లో విఫలం
- ఆ సంస్థకు రూ.5.39 కోట్ల పెనాల్టీ : ఆర్‌బిఐ

• లోపలి పేజీల్లో.. •

బిజెపితో టిడిపి పొత్తు?

- తెలుగు తమ్ముళ్లలో అంతర్మథనం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బిజెపితో కలిసే అంశంపై టిడిపిలో అంతర్మథనం మొదలైంది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బుధవారం భేటీ అయిన విషయం తెలిసిందే. ఈ భేటీలో చంద్రబాబు అరెస్టు, కేసులతోపాటు పొత్తు అంశం కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం. బిజెపితో పొత్తుపై టిడిపి నేతలు అయోమయంలో ఉన్నారు. చంద్రబాబును రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించిందని, ఆ సమయంలో రాజ్యాంగపరంగా కేంద్రం సాయం చేస్తుందని వేచి చూశామని, కానీ ఎలాంటి స్పందన రాలేదని ఆ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అరెస్టుపై అమిత్‌షాను కలిసేందుకు లోకేష్ ఢిల్లీలో శతవిధాలా ప్రయత్నించారని, కనీసం పట్టించుకోలేదని పార్టీ నేతలు చెబుతున్నారు. ఇప్పుడు తన ప్రయోజనం కోసం బిజెపి పొత్తు అంశం తెరపైకి తీసుకొచ్చిందని అంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆ పార్టీతో కలిస్తే కొన్ని తరగతుల వారు పార్టీకి దూరమవుతారనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వంపై ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ వర్గాల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని టిడిపి నేతలు అంటున్నారు. లౌకిక పార్టీగా పార్టీకి పేరు ఉందని, పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు గతంలో కూడా లౌకికవాదానికే కట్టుబడి నిర్ణయాలు తీసుకున్నారని గుర్తు చేస్తున్నారు. బిజెపితో కలిస్తే లౌకికవాదం అనే పదానికి సార్థకత ఉండదని భావిస్తున్నారు. బిజెపి అధికారంలో ఉన్న మణిపూర్‌లో మారణకాండను ప్రస్తావిస్తున్నారు. రాష్ట్రంలో కర్నూలు, గుంటూరు, కృష్ణా, కడప, ప్రకాశం జిల్లాల్లో మైనార్టీలు ఎక్కువగా ఉన్నారు. ఉత్తరాంధ్రలో గిరిజనులు అధికంగా ఉన్నారు. కోస్తా జిల్లాల్లో క్రిస్టియన్ల ప్రభావం ఉంటుంది. బిజెపితో కలిస్తే ఈ సెక్షన్ల ప్రజలు పార్టీకి దూరమవుతారనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదనే ఆగ్రహం రాష్ట్ర ప్రజల్లో ఉందంటున్నారు. విభజన హామీలు, ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు, వెనుకబడిన జిల్లాల ప్రత్యేక ప్యాకేజీ వంటి హామీలను పదేళ్ల నుంచి నెరవేర్చడం లేదనే అసంతృప్తి ప్రజల్లో ఉందంటున్నారు.

చంద్రబాబు అరెస్టుకు కేంద్ర ప్రభుత్వం మద్దతు కూడా ఉందని అభిప్రాయం తెలుగు తమ్ముళ్లలో ఉంది. కేవలం తెలంగాణ ఎన్నికల్లో ప్రయోజనం పొందేందుకే బిజెపి పొత్తు అంశాన్ని తెరపైకి తీసుకొస్తుందని అంటున్నారు. ఆ రాష్ట్రంలో ఉన్న టిడిపి కార్యకర్తలను, ఆంధ్ర సెటిలర్ల ఓట్ల ద్వారా ఎన్నికల్లో గెలిచేందుకు ప్రయత్నిస్తోందని చెబుతున్నారు. బిజెపితో పొత్తు లేకుండా ఎన్నికలకు వెళ్తేనే ప్రజలు ఆదరిస్తారనే భావన వ్యక్తం చేస్తున్నారు.

చంద్రబాబుకు అస్వస్థత

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి, అమరావతి బ్యూరో

తూర్పుగోదావరి జిల్లా సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు గురువారం అస్వస్థతకు గురయ్యారు. ఆ చర్మ సంబంధిత అలెర్జీతో పాటు ఆయన బరువు కూడా బాగా తగ్గినట్టు సమాచారం. చంద్రబాబు చర్మంపై పలు చోటోల దద్దుర్లు, ఇన్‌ఫెక్షన్‌తో ఆయన ఇబ్బందిపడుతున్నట్లు వైద్యులు కూడా ధృవీకరించారు. ఉక్కపోత, ఎండవేడిమి బాబు అస్వస్థతకు కారణమని భావిస్తున్నారు. బాబు అనారోగ్యం విషయాన్ని జైలు అధికారులు రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆస్పత్రికి తెలియచేశారు. రాజమండ్రి సెంట్రల్ జైలు డిప్యూటీ సూపరింటెండెంట్ రాజ్‌కుమార్ ఒక లేఖలో చర్మవ్యాధి వైద్య నిపుణులను తక్షణమే పంపించాలని జిజిహెచ్ సూపరింటెండెంట్‌ను. కోరారు. దీంతో ఒక అసోసియేట్ ప్రొఫెసర్‌ను, ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను జిజిహెచ్ అధికారులు కేటాయించారు. కోర్టు ఆదేశాల మేరకు ప్రత్యేక వైద్య బృందం చంద్రబాబు ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న విషయం తెలిసిందే. ఆయనకు స్కిన్ అలర్జీ వచ్చినట్లు వైద్యులు సత్యనారాయణ, సునీత తెలిపారు. కొన్ని మెడిసిన్స్, లోషన్స్ వాడాలని సూచించినట్లు తెలిపారు. రెండు రోజుల క్రితం చంద్రబాబు డీ హైడ్రేషన్‌తో బాధ పడుతున్నట్టు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఆయన తాజా ఆరోగ్య పరిస్థితి కుటుంబ సభ్యుల్లోనూ, టిడిపి శ్రేణుల్లోనూ ఆందోళన కలిగిస్తోంది.

సోమవారం కోర్టు ముందుకు

ఫైబర్ నెట్ కేసులో ఎసిబి కోర్టు ముందు ప్రవేశ పెట్టాలని గురువారం ఎసిబి కోర్టు ఆదేశించింది. ఫైబర్‌నెట్ కేసులో సోమవారం ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల లోపు చంద్రబాబు నాయుడును వ్యక్తిగతంగా కోర్టులో హాజరుపర్చాలని ఎసిబికోర్టు జడ్జి ఆదేశాలు జారీ చేశారు. సిఐడి దాఖలు చేసిన పిటి వారెంట్‌ను అనుమతించిన విజయవాడ ఎసిబి కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. చంద్రబాబునాయుడుకు ఈనెల 19వరకు జ్యుడీషియల్ రిమాండ్ వుంది. చంద్రబాబునాయుడు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై మిగతా 2లో

విసిల నియామక జిఓల అమలు నిలుపుదల

- హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

ప్రజాశక్తి-అమరావతి

ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ వర్సిటీ, శ్రీవెంకటేశ్వర వెటర్నరీ వర్సిటీ వైస్ ఛాన్సలర్ల నియామ కాల జిఓల అమలును హైకోర్టు నిలిపేసింది. ఈ మేరకు జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు గురువారం మధ్యంతర ఆదేశాలు జారీ చేశారు. విసిల నియామక విధివిధానాల జిఓలను సవాలు చేస్తూ పి నర్సింహరావు, మహ్మద్ హఫీజ్ విడివిడిగా వ్యాజ్యాలు వేశారు. సమగ్ర వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. విచారణ ను మూడు వారాలకు వాయిదా వేసింది. వైస్ ఛాన్సలర్ల నియామక నిబంధనలను ప్రభుత్వం అమలు చేయలేదని, యుజిసి నిబంధనలకు వ్యతిరేకంగా చేసిందని పిటిషనర్ల తరపున న్యాయవాదులు వాదించారు.

జాతీయ ఐక్యతా ప్రభుత్వం ఏర్పాటు

- 'ఆపరేషన్ అజయ్' ప్రారంభం

జెరూసలెం : మితవాద ప్రధానిగా బెంజిమిన్ నెతన్యాహు నేతృత్వంలో యుద్ధ సమయంలో జాతీయ ఐక్యతా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఇజ్రాయిల్ ప్రకటించింది. మాజీ రక్షణ మంత్రి, మిలటరీ చీఫ్ బెన్నీ గంట్జా, నెతన్యాహుతో కలిసి ఈ మేరకు ఒక సంయుక్త ప్రకటన చేశారు. ఐదుగురు సభ్యులతో' యుద్ధ పరిస్థితుల నిర్వహణా' మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మంత్రివర్గంలో నెతన్యాహు, గాంట్జా, ప్రస్తుత రక్షణ మంత్రి యోవా గలాంట్‌లతో పాటు మరో ఇద్దరు ఉన్నతాధికారులు పరిశీలక సభ్యులుగా వుంటారు. యుద్ధం కొనసాగుతున్నంత కాలమూ యుద్ధానికి సంబంధించి ఎలాంటి చట్టాలు కానీ, నిర్ణయాలు తీసుకోవడంగానీ ప్రభుత్వం చేయదని ఆ ప్రకటన పేర్కొంది. మితవాద, అతివాద-సాంప్రదాయ పార్టీలతో కలగలిసిన ఈ జాతీయ ఐక్యతా ప్రభుత్వం ఎంతకాలం నిలబడుతుందనేది ప్రశ్నార్థకమే. ఆస్పత్రుల్లో సరఫరాలు తగ్గిపోతుండడం, మరికొన్ని గంటల్లో విద్యుత్ సరఫరాలు నిలిచిపోతాయని భావించడంతో పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుంది.

ప్రారంభమైన 'ఆపరేషన్ అజయ్'

ఇజ్రాయిల్‌లో చిక్కుకుపోయిన భారతీయులను తరలించేందుకు భారత ప్రభుత్వం 'ఆపరేషన్ అజయ్' పేరుతో తరలింపు ప్రక్రియ గురువారం చేపట్టింది. విదేశాంగ మంత్రి జై శంకర్ ఈ తరలింపు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు. ప్రత్యేక విమానాలను ఏర్పాటు చేశామని, ఇతర ఏర్పాట్లన్నీ జరుగుతున్నా యన్నారు. ఇజ్రాయిల్‌లో 18వేల మంది భారతీయులు వున్నారు. వీరిలో ఐటి ఉద్యోగులు, వజ్రాల వ్యాపారులు, విద్యార్థులు, కేర్ గివర్స్‌గా పనిచేస్తున్నవారు వున్నారు. 'ముందు వచ్చిన వారిని ముందుగా తీసుకెళ్ళడం' అనే పద్ధతిపై 230మంది భారతీయులను తీసుకుని గురువారం రాత్రి మొదటి విమానం బయలు దేరింది. భారత్‌కు వచ్చే భారతీయులు టిక్కెట్ ఫీజు చెల్లించనక్కరలేదు. భారత ప్రభుత్వమే ఆ ఖర్చును భరిస్తుంది. భారతీయుల భద్రత కోసం ఇజ్రాయిల్ అన్ని చర్యలు తీసుకుంటుందని ఇజ్రాయిల్‌లో భారత రాయబారి సంజీవ్ సింగ్లా ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.

ఇజ్రాయిల్ దాడిలో తీవ్ర గాయాల పాలై రోదిస్తున్న చిన్నారులు

హమాస్‌ది 'టెర్రర్' చర్యే

- పాలస్తీనా సార్వభౌమత్వానికి మద్దతు ఉంటుంది
- మోడీ ప్రభుత్వ స్వల్ప సవరణ

7

రెగ్యులేటర్ల నిర్మాణం జరిగేనా?

2022 జూన్‌లోనే శంకుస్థాపన చేస్తామని సిఎం హామీ

- నేటికీ పూర్తి కాని టెండర్ల ప్రక్రియ
- కొల్లేరుపై తీవ్ర నిర్లక్ష్యం

ప్రజాశక్తి- ఏలూరు ప్రతినిధి

కొల్లేరు రెగ్యులేటర్ల నిర్మాణంపై ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకొచ్చి నాలుగున్నరేళ్లు గడిచినా ఇప్పటికీ వీటి నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ కూడా పూర్తి కాలేదు. దీంతో, కొల్లేరు రెగ్యులేటర్ల నిర్మాణం, పర్యాటక అభివృద్ధిపై ప్రభుత్వం ఇచ్చిన హామీలు నీటిమూటలయ్యాయి. కొల్లేరు అభయారణ్యంలోకి సముద్రంలోని ఉప్పునీరు చేరి కలుషితమవుతోందని, కొల్లేరును కాపాడుకునేందుకు ఉప్పుటేరుపై మూడు రెగ్యులేటర్ల నిర్మాణం చేస్తామని వైసిపి ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆకివీడు మండలం దుంపగడప, మొగల్తూరు మండలం మోళ్లపర్రు, కృష్ణా జిల్లా పడితడక వద్ద రెగ్యులేటర్లు నిర్మించనున్నట్లు ప్రకటించింది. ఇందుకు సంబంధించి రూ.470 కోట్లు నిధులు కూడా మంజూరు చేసినట్లు చెప్పింది. 2022 మే 16న గణపవరం మండలంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రెగ్యులేటర్ల నిర్మాణానికి వెంటనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి వచ్చే జూన్‌లో శంకుస్థాపన చేస్తామని ప్రకటించారు. ఏడాదిన్నర గడిచినా ఇప్పటి వరకూ కనీసం టెండర్ల ప్రక్రియ కూడా పూర్తి కాలేదు. రెగ్యులేటర్ల నిర్మాణం జరుగుతుందో? లేదో? కూడా తెలియని పరిస్థితి ఉంది. రెగ్యులేటర్లు లేకపోవడంతో సముద్రం నుంచి ఉప్పు నీరు కొల్లేరులోకి ఎగదన్నుతోంది. దీంతో, మంచినీటి సరస్సు కలుషితమవుతోంది. కొల్లేరులో సహజంగా పెరిగే మత్స్యసంపద హరించుకుపోతోంది. కొల్లేరుపై ఆధారపడి జీవిస్తోన్న దాదాపు 120 గ్రామాలకు చెందిన వారి బతుకుదెరువు ప్రశ్నార్థకంగా మారింది. కొల్లేరును ఆనుకుని ఉన్న గ్రామాల ప్రజలు సంప్రదాయ పద్ధతిలో వరి సాగు, మత్స్యకార సామాజిక తరగతికి చెందిన వడ్డేరలు కొల్లేరులో సంప్రదాయ చేపల వేట చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఉప్పు నీరు చేరడంతో పంటలపైనా, చేపల వేటపైనా ప్రభావం చూపుతోంది. అక్కడి ప్రజలకు జీవనం ఇబ్బందికరంగా మారింది. రెగ్యులేటర్ల నిర్మాణం జరిగితే కొల్లేరు ప్రజలకు ఎంతగానో మేలు జరగనుంది. కొల్లేరులోకి 67 డ్రెయిన్లు కలుస్తున్నాయి. ఫ్యాక్టరీల కాలుష్యం డ్రెయిన్లలోకి చేరి కొల్లేరును చుట్టుముడుతోంది. రెగ్యులేటర్ల నిర్మాణం జరిగితే కాలుష్యాన్ని అరికట్టేందుకు మార్గం సుగమం అవుతుంది. ప్రభుత్వం మాత్రం కొల్లేరు ప్రజల గురించి ఏ మాత్రమూ పట్టించుకోవడం లేదు. రెగ్యులేటర్ల నిర్మాణంపై ఇరిగేషన్ ఎస్ఇ కె.శ్రీనివాస్‌ను వివరణ కోరగా, మూడుసార్లు టెండర్లు పిలిచామని, ఎవరూ రాలేదని, అంచనాలు మార్పుచేసి ప్రభుత్వానికి పంపించామని, అనుమతి వచ్చిన వెంటనే మళ్లీ టెండర్లు పిలుస్తామని చెప్పారు.

పర్యాటక అభివృద్ధి కాగితాలకే పరిమితం

కొల్లేరును పర్యాటకంగా అభివృద్ధి చేస్తామంటూ గడిచిన ఎన్నికల్లో వైసిపి హామీ ఇచ్చింది. దీనిపై ఇప్పటి వరకు ఒక్క అడుగూ ముందుకు పడలేదు. 77 వేల ఎకరాల్లో కొల్లేరు విస్తరించి ఉంది. ఏటా 200 రకాల పక్షులు ఇక్కడికి ఇతర దేశాల నుంచి వలస వస్తున్నాయి. బోటింగ్, రిసార్ట్స్ వంటి పర్యాటక అభివృద్ధి జరిగితే ప్రభుత్వానికి ఆదాయం రావడంతోపాటు స్థానికులకు ఉపాధి లభిస్తుంది. అయినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఇప్పటికే ఉన్న ఆటపాక పక్షుల కేంద్రాన్ని సైతం అభివృద్ధి చేయకుండా వదిలేసింది. గుడివాకలంక రిసార్ట్స్‌ను సైతం పక్కన పెట్టేసింది. అక్రమ చెరువుల తవ్వకాలకు అనధికారికంగా అవకాశం కల్పిస్తూ కొల్లేరును బడాబాబులకు అప్పగిస్తోన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వెంటనే రెగ్యులేటర్ల నిర్మాణం చేపట్టాలని, ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

అలవెన్సులు చెల్లించండి

- ఎన్ఎంయు

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

ఎపిఎస్ఆర్‌టిసి ఉద్యోగులకు 2022 నుంచి రావాల్సిన అన్ని రకాల అలవెన్సులను తక్షణం చెల్లించాలని ఎపిపిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటి అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావుకు గురువారం ఎన్ఎంయు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి రమణారెడ్డి, వై శ్రీనివాసరావు వినతిపత్రం అందజేశారు. ఆర్‌టిసి ఉద్యోగులకు పెండింగ్‌లో వున్న ఓవర్‌టైమ్, నైట్ అవుట్, డే అవుట్ వంటి అలవెన్సులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

ఎస్ఐ నియామకాలపై తీర్పు వాయిదా

ప్రజాశక్తి-అమరావతి

ఎస్ఐ నియామక ప్రక్రియలో శారీరక ధారుడ్య పరీక్షల్లో అభ్యర్థుల ఛాతి, ఎత్తును డిజిటల్ మీటర్ ద్వారా కొలవడాన్ని సవాల్ చేసిన పిటిషన్లపై హైకోర్టులో గురువారం వాదనలు పూర్తయ్యాయి. దీంతో తీర్పును రిజర్వులో పెడుతున్నట్లు న్యాయమూర్తి జస్టిస్ వి సుజాత ప్రకటించారు. డిజిటల్ మీటర్ ద్వారా అభ్యర్థుల ఎత్తు, ఛాతిని కొలవడం వల్ల పెద్ద సంఖ్యలో అనర్హులయ్యారని, మాన్యువల్‌గానే కొలతలు తీసుకునేలా పోలీస్ నియామక బోర్డును ఆదేశించాలని కోరుతూ పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు.

దొంగఓట్లతో గెలిచేందుకు వైసిపి ప్రయత్నం

- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు
- ఎన్నికల సంఘానికి ఫిర్యాదు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో దొంగ ఓట్లతో గెలిచేందుకు వైసిపి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు విమర్శించారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగేలా చూడాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. ఎన్నికల సంఘం ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనాను టిడిపి నాయకులతో కలిసి సచివాలయంలో గురువారం వినతిపత్రం అందించారు. రాష్ట్రంలో ఓట్ల దొంగలు పడ్డారని, దేశంలో ఎక్కడా లేని విధంగా వ్యవస్థను ఏర్పాటు చేశారని భేటీ అనంతరం మీడియాతో అచ్చెన్నాయుడు చెప్పారు. ప్రతిపక్షాల ఓట్లను తొలగిస్తున్నారని, వారికి అనుకూలంగా ఉన్నవారి పేర్లను బూత్‌లలో చేర్చి అక్రమంగా గెలవాలని చూస్తున్నారని విమర్శించారు. వాలంటీర్, సచివాలయ వ్యవస్థలను ఉపయోగించి ఎన్నికల విధానాన్ని భ్రష్టు పట్టించిన అంశాలను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. తిరుపతి ఎన్నికల్లో కూడా అవకతవకలు జరిగాయని తాము ఫిర్యాదు చేస్తే నామమాత్రంగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారే తప్ప ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని పేర్కొన్నారు.

వైసిపి నాయకులు వలంటీర్లతో ఫారం 6,7లను విపరీతంగా దరఖాస్తు చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బొండా ఉమామహేశ్వరరావు, వర్ల రామయ్య, ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు, తెనాలి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాలేరు నుంచే పోటీ

- వైఎస్ షర్మిల

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్రం పాలేరు నుంచే పోటీ చేస్తున్నట్టు వైఎస్ఆర్‌టిపి అధ్యక్షులు వైఎస్ షర్మిల ప్రకటించారు. గురువారం హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్‌లో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ.. 119 నియోజక వర్గాల్లో వైఎస్ఆర్‌టిపి పోటీ చేయనున్నట్టు తెలిపారు.

పాలేరుతోపాటు మరో నియోజక వర్గంలో తాను పోటీ చేయనున్నట్టు తెలిపారు. వైఎస్ విజయమ్మ, బ్రదర్ అనిల్ కూడా పోటీ చేయాలనే డిమాండ్ ఉన్నదని చెప్పారు. బి ఫామ్‌ల కోసం దరఖాస్తు పెట్టుకోవాలని పార్టీ నాయకులకు సూచించారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓటు చీలకుండా ఉండేందుకు కాంగ్రెస్‌తో కలిసి పోవాలనుకున్నామని చెప్పారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్‌తో చర్చలు జరిపామనీ, నాలుగు నెలలు కాంగ్రెస్ వైఖరి కోసం ఎదురు చూశామన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ సంక్షేమ పాలన తీసుకొస్తామని వైఎస్ షర్మిల పేర్కొన్నారు.

సిఎం వ్యాఖ్యలు దిగజారుడుతనం

- పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి-అమరామతి బ్యూరో

పవన్‌కల్యాణ్ పెళ్లిళ్ల గురించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిగజారి మాట్లాడుతున్నారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. గురువారం జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం చేతకాని తనాన్ని కప్పిపుచ్చుకునేందుకు పవన్‌కల్యాణ్ వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ సమస్యల్ని పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. లోఫెల్ పరీక్ష పేరుతో ఒప్పందం చేసుకుని రూ.వేలకోట్లు అవినీతికి సిఎం జగన్ పాల్పడ్డారని ఆరోపించారు.

బండారుకు నోటీసుల్లో తప్పు జరిగింది

హైకోర్టుకు చెప్పిన పోలీసులు

ప్రజాశక్తి-అమరావతి

టిడిపి మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తిని పోలీసులు అరెస్టు చేసిన తేదీ, అంతకముందు రోజు ఆయన ఇంటి వద్ద ఉన్న సిసి కెమెరాల ఫుటేజీని అందజేయాలని ఆయన్ను హైకోర్టు ఆదేశించింది. పోలీసులు, పిటిషనర్లు రికార్డు చేసిన వీడియో రికార్డులను కూడా అందజేయాలంది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ సిహెచ్ మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ టి రాజశేఖరరావుతో కూడిన డివిజన్ బెంచ్ గురువారం ఆదేశించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి రోజాపై బండారు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ గుంటూరులోని నగరంపాలెం, అరండల్‌పేట పిఎస్‌లలో కేసులు నమోదయ్యాయి. బండారు సోదరుడు సింహాద్రిరావు దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌ను గురువారం విచారణకు వచ్చింది. పోలీసులు ఇచ్చిన నోటీసులో 41ఎ, 41 (1)(బి) రెండు విషయాలను పేర్కొనడం తప్పేనని పోలీసుల తరపున న్యాయవాది వివేకానంద అంగీకరించారు.

41 (1)(బి) ఇచ్చాక అరెస్టు చేయాలన్నదే పోలీసుల ఉద్దేశమని వివరించారు. గతంలో 41ఎ నోటీసు ఇస్తే తీసుకోనందున అరెస్టు చేశామని చెప్పారని, ఇప్పుడు అందుకు విరుద్ధంగా చెబుతున్నారని హైకోర్టు వ్యాఖ్యానించింది. దీనిపై సమగ్ర విచారణ చేస్తామని చెప్పింది. విచారణను నవంబరు ఒకటికి వాయిదా వేసింది.

విద్యార్థుల ఆత్మ స్థైర్యాన్ని దెబ్బ తీయొద్దు

- విద్యాశాఖ మంత్రి బొత్స

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యార్థుల ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీసేలా కొన్ని రాజకీయ పార్టీలు, వ్యక్తులు అసత్యాలు మాట్లాడటం సరికాదని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. విద్యారంగానికి సంబంధించిన ప్రశ్నలను తమను అడిగితే చెబుతామన్నారు. సచివాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత విద్య, వైద్య రంగాల్లో నూతన సంస్కరణలు అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రపంచ స్థాయి పోటీ పరీక్షల్లో ధీటుగా నిలిచేందుకు ఉచితంగా ట్యాబ్లు పంపిణీ, బైజూస్ కంటెంట్, టోఫెల్ శిక్షణ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. బైజూస్‌తో కుదుర్చుకున్న ఒప్పందాల్లో ఎలాంటి అవినీతి జరగలేదన్నారు. 2023-24 నుంచి 2027-28 విద్యా సంవత్సరాల వరకూ టోఫెల్ శిక్షణ కోసం రూ.145 కోట్లు వెచ్చిస్తున్నామని చెప్పారు. 5వ తరగతికి టోఫెల్ ప్రైమరీ, 9వ తరగతికి టోఫెల్ జూనియర్ పేరుతో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ప్రైమరీ స్థాయిలో 6.31 లక్షల మందికి, జూనియర్ స్థాయిలో 14.39 లక్షల మందికి ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. దీనికోసం ప్రతి విద్యార్థికీ రూ.7.50 పరీక్ష ఫీజు ఉంటుందని, దీనికి రూ.1.55 కోట్లు ఖర్చవుతుందని అన్నారు.

దుర్భర స్థితిలో రాష్ట్ర సమాచార కమిషన్లు

- పెండింగ్‌లో 3 లక్షలు ఆర్‌టిఐ ఫిర్యాదులు
- స్పష్టం చేసిన నివేదిక

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలోని రాష్ట్ర సమాచార కమిషన్లు దుర్భర స్థితిలో ఉన్నాయి. దేశంలో 29 సమాచార కమిషన్‌లలో కనీసం నాలుగు పూర్తిగా పని చేయటం లేదు. సమాచార హక్కు చట్టం-2005కు సంబంధించి ప్రభుత్వాన్ని జవాబుదారీగా ఉంచడానికి ప్రయత్నిస్తున్న సతార్క్ నాగ్రిక్ సంగతన్ (ఎస్ఎన్ఎస్) సంస్థ నివేదిక పేర్కొంది. తెలంగాణ, మిజోరాం, త్రిపుర, ఝార్ఖండ్‌లో సమాచార కమిషన్ లేదు. ఝార్ఖండ్‌లో గత మూడేళ్లుగా, త్రిపురలో రెండేళ్లుగా కమిషన్ లేదు. ఎస్ఎన్ఎస్ గురువారం 2022-23కి సంబంధించి సమాచార కమిషన్‌ల పనితీరుపై నివేదిక కార్డును విడుదల చేసింది.

అక్టోబరు 3న ప్రధాన సమాచార కమిషనర్ ఉద్యోగ విరమణ చేయడంతో సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్ (సిఐసి)తో సహా మరో ఆరు రాష్ట్ర కమిషన్‌లు ప్రస్తుతం తలలేనివిగా ఉన్నాయి. మణిపూర్‌లో 56 నెలలుగా చీఫ్ లేకుండానే పనిచేస్తుంది. చట్టంలో అలాంటి నిబంధన ఏదీ లేనప్పటికీ, మరో అధికారిని తాత్కాలిక కమిషనర్‌గా నియమించారు. చత్తీస్‌గఢ్‌లో 2022 డిసెంబరు నుంచి చీఫ్ లేకుండా పనిచేస్తోంది. మహారాష్ట్ర ఈ సంవత్సరం ఏప్రిల్ నుంచి, బీహార్ మే నుంచి, పంజాబ్‌లో గత నెల నుంచి చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ లేకుండా పని చేస్తున్నాయి.

నివేదికను రూపొందించడంలో కీలక వ్యక్తి అంజలి భరద్వాజ్ మాట్లాడుతూ.. '2014 నుంచి ప్రభుత్వం సమాచార కమిషనర్‌ను ఎన్నడూ నియమించలేదు. ఇది కోర్టు ఆదేశాల మేరకు మాత్రమే ప్రభుత్వం నియమిస్తుంది' అని అన్నారు. ఎస్ఎన్ఎస్‌కు చెందిన అమృతా జోహ్రీ మాట్లాడుతూ.. 'సమాచార కమిషన్లను నిర్వీర్యం చేయడం పౌరుడి ప్రాథమిక సమాచార హక్కును అణచివేయడానికి ఒక మార్గం. అప్పీల్ చేయడానికి ఎవరూ లేకపోవడంతో సమాచారం కోరే అప్లికేషన్ ఎటువంటి అర్థం లేకుండా పోతుంది' అని అన్నారు.

'2019 మార్చి 31 నాటికి 26 సమాచార కమిషన్‌లలో మొత్తం 2,18,347 అప్పీళ్లు, ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయి. 2021 జూన్ 30 నాటికి అది 2,86,325కి చేరింది. 2022 జూన్ 30 నాటికి 3 లక్షలు దాటింది' అని నివేదిక పేర్కొంది. 'సమాచార కమిషన్లు విధించిన జరిమానాల విశ్లేషణ ప్రకారం 91 శాతం జరిమానాలు సంభావ్యంగా ఉన్న కేసుల్లో కమిషన్లు జరిమానాలు విధించలేదని చూపిస్తుంది' అని నివేదిక చెబుతోంది. అంతేకాకుండా పార్లమెంట్‌లో వార్షిక నివేదికను ప్రవేశపెట్టడం తప్పనిసరి. 29 సమాచార కమిషన్‌లలో 19 లేదా మొత్తం 66 శాతం 2021-22 వార్షిక నివేదికను ప్రచురించలేదని నివేదిక పేర్కొంది.

కిషన్‌రెడ్డి ఫోన్ చేస్తేనే అమిత్‌షాను కలిశాను

టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా తనను కలవాలనుకుంటున్నారని బిజెపి తెలంగాణ అధ్యక్షులు కిషన్‌రెడ్డి తనకు ఫోన్ చేశారని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. చంద్రబాబు అరెస్టు, ఆరోగ్యపరంగా పడుతున్న ఇబ్బందులను అమిత్‌షాకు వివరించానని చెప్పారు. న్యూఢిల్లీలోని మీడియాతో గురువారం ఆయన ఇష్టాగోష్టిగా మాట్లాడారు. సిఐడి తనను ఎందుకు పిలిచింది, ఎన్ని కేసులు నమోదు చేసిందనే వివరాలను అడిగారని తెలిపారు. ఆయన వద్ద ఎలాంటి రాజకీయ విషయాలూ చర్చకు రాలేదన్నారు.

తన తల్లి ఐటి రిటర్న్‌లపై సిబిడిటికి ఫిర్యాదు చేస్తానని చెప్పారు. ఎన్‌డిఎ, ఇండియా కూటములకు సమదూరంలో ఉన్నామని తెలిపారు. దాదాపు అన్ని ప్రాంతీయ పార్టీల నేతలనూ కలిశానని చెప్పారు. తాము సుప్రీంలో సవాల్ చేసిన 17ఎ అంశం చాలా కీలకమన్నారు. దీనిని పరిగణనలోకి తీసుకుంటే చాలామంది ఇబ్బంది పడతారని తెలిపారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌పై జగన్ ప్రేలాపనలు చూస్తుంటే పిచ్చి ముదిరిందని స్పష్టమవుతోందని ఒక ప్రకటనలో విమర్శించారు.

జగనన్న ఊళ్లు ఎక్కడున్నాయి? నక్కా ఆనంద్‌బాబు

ముఖ్యమంత్రి చెప్పిన జగనన్న ఊళ్లు ఎక్కడున్నాయో చెప్పాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్‌బాబు ప్రశ్నించారు. జగనన్న కాలనీలు, పేదలకు సెంటు పట్టాల పేరుతో వేలకోట్లు కొట్టేసి వైసిపి నేతలు, మంత్రులు బాగుపడ్డారని టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో విమర్శించారు. పేదల ఇంటి నిర్మాణానికి రూ.2.70 లక్షలు ఎక్కడిచ్చారో, ఎన్ని ఇళ్లకు ఇచ్చారో చెప్పాలని నిలదీశారు. జగన్ జీవితమంతా అబద్ధాల మయమేనని టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ విమర్శించారు. చంద్రబాబు కట్టిన ఇళ్లను కూడా జగనే కట్టినట్లు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. చంద్రబాబు స్కిల్ కేసులో ఎలాంటి అవినీతికి పాల్పడలేదని తాను నిరూపిస్తానని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య.. వైసిపి నేత సజ్జల రామకృష్ణారెడ్డికి సవాల్ విసిరారు. దీనిపై బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు.

బిసిసిఐ అండర్-19 క్రికెట్ టోర్నీ ప్రారంభం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

మంగళగిరి, మూలపాడులోని ఇంటర్నేషనల్ స్టేడియంలో 'వినూ మాన్కడ్' ట్రోఫీ కోసం జరుగుతున్న బిసిసిఐ బాలుర అండర్-19 అంతర్ రాష్ట్ర క్రికెట్ మ్యాచ్‌లు గురువారం నుండి ప్రారంభమయ్యాయి. మంగళగిరిలో ఎసిఎ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి మ్యాచ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ టోర్నీలో ఢిల్లీ, మహారాష్ట్ర, బెంగాల్, మేఘాలయ జట్ల మధ్య మ్యాచ్‌లు జరిగాయి.

హైదరాబాద్, ఉత్తరాఖండ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 77 రన్స్‌తో విజయం సాధించింది. మొదటగా టాస్ గెలిచిన హైదరాబాద్ బ్యాటింగ్ ఎంచుకున్నారు. 50 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయి 345 పరుగులు చేసి 77 పరుగుల తేడాతో విజయం సాధించారు. హైదరాబాద్ జట్టు బ్యాట్స్‌మెన్ ఎ.అవినాష్ 70 బంతుల్లో 8 సిక్సులు, 14 ఫోర్లతో 128 పరుగులు చేసి సెంచరీ పూర్తి చేశారు. ఆరోన్ జార్జ్ 77 బంతుల్లో 60 పరుగులు, ఎం.ఎస్ కార్తికేయ 34 బంతుల్లో 55 పరుగులు చేసి అర్ధ సెంచరీలు సాధించారు. ఉత్తరాఖండ్ బౌలర్ అషర్ ఖాన్ 10 ఓవర్లలో 47 పరుగులు ఇచ్చి 4 వికెట్లను కైవసం చేసుకున్నారు. బ్యాటింగ్‌కు దిగిన ఉత్తరాఖండ్ జట్టు 47.4 ఓవర్లలో 268 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది.



హైదరాబాద్ బ్యాట్స్‌మెన్ అవినాష్

ఉత్తరాఖండ్ బౌలర్ అషర్ ఖాన్

మహారాష్ట్ర బ్యాట్‌మెన్ కిరణ్

మూలపాడులోని డివిఆర్ గ్రౌండ్ వేదికగా మహారాష్ట్ర, ఢిల్లీ జట్లు తలపడ్డాయి. మొదటిగా టాస్ గెలిచిన మహారాష్ట్ర జట్టు బ్యాటింగ్ ఎన్నుకొని బరిలోకి దిగింది. 50 ఓవర్లలో 5 వికెట్లు నష్టపోయి 316 పరుగులు చేసి 79 పరుగుల తేడాతో విజయం సాధించింది. మహారాష్ట్ర బ్యాట్స్‌మెన్లు కిరణ్ చోర్మెల్ 97 బంతుల్లో 4 సిక్సులు, 8 ఫోర్లతో 105 పరుగులు చేసి సెంచరీ పూర్తి చేశారు. దిగ్విజయ్ పాటిల్ 44 బంతుల్లో 49 పరుగులు, కె.అనురాగ్ 49 బంతుల్లో 43 పరుగులు చేసి అర్ధ సెంచరీలకు చేరువలో మిగిలిపోయారు. ఢిల్లీ జట్టు బౌలర్ దివన్ష్ రావత్ 10 ఓవర్లలో 70 పరుగులు ఇచ్చి 2 వికెట్లను కైవసం చేసుకున్నారు. బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ జట్టు 49 ఓవర్లలో 236 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. మరో మ్యాచ్‌లో

బెంగాల్, మేఘాలయ జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన బెంగాల్ జట్టు బ్యాటింగ్ ఎన్నుకొని బరిలోకి దిగింది. 50 ఓవర్లలో 3 వికెట్లు నష్టపోయి 402 అధిక పరుగులు చేసి 346 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. బెంగాల్ జట్టు బ్యాట్స్‌మెన్లు చంద్రస్ దాష్ 74 బంతుల్లో 5 సిక్సులు, 12 ఫోర్లతో 126 పరుగులు చేసి సెంచరీ పూర్తి చేశారు. సయాన్ దేవ్ 106 బంతుల్లో 110 పరుగులు చేసి సెంచరీ పూర్తి చేశాడు. సల్మాన్ అహ్మద్ 93 బంతుల్లో 73 పరుగులు చేసి అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. బెంగాల్ జట్టు బౌలర్ సౌరభ్ సింగ్ 6 ఓవర్లలో 0 పరుగులు ఇచ్చి 4 వికెట్లను కైవసం చేసుకొని మేఘాలయ జట్టు గెలుపునకు అడ్డుకట్ట వేశాడు. బ్యాటింగ్‌కు దిగిన మేఘాలయ జట్టు 35.2 ఓవర్లలో 56 పరుగులు చేసి ఆలౌట్ అయ్యి ఓటమి పాలైంది.

ప్రభుత్వ విధానాలపై ఐక్య ఉద్యమాలు

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి-ఉక్కునగరం (విశాఖ)



ప్రభుత్వ విధానాలపై ఐక్య ఉద్యమాలను మరింత ఉధృతం చేయడంతోనే ప్రజా జీవనం, జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్ డి.ఆదినారాయణ అన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలోని స్టీల్ ప్లాంట్ ఆర్చ్ వద్ద చేపట్టిన దీక్షలు గురువారం నాటికి 973వ రోజుకు చేరాయి. ఈ శిబిరంలో విశాఖ ఉక్కు కర్మాగారం నుంచి ఎస్ఎంఎస్-1 కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ.. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ చేస్తామని కేంద్రం ప్రకటించినప్పటి నుంచి ప్రతిఘటన ప్రారంభం కావడంతో ప్రభుత్వ అడుగులు తడబడుతున్నాయన్నారు. ఉద్యమాలపై ప్రభుత్వ అణచివేత పెరుగుతున్న కొద్దీ దానిపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగి రాజకీయ మనుగడ ప్రశ్నార్థకంగా మారిన ఉదాహరణలు అనేకం ఉన్నాయని వివరించారు. ఈ ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ అంశంగా మలిచే దిశగా కార్మిక వర్గం కార్యాచరణను నిర్మించాలని కోరారు. ప్రభుత్వ విధానాలపై మేధావి వర్గం మౌనం వీడి ప్రశ్నించడం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వ విధానాలతో ఉపాధి అవకాశాలు తగ్గడం ద్వారా యువత నిర్వీర్యం అవుతోందన్నారు. ఉద్యమాలలో ప్రజలను మరింత మమేకం చేసే విధంగా అవగాహన కల్పించాలని, దీనికోసం స్టీల్ కార్మిక వర్గం సిద్ధం కావాలని కోరారు. దీక్షా శిబిరంలో ఎస్ఎంఎస్-1 ప్రతినిధులు బి.అప్పారావు, ఎంవి.రమణ, ముత్యాలనాయుడు, పివి.రమణమూర్తి, నాగబాబు, రాజిబాబు, వెంకటేష్, చంద్రశేఖర్, గరికి రవి, ఎన్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు ప్రయోజనం చేకూరేందుకు పురందేశ్వరి యత్నాలు

- మంత్రి విడదల రజిని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

చంద్రబాబు నాయుడుకు ప్రయోజనం చేకూర్చేందుకే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి పని చేస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. ఎపి ఫార్మసీ కౌన్సిల్ ఆధ్వర్యాన గుంటూరులో జరిగిన సన్మాన కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అవినీతికి పాల్పడితే శిక్ష తప్పదని తెలిపారు. అవినీతిపై చర్యలకు ఎన్నోవ్యవస్థలు ఉన్నాయన్నారు. బిజెపి అధ్యక్షులు పురందేశ్వరి టిడిపి తరుపున వకల్తా పుచ్చుకుని చంద్రబాబు నాయుడు తరుపున మాట్లాడుతున్నారని తెలిపారు. చంద్రబాబును కాపాడేందుకే బిజెపి అగ్రనాయకులతో లోకేష్‌ను మాట్లాడించారని చెప్పారు. గత 12 రోజుల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కింద ఏకంగా 5197 వైద్య శిబిరాలు నిర్వహించామని చెప్పారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 18,59,123 మంది ఒపి సేవలు వినియోగించుకున్నారని తెలిపారు. వీరిలో 43,477 మందిని మెరుగైన వైద్యం కోసం పెద్ద ఆస్పత్రులకు సిఫారసు చేశామన్నారు. వీరందరికీ ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందిస్తుందని తెలిపారు. తాజాగా పట్టణాలలో వార్డు సచివాలయాల వారీగా వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.

సొంతింటి కల నెరవేర్చాం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 35 పథకాలకు పైగా అమలు చేస్తున్నామని తెలిపారు. పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వకూడదనే ఉద్దేశంతో చంద్రబాబు కోర్టుకు వెళ్లి ఆపాలని చూశారన్నారు. కోవిడ్ సమయంలో ఎన్ని ఇబ్బందులు వచ్చినా సంక్షేమ పథకాలను పెద్ద ఎత్తున అమలు చేశామని గుర్తు చేశారు. చంద్రబాబు పాలనలో పేదవాడికి ఒక్క సెంటు స్థలం కూడా ఇవ్వలేదన్నారు. గతంలో 11 మెడికల్ కాలేజీలు ఉంటే మరో 15 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశామన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తీసుకొచ్చి వైద్యాన్ని ఇంటింటికీ అందిస్తున్నామన్నారు.

కుప్పంలో వారికి ఇళ్లే లేవు

చంద్రబాబు హయాంలో కుప్పంలో పేదలకు ఒక్క సెంటు స్థలం కూడా ఇవ్వలేదని విమర్శించారు. వైసిపి హయాంలో 20 వేల పట్టాలు ఇచ్చి ఎనిమిది వేల నిర్మాణాలు జరిపామన్నారు. చంద్రబాబు, ఆయన కుమారుడు, బావమర్దికి కనీసం కుప్పంలో ఇల్లు కూడా లేదని విమర్శించారు. కుప్పంలో కంటిన్యూగా ఒక నెల కూడా లేరని.. ఇప్పుడు రాజమండ్రిలో కనిపిస్తున్నారని ఎద్దేవా చేశారు.

ఓట్ల వ్యాపారి పవన్

సొంత పార్టీని, సొంత వర్గానికి చెందిన ఓట్లను అమ్ముకునే వ్యాపారి పవన్‌కల్యాణ్ అని ముఖ్యమంత్రి జగన్ విమర్శించారు. తన అభిమానుల ఓట్లను హోల్‌సేల్‌గా అమ్ముకునేందుకు అప్పుడప్పుడు వస్తుంటారన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు తనవారని చెప్పుకునే ధైర్యం పవన్, చంద్రబాబుకు లేదన్నారు. చివరికి కాపులను కూడా 'నా కాపులు'అని కూడా చెప్పుకోలేని పరిస్థితిలో పవన్ ఉన్నారని విమర్శించారు. 'ఎస్‌సిల్లో ఎవరైనా పుట్టాలని కోరుకుంటారా' అని చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను గుర్తు చేశారు. జగన్ పేరు చెబితే లంచాలు లేని డిబిటి పాలన గుర్తుకు వస్తుందని, బాబు పేరు చెబితే గజదొంగల ముఠా, పెత్తందారీ అహంకారం గుర్తొస్తుందని తెలిపారు.

సిపిఎం, సిఐటియు నాయకుల నిర్బంధం

సిఎం పర్యటన నేపథ్యంలో పెద్దాపురం నియోజకవర్గంలో సిఐటియు నాయకులు పోలీసులు గృహనిర్బంధం చేశారు. సిఐటియు జిల్లా నాయకులు దారపురెడ్డి క్రాంతికుమార్, సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబును పెద్దాపురంలో నిర్బంధించారు. సిఐటియు జిల్లా నాయకులు బాలం శ్రీనివాస్‌ను సామర్లకోటలో గృహ నిర్బంధం చేశారు. ఈ నిర్బంధాలను టిడిపి, సిపిఎం నాయకులు తీవ్రంగా ఖండించారు.

చంద్రబాబుకు అస్వస్థత

(మొదటి పేజీ తరువాయి)

శుక్రవారం సుప్రీంకోర్టులో విచారణ వున్నందున సుప్రీంకోర్టు ఇచ్చే ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరిస్తామని ఈ సందర్భంగా ఎసిబి కోర్టు తెలిపింది.

కాల్‌డేటా పై వాగ్వివాదం

చంద్రబాబునాయుడు తరపు న్యాయవాదులు దాఖలు చేసిన కాల్ డేటా పిటిషన్‌ను ఎసిబి కోర్టు విచారణకు స్వీకరించింది. కాల్‌డేటా పిటిషన్‌పై వాదనలను శుక్రవారానికి వాయిదా వేయాలని సిఐడి తరుపు న్యాయవాది కోరగా న్యాయమూర్తి నిరాకరించి కాల్‌డేటాపై వాదనలకు అనుమతుల ఇచ్చారు. కాల్‌డేటా పిటిషన్ విచారణలో భాగంగా చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు ముందు తర్వాత సిఐడి అధికారుల కాల్‌డేటా వివరాలు కావాలని చంద్రబాబునాయుడు తరుపున న్యాయవాది దమ్మలపాటి శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా సిఐడి తరుపు న్యాయవాదులకు, చంద్రబాబునాయుడు తరుపు న్యాయవాదులకు మధ్య వాగ్వివాదం జరిగింది. న్యాయవాదుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన న్యాయమూర్తి ఇలాగైతే విచారణ నిలిపి వేస్తానని హెచ్చరించారు. కోర్టు హాల్‌లో అరుచుకున్న న్యాయవాదుల వివరాలను రికార్డు చేయాలని ఆదేశించి, కేసును వాయిదా వేసి, బెంచ్ దిగి వెళ్లిపోయారు.

వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

మళ్లించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సదస్సులు, బస్సు యాత్రలు చేపడుతున్నామని చెప్పారు. ప్రజల ఉమ్మడి ప్రయోజనాల కోసం పాటుపడేది కమ్యూనిస్టులు మాత్రమేనన్నారు. నిజమైన వ్యవసాయ ప్రణాళిక తమ దగ్గర ఉందని, దాన్ని ప్రజల ముందు పెట్టేందుకు నవంబర్ 7న విజయవాడలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఆ సభను జయప్రదం చేయాలని కోరారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రత్యామ్నాయ ప్రతిపాదనల విధానపత్రాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే కాలంలో రైతుల భవిష్యత్తు కోసం సమరశీల ఉద్యమాలకు రైతులు సిద్ధం కావాలన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాజకీయాలు మొత్తం మోడీ చుట్టూ తిరుగుతున్నాయని, ఆ రాజకీయాలను ప్రజా సమస్యల వైపు మళ్లించేందుకే ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది రాష్ట్రంలో 30 లక్షల ఎకరాల్లో సాగు తగ్గిందని, అత్యధికంగా వరిసాగు తగ్గిపోయిందన్నారు. 15 తీర్మానాలను సదస్సులో ఆమోదించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ అధ్యక్షత వహించారు. సదస్సులో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల, నంద్యాల జిల్లా రైతు సంఘం కార్యదర్శి ఎ.రాజశేఖర్, అనంతపురం జిల్లా రైతు సంఘం కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, కర్నూలు జిల్లా రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె.వెంకటేశులు, జి.రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు బి.రామాంజినేయులు, పిఎస్.రాధాకృష్ణ, కెవి.నారాయణ, సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.జగన్నాథం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ నాయకులు నరసింహులు పాల్గొన్నారు.

రైతు భరోసా నమోదుకు 15 వరకు అవకాశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కొత్తగా అర్హత సాధించిన రైతులకు వైఎస్ఆర్ రైతు భరోసా-పిఎం కిసాన్ పథకంలో నమోదు చేసుకునేందుకు ఈ నెల 15 వరకు అవకాశం కల్పించినట్లు ప్రత్యేక వ్యవసాయ కమిషనరు చేకూరి హరికిరణ్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పథకంలో భాగంగా రాష్ట్రంలో మిగిలిన, కొత్తగా అర్హులైన భూ యజమాని కుటుంబాలు, భూమిలేని కౌలు రైతు కుటుంబాలకు చెందిన షెడ్యూల్, తెగలు, షెడ్యూల్ కులాలు, వెనుకబడిన తరగతులు, మైనార్టీలకు చెందినవారు అర్హులని అన్నారు. అర్హత ఉండి మొదటి విడత లబ్ధి పొందని భూ యజమానులు సాగుహక్కు పత్రాలు, ఆధార్ కార్డుతో సంబంధిత రైతు భరోసా కేంద్రంలో సంప్రదించాలన్నారు.

నేటి నుంచి మానసిక వైద్యుల జాతీయ సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఈ నెల 13, 14, 15 తేదీల్లో గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్డులోని శ్రీకన్వెన్షన్‌లో దక్షిణ భారత మానసిక వైద్యుల సమాఖ్య జాతీయ సదస్సు జరుగుతుందని సమాఖ్య అధ్యక్షులు కె.ఉదయ్‌కుమార్ తెలిపారు. సదస్సు జరిగే ప్రాంగణంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సదస్సును శుక్రవారం సాయంత్రం సీనియర్ ఐఎఎస్ అధికారి వాణిమోహన్ ప్రారంభిస్తారని తెలిపారు. దేశం నలుమూలల నుంచి 1200 మందికిపైగా మానసిక వైద్యులు పాల్గొంటారన్నారు. ప్రపంచంలో నెలకొన్న మానసిక రుగ్మతలు, పరిష్కారంపై చర్చలు, సెమినార్‌లు, విశ్లేషణలు, పేపర్ ప్రజెంటేషన్స్ ఈ సదస్సులో ఉంటాయన్నారు. మానసిక వైద్యులుగా స్థిరపడాలనుకునే పిజి విద్యార్థులు కూడా ఈ సదస్సుకు హాజరవుతున్నారని చెప్పారు. పలువురు సీనియర్ మానసిక వైద్యులు, ప్రొఫెసర్లు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో సమాఖ్య ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.లోకేశ్వరరెడ్డి, ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షులు ఐ.వి.ఎల్.నరసింహారావు, అంతర్జాతీయ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ జి.ప్రసాదరావు, ఇండియన్ సైక్రియాటిక్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ వినయ్‌కుమార్, డాకర్ ఎన్.వి.రమణరావు తదితరులు పాల్గొన్నారు.

'పూల్' కార్మికుల వేతన వెతలు

- 1994 నుంచి గొర్రెతోక బెత్తెడు బతుకులే!
- సమస్యలను పట్టించుకోని వైజాగ్ పోర్టు యాజమాన్యం

పోర్టులో పనిచేస్తున్న పూల్ కార్మికులు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

వైజాగ్ పోర్టు అథారిటీ (విపిటి) కార్గో హేండ్లింగ్‌లో దూసుకుపోతోంది. ఎప్పటికప్పుడు కొత్త రికార్డులు నమోదు చేస్తోంది. ఇటీవలే 90వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. ఇంతవరకూ బాగానే ఉన్నా... కార్గో హేండ్లింగ్‌లో బెర్తులపైనా, వివిధ విభాగాల్లోనూ కీలకపాత్ర పోషిస్తోన్న పోర్టు పూల్ కార్మికులను మాత్రం కష్టాలు వెంటాడుతున్నాయి. 1994 నుంచి పోర్టునే నమ్ముకుని జీవిస్తున్న వీరికి న్యాయం దక్కడం లేదు. ఇప్పటికీ వారివి గొర్రెతోక బెత్తెడు బతుకులే. కనీస వేతనం లేక తీవ్ర అవస్థలకు గురవుతూ వీరు విధుల్లో కొనసాగుతున్నారు. 'పర్మినెంట్ చేయండి. లేకుంటే కనీసం టైం స్కేల్ అయినా ఇప్పించండి మహాప్రభో' అంటూ వీరు వేడుకుంటున్నారు. పోర్టు ప్రభుత్వ రంగంలోనే ఉంటుందనే గ్యారెంటీ లేదని, తమ భవిష్యత్తు ఏమవుతుందోనని తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

పోర్టుపై పెరుగుతున్న ప్రయివేట్ పెత్తనమే కారణమా?

వైజాగ్ పోర్టులోని 22 బెర్తుల్లో 12 బెర్తులు పిపిపిలోకి వెళ్లిపోవడం, కైలాసపురంలోని 17 ఎకరాల పోర్టు స్థలాన్ని ఇనార్బిట్ మాల్ పేరిట రహేజా సంస్థకు అప్పగించడం, పోర్టు ఆస్పత్రిని పిపిపిలోకి తీసుకెళ్లడం వంటి చర్యలతో పూల్ కార్మికుల్లో ఆందోళన ఎక్కువైంది. అంతా ప్రయివేట్ చేతుల్లోకి వెళ్లిపోతే తాము ఏం కావాలి? అన్న ప్రశ్న వీరి మదిని తొలిచేస్తోంది. ఈ క్రమంలోనే తమ సమస్యలను పోర్టు ఉన్నతాధికారులకు మళ్లీ విన్నవించడానికి సిద్ధమవుతున్నారు. పోర్టుకు చెందిన ప్రధాన ఎనిమిది విభాగాల్లో ఏళ్ల తరబడి వందల కొద్దీ పోస్టులు ఖాళీగా ఉన్నా, భర్తీకి చర్యలు చేపట్టడం లేదు. 2009 నుంచి పర్మినెంట్ ఉద్యోగుల భర్తీని నిలిపివేయడంతో ఇక పోర్టు ప్రభుత్వ రంగంలో ఉండదేమోనన్న భయం పూల్ కార్మికులను వెంటాడుతోంది.

ఎవరీ పూల్ కార్మికులు ?

వైజాగ్ పోర్టులో పనిచేస్తున్న ఉద్యోగులు తమ 60 ఏళ్ల సర్వీసును పూర్తి చేయలేక అనారోగ్యంతో 'మెడికల్ రిటైర్‌మెంట్' తీసుకుంటే వారి వారసులు ఎవరైతే ఆ స్థానంలో ఉద్యోగం పొందుతారో వారే పూల్ కార్మికులు. పోర్టుకు చెందిన ఎనిమిది విభాగాల్లో ఇలాంటి వారు ఎక్కడ ఉన్నా ఒకచోట 'పూల్' చేసి ఆ తర్వాత పోర్టు బెర్తులు, విభాగాల కార్యాలయాలు, పోర్టు గెస్ట్‌హౌస్‌లు, ఎస్టాబ్లిష్‌మెంట్ సెక్షన్లు ఇలా... అన్నిచోట్లకూ సర్దుతారు. 1994లో ఈ విధానం వ్యవస్థ పోర్టులో ఆవిర్భవించింది. రూ.1850లే అప్పట్లో ఈ కార్మికుల జీతం. 300 మందిని అప్పట్లో ఇలా తీసుకున్నారు. కన్సాలిడేషన్ పే కింద వీరికి ఇప్పటివరకూ వేతనం చెల్లిస్తున్నారు. 2006లో వీరు 600కు పెరిగారు. మెడికల్ సమస్యలపై వందల సంఖ్య ఉద్యోగులు పోర్టులో ఖాళీలవుతుంటే వీరూ పెరుగుతూ వచ్చారు. దీంతో, పోర్టు యాజమాన్యం 2009లో సుమారు 250 మందికిగానూ నెలకు రూ.5 వేలు చొప్పున అప్పటికి మిగిలిన సర్వీసుకు పరిహారం ఇచ్చేందుకు అంగీకరించింది. ఎవరైతే ముందుకొచ్చారో వారికి ఒక్కొక్కరికీ రూ.5 లక్షలు దాటకుండా చెల్లించేందుకు నిర్ణయించింది. ఆ క్రమంలో 250 మంది ఇలా డబ్బులు తీసుకుని పోర్టు నుంచి బయటకు వెళ్లిపోయారు. అంతకు ముందే కొంతమందిని పోర్టులో రెగ్యులర్ చేశారు. ఇంకా పర్మినెంట్ కాని వారు నేటికీ 543 మంది పోర్టులో వివిధ డిపార్టుమెంట్లలో పూల్ కార్మికులుగా పనిచేస్తున్నారు. రూ.21 వేలకు మించి వీరి జీతం లేదు.

విశాఖ పోర్టులో ఏళ్ల తరబడి ఖాళీలు మూలుగుతున్నాయి

కేంద్ర పోర్టులు, షిప్పింగ్ మంత్రిత్వ శాఖకు పోర్టు ఉన్నతాధికారులు తాజాగా సమర్పించిన వేకెంట్ పోస్టుల వివరాలు చూస్తే ప్రస్తుతం పోర్టులో పనిచేస్తున్న పూల్ కార్మికుల కంటే అధికంగా ఖాళీలు కనిపిస్తున్నాయి. అయినాసరే యాజమాన్యం నుంచి స్పందన ఉండడం లేదు.

కేటగిరీ	ఖాళీల సంఖ్య
క్లాస్ -1	87
క్లాస్-2	13
క్లాస్-3	648
క్లాస్-4	464
మొత్తం	1212

కర్నూలు జిల్లా ఆస్పరిలో పోస్టుకార్డులను రాసి చూపిస్తున్న యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లప్ప తదితరులు

జిపిఎస్ రద్దు చేయాలి : యుటిఎఫ్

- కర్నూలులో పోస్ట్ కార్డు ఉద్యమం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిన జిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గురువారం పోస్టుకార్డు ఉద్యమం చేపట్టారు. కర్నూలు జిల్లా వ్యాప్తంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఉత్తరాలు పంపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్లప్ప, జయరాజు మాట్లాడుతూ.. అనేక రాష్ట్రాల్లో సిపిఎస్ స్థానంలో ఓపిఎస్ ప్రవేశ పెడుతుంటే మన రాష్ట్రంలో మాత్రం సిపిఎస్‌ను రద్దు చేస్తానన్న హామీని జగన్‌మోహన్‌రెడ్డి విస్మరించారన్నారు. సిపిఎస్ స్థానంలో జిపిఎస్‌ను ప్రవేశపెట్టడం సరికాదన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగుల వేతనం నుండి కాంట్రిబ్యూషన్ వసూలు చేసే జిపిఎస్ పథకం వద్దన్నారు. కేంద్ర ప్రభుత్వం మెమో 57 అనుసరించి 2004 సెప్టెంబర్ ఒకటికి ముందు నియామక ప్రక్రియ పూర్తయిన వారందరూ పాత పెన్షన్‌కు అర్హులని పేర్కొన్నారు. డిఎస్‌సి-2003 ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

'స్కిల్' కేసు 17కు వాయిదా

ప్రజాశక్తి-అమరావతి

ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిధుల దుర్వినియోగం ఆరోపణలతో సిఐడి నమోదు చేసిన కేసులో తనకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ఈ నెల 17కు హైకోర్టు వాయిదా వేసింది. ఈలోగా సిఐడి తమ వాదనలతో కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలని న్యాయమూర్తి జస్టిస్ కె సురేష్‌రెడ్డి గురువారం ఆదేశాలు జారీ చేశారు. ఎసిబి కోర్టు బెయిల్ మంజూరుకు నిరాకరించడంతో చంద్రబాబు హైకోర్టులో బుధవారం పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. రాజకీయ కక్షతోనే కేసులో ఇరికించారని, దర్యాప్తునకు సహకరిస్తామని, బెయిల్ షరతులను అమలు చేస్తామని పిటిషన్‌లో చంద్రబాబు హామీ ఇచ్చారు.

లోకేష్ పిటిషన్ మూసివేత

ఎపి స్కిల్ కేసులో టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిందితుడిగా లేరని హైకోర్టుకు సిఐడి నివేదించింది. ఒకవేళ నిందితుడిగా చేర్చాల్సి వస్తే ఆయనకు సిఆర్‌పిసిలోని 14ఎ సెక్షన్ కింద నోటీసు జారీ చేస్తామని లిఖితపూర్వకంగా హైకోర్టుకు తెలియజేసింది. దీంతో ఆ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలన్న లోకేష్ పిటిషన్‌పై విచారణ అవసరం లేదని హైకోర్టు తేల్చింది. పిటిషన్‌ను మూసేస్తూ న్యాయమూర్తి జస్టిస్ కె సురేష్‌రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. స్కిల్ కేసులో సిఐడి ఒక్కసారిగా నిందితుడిగా చేర్చి అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయని, ఈ పరిస్థితుల్లో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని లోకేష్ హైకోర్టును ఆశ్రయించిన విషయం విదితమే.

అంగళ్లు కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై నేడు తీర్పు

అంగళ్లు కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్‌పై ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. తీర్పును శుక్రవారం వెలువరిస్తామని న్యాయమూర్తి జస్టిస్ కె సురేష్‌రెడ్డి వెల్లడించారు.

కొత్తగా డ్రాఫ్ట్ విజిలెన్స్ హ్యాండ్ బుక్

- దాని ద్వారానే కేసుల పర్యవేక్షణ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ప్రభుత్వ శాఖల్లో అవినీతి అంశాలను దర్యాప్తు చేసే విజిలెన్స్ కమిషన్ తాజాగా డ్రాఫ్ట్ విజిలెన్స్ హ్యాండ్ బుక్‌ను తయారుచేసింది. ఈ హ్యాండ్‌బుక్‌ను అన్ని ప్రభుత్వ శాఖలకూ పంపించి, వాటిపై అభిప్రాయాలు కోరింది. ప్రస్తుతం పలు శాఖల్లో జరిగే అవినీతి కార్యక్రమాలపై శాఖాపరమైన దర్యాప్తులు, శాఖల్లోని విజిలెన్స్ విభాగం దర్యాప్తులు జరుగుతున్నాయి. తీవ్రమైన కేసుల్లో అవినీతి నిరోధకశాఖ కూడా దర్యాప్తు చేస్తుంటుంది. ఈ దర్యాప్తు కేసులపై చివరిసారిగా అవసరమైతే విజిలెన్స్ కమిషన్ జోక్యం చేసుకుని తుది విచారణ నిర్వహిస్తుంది. మొత్తమ్మీద విజిలెన్స్ కమిషనే అన్ని దర్యాప్తులకూ తలమానికంగా వ్యవహరిస్తోంది. తాజాగా డ్రాఫ్ట్ హ్యాండ్ బుక్‌ను తయారుచేయడం గమనార్హం. ఈ పుస్తకంలోని మార్గదర్శకాల ఆధారంగా ఇకపై దర్యాప్తు చేయాల్సి ఉంటుందని కమిషన్ పేర్కొంది. ముందుగా ఈ మార్గదర్శకాలు అధ్యయనం చేసి అవసరమైన సూచనలు ఇవ్వాలని కమిషన్ కోరింది. ఈ నేపథ్యంలోనే సాధారణ పరిపాలన శాఖ కూడా విజిలెన్స్ కమిషన్ తయారుచేసిన డ్రాఫ్ట్ నివేదికను సచివాలయంలోని ఎస్‌సి-ఎఫ్, అసిస్టెంట్ సెక్రటరీ, జిఎడి పొలిటికల్ విభాగాలకు పంపింది. ఇతర శాఖలు ఈ మార్గదర్శకాలను పరిశీలించి సూచనలు ఇవ్వాలని పేర్కొంది.

చేసిన పనులపై చిట్టా

- 2019 నుంచి చేసిన టాప్-20 అభివృద్ధి చెప్పండి
- అన్ని శాఖలకూ ప్రభుత్వం ఆదేశం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఎన్నికలు సమీపిస్తున్న వేళ చేసిన పనులను ప్రజలకు చెప్పేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేసుకుంటోంది. అధికారంలోకి వచ్చిన 2019 నుంచి ఇప్పటి వరకు చేసిన పలు కార్యక్రమాల వివరాలను తెప్పించుకుని వాటిపై సంపూర్ణ నివేదికలు సిద్ధం చేసుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే అన్ని శాఖలకూ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి కాకుండా నేరుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచే జారీ కావడం గమనార్హం.

ఎన్నికలకు కొన్ని నెలలు మాత్రమే ఉండటంతో ప్రభుత్వం ఏ ప్రాంతంలో ఏమిచేశామన్న వివరాలు తెప్పించుకుంటోంది. తాజాగా వెలువడిన ఆదేశాల మేరకు 2019 నుంచి ప్రతి శాఖలో చేసిన అభివృద్ధి, సంక్షేమాలకు సంబంధించి అత్యున్నత విజయాలతో కూడిన టాప్ 20 అంశాలను అందించాలని సిఎస్ స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలపైనే ఎక్కువగా దృష్టి సారిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆ కోణంలోనే వివరాలు కోరుతున్నట్లు తెలిసింది. ముఖ్యమంత్రి పేషీ కూడా అవసరమైన వివరాల కోసం అన్ని శాఖలకూ ఆదేశించాల్సిందిగా సిఎస్‌ను కోరగా, సిఎస్ ఈ సర్క్యులర్ జారీ చేసినట్లు తెలిసింది.

సంక్షేమ శాఖలపైనే..

ప్రధానంగా ఈ ఆదేశాలు సంక్షేమ శాఖలపైనే ప్రభావం చూపించనున్నాయి. నవరత్నాల్లో భాగంగా ప్రతినెలా వేల కోట్లు సంక్షేమం కిందనే వ్యయం చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఏ ప్రాంతంలో, ఎంతమందికి, ఎటువంటి సంక్షేమం అందించిందన్న వివరాలు ఎక్కువగా సేకరిస్తోంది. కుటుంబాలు, లబ్ధిదారుల వారీ వివరాలు కోరుతోంది. అందుకే సంక్షేమ శాఖలపైనే అధికంగా ఒత్తిడి పెరుగుతోంది.

పురోగతిలేని 'గుండ్రేవుల'

- ఉత్తిపోతలుగానే వేదవతి ఎత్తిపోతలు
- హామీల్లోనే కర్నూలు జిల్లా ప్రాజెక్టులు

గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మించనున్న ప్రాంతం

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

కర్నూలు జిల్లాలో ప్రాజెక్టులకు అడుగులు పడడం లేదు. గుండ్రేవుల ప్రాజెక్టు పురోగతిలేకపోగా, వేదవతి ఉత్తిపోతలుగానే మిగిలిపోయింది. కర్నూలు, కడప జిల్లాలకు మేలు కలిగిలేలా రూపొందించిన గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన చర్యలేవీ ఇప్పటి వరకూ మొదలు కాలేదు. కర్నూలు జిల్లా సుంకేసుల దగ్గర తుంగభద్ర నదిపై 1.20 టిఎంసిల సామర్థ్యంతో 1865లో అప్పటి పాలకులు సుంకేసుల జలాశయాన్ని నిర్మించారు. ఈ బ్యారేజీకి అనుసంధానంగా కర్నూలు-కడప (కెసి) కాలువ నిర్మితమైంది. జల రవాణా కోసం నిర్మించిన ఈ కాలువను స్వాతంత్ర్యం అనంతరం సాగునీటి కాలువగా మార్చారు. కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్ 31.90 టిఎంసిల నీటి వాటాను కేటాయించింది. దీని పరిధిలో కర్నూలు, కడప జిల్లాలో 2.65 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. సుంకేసుల సామర్థ్యం తక్కువ కావడంతో తుంగభద్రకు వరద వస్తేనే కాలువకు సాగునీరు అందుతుంది. ఈ సమస్యను అధిగమించేందుకు సాగునీటి నిపుణులు, విశ్రాంత ఇంజనీర్ సుబ్బరాయుడు సుంకేసుల రిజర్వాయర్ ఎగువన గుండ్రేవుల జలాశయం నిర్మాణానికి రూపకల్పన చేశారు. కర్నూలు జిల్లాలోని సి.బెళగల్, నందవరం, తెలంగాణలోని రాజోలి ప్రాంతాల్లో ఈ ప్రాజెక్టును నిర్మించేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు. గుండ్రేవుల జలాశయం నిర్మాణం జరిగితే 20 టిఎంసిలు నిల్వ చేయవచ్చు. వరదలేని సమయంలోనూ ఈ నీటిని వాడుకోవచ్చు. గుండ్రేవులకు సంబంధించి గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా శ్రద్ధ పెట్టడం లేదు. వైసిపి ప్రభుత్వం వచ్చాక ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లలోనూ గుండ్రేవులకు నిధులు కేటాయించకపోవడంతో జిల్లా ప్రజల ఆశలు అడియాశలయ్యాయి.

కరువుకు నిలయమైన ఆలూరు ప్రాంతంలో పొలాలు పచ్చబడాలన్న ఉద్దేశంతో వేదవతి నది పరిధిలో నిర్మించిన ఎత్తిపోతలు ఉత్తిపోతలుగా మారాయి. వేదవతి నది పరిధిలో అమృతాపురం, జె.హోసళ్లి, సిద్ధాపురం వద్ద మూడు ఎత్తిపోతల పథకాలు 2008లో నిర్మించారు. నిర్వహణలో లోపాలు, అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడంతో ఈ పథకాలు ఏడాదికే నిరుపయోగంగా మారాయి. పథకం ప్రారంభంలో వేసిన గొట్టాలు దెబ్బతిన్నాయి. ఒక్కో ఎత్తిపోతల కింద 500 నుంచి 600 ఎకరాల ఆయకట్టు ఉంది. మరమ్మతులకు నిధులు వెచ్చించి పునరుద్ధరిస్తే తామే వాటిని కొనసాగించుకుంటామని రైతులు వేడుకుంటున్నా పట్టించుకొనేవారు కరువయ్యారు.

ప్రాజెక్టులను పూర్తి చేయాలి

వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టులను పూర్తి చేయాలి. వేదవతిని 3 టిఎంసిలు కాకుండా బచావత్ ట్రిబ్యునల్ చెప్పిన ప్రకారం 8 టిఎంసిలతో ప్రాజెక్టును నిర్మించాలి. అవసరమైన నిధులను తక్షణమే కేటాయించాలి. భూములు కోల్పోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి. గుండ్రేవుల డిపిఆర్ మాత్రం పూర్తి చేశారు. దానిపై కనీస కదలిక లేదు. అది పూర్తయితే సాగు, తాగునీటికి ఉపయోగకరంగా ఉంటుంది.

- జి.రామకృష్ణ, ఎపి రైతు సంఘం కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి

పేటియం పేమెంట్స్ బ్యాంక్‌కు భారీ జరిమానా

- కెవైసి నిబంధనల అమల్లో విఫలం
- ఆ సంస్థకు రూ.5.39 కోట్ల పెనాల్టీ
- ఆర్‌బిఐ చర్యలు

ముంబయి : పేటియం పేమెంట్స్ బ్యాంక్‌కు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారీ షాక్ ఇచ్చింది. ఆర్‌బిఐ నిబంధనలను పాటించడంలో పేటియం విఫలం కావడంతో ఆ సంస్థకు రూ.5.39 కోట్ల జరిమానా విధించింది. ఈ విషయమై ఆర్‌బిఐ ఓ ప్రకటన విడుదల చేయగా.. పేటియం రెగ్యులేటరీ సంస్థల ఫైలింగ్‌లో తెలిపింది. పేమెంట్స్ బ్యాంక్స్ లైసెన్సింగ్‌కు సంబంధించి ఆర్‌బిఐ మార్గదర్శకాలు, బ్యాంకుల సైబర్ సెక్యూరిటీ, ఫ్రేమ్‌వర్క్, మొబైల్ బ్యాంకింగ్ అప్లికేషన్ భద్రతకు నిర్దేశించిన నిబంధనలను పాటించడంలో విఫలమయ్యిందని ఆర్‌బిఐ పేర్కొంది. 'ఆర్‌బిఐ కెవైసి నిబంధనలు 2016' గైడ్‌లైన్స్ అమలు చేయలేదని పేర్కొంది. తాము ఈ లోపాలను గుర్తించామని వెల్లడించింది. యాంటీ మనీలాండరింగ్ కోణంలో ప్రత్యేక పరిశీలన జరిపామని పేర్కొంది. ఆర్‌బిఐ గుర్తించిన ఆడిటర్లతో పేటియం పేమెంట్ బ్యాంక్‌లో సమగ్ర సిస్టమ్ ఆడిట్ నిర్వహించామని వెల్లడించింది. ఈ క్రమంలోనే వ్యాపారులకు అందించే సర్వీసు అయినా పేఔట్ సర్వీసులకు సంబంధించి సంస్థ యజమానులను గుర్తించడంలో పేటియం పేమెంట్స్ బ్యాంక్ విఫలమైనట్లు తేలిందని తెలిపింది. పేఔట్ లావాదేవీలకు సంబంధించి ఆయా సంస్థల రిస్క్ అంశాలను పర్యవేక్షణ చేయడంలోనూ విఫలమైందని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. పేఅవుట్ సేవలు ఖాతాదారుల అడ్వాన్స్ ఖాతాల్లో ఎండ్ ఆఫ్ ది డే బ్యాలెన్స్‌కు సంబంధించి నిర్దేశించిన పరిమితిని పేటియం పేమెంట్స్ బ్యాంక్ ఉల్లంఘించినట్లు గుర్తించినట్లు ఆర్‌బిఐ పేర్కొంది. తాము గుర్తించిన ఉల్లంఘనలపై ఎందుకు జరిమానా విధించకూడదో వివరణ ఇవ్వాలని పేటియం పేమెంట్స్ బ్యాంక్‌కు నోటీసులు ఇచ్చింది. దీనిపై ఆ సంస్థ ఇచ్చిన రాతపూర్వక సమాధానంతో పాటుగా వ్యక్తిగత విచారణలోని సమాధానాలకు ఆర్‌బిఐ సంతృప్తి చెందినట్లు లేదని సమాచారం. నిబంధనలు ఉల్లంఘించనందుకే ఈ జరిమానా వేసినట్లు ఆర్‌బిఐ పేర్కొంది. దీంతో సాధారణ ఖాతాదారుల లావాదేవీలకు ఎలాంటి సంబంధం లేదని తెలిపింది. గురువారం బిఎస్‌ఇలో పేటియం మాతృసంస్థ వన్ 97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్ షేర్ ధర 1.47 శాతం పడిపోయి రూ.957.60 వద్ద ముగిసింది.

భారత ఉద్యోగులకు యాక్సెంచర్ అన్యాయం

న్యూఢిల్లీ : ప్రముఖ ఐటి సంస్థ యాక్సెంచర్ భారత ఉద్యోగుల పట్ల పక్షపాత ధోరణిని అవలంభిస్తోంది. భారత్, శ్రీలంకలో తమ ఉద్యోగులకు ఈ ఏడాది వేతన పెంపుతో పాటు అధిక బోనస్ చెల్లింపులు ఉండవని స్పష్టం చేసింది. అదే విధంగా పదోన్నతులను కుదించనున్నట్లు సమాచారం. కాగా.. రెండు అంశాలు కూడా కొన్ని విభాగాలకు వర్తించదని యాక్సెంచర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ విజ్ తమ ఉద్యోగులకు సమాచారం ఇచ్చారు. ప్రస్తుత ఏడాది ఉద్యోగులకు వేతన పెంపును కంపెనీ చేపట్టడం లేదని పేర్కొన్నారు. మరోవైపు ఒకటి నుంచి నాలుగు లెవెల్స్ వరకూ పదోన్నతులను 2024 జూన్ వరకూ వాయిదా వేస్తున్నామన్నారు. ఇక భారత్‌లో 3 లక్షల మందికి పైగా ఉద్యోగులు యాక్సెంచర్‌లో పనిచేస్తున్నారు. 2023 మార్చిలో ఏకంగా 19,000 మంది ఉద్యోగులను తొలగించింది.

మైక్రోసాఫ్ట్ సివిపిగా అపర్ణ చెన్నప్రగడ

న్యూఢిల్లీ : గ్లోబల్ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్‌గా ఇండో అమెరికన్ అపర్ణ చెన్నప్రగడ నియమితులయ్యారు. ఆమెకు కీలకమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ విభాగం బాధ్యతలు అప్పగించారు. ఐఐటి మద్రాస్ గ్రాడ్యుయేట్ అయిన అపర్ణకు ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, డిజైన్, స్ట్రాటజీ విభాగాల్లో 20 ఏళ్లకు పైగా అనుభవం ఉంది. గూగుల్‌లో ఆమె 12 ఏళ్లు పని చేశారు. ఎఐలో గూగుల్, మైక్రోసాఫ్ట్ మధ్య నెలకొన్న తీవ్ర పోటీ నేపథ్యంలో అపర్ణకు కీలక బాధ్యతలను అప్పగించడం విశేషం.

కంటి చికిత్సలకు ఎల్‌జి సాయం

న్యూఢిల్లీ : కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్)లో భాగంగా కంటి చికిత్సలకు సాయం చేయనున్నట్లు ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ తెలిపింది. 14,500 మందికి కంటి శుక్లాలను తొలగించడానికి మద్దతును అందించనున్నట్లు పేర్కొంది. దక్షిణాదిలో 4వేల శస్త్ర చికిత్సలకు సాయం చేయడానికి ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించింది. "కరీన్ రోష్ని : లైట్ ఫర్ ఎవ్రీ సైట్" నినాదంతో కంటి శుక్ల శస్త్రచికిత్సలకు మద్దతు ఇవ్వడానికి ఆరు చారిటేబుల్ ట్రస్ట్‌లతో భాగస్వామ్యం చేసుకున్నట్లు తెలిపింది.

16, 17న ఐడిబిఐ బ్యాంక్ 'రిటైల్ లోన్ ఫెస్ట్'

న్యూఢిల్లీ : ప్రస్తుత పండగ సీజన్‌లో రుణగ్రహీతలను ఆకర్షించడానికి ఐడిబిఐ బ్యాంక్ 'రిటైల్ లోన్ ఫెస్ట్'ను ప్రకటించింది. అక్టోబర్ 16, 17 తేదిల్లో తమ 125పైగా శాఖల్లో 'బ్యాంక్ ఎయిసా దోస్త్ జయిసా' నినాధంతో ప్రత్యేక క్యాంపెయిన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొంది. ఖాతాదారుల అవసరాలను తీర్చడానికి ఆకర్షణీయ విధానాలను అనుసరిస్తున్నామని ఐడిబిఐ బ్యాంక్ డిఎండి సురేష్ ఖటన్వర్ పేర్కొన్నారు.

పంట పొలాలపై ఏనుగుల దాడి

ప్రజాశక్తి - రామకుప్పం (తిరుపతి జిల్లా)

అరటి, వరి పంటలపై ఏనుగులు బీభత్సం సృష్టించాయి. గత రెండు రోజులుగా తిరుపతి జిల్లా రామకుప్పం మండలంలోని ఎస్.గొల్లపల్లి గ్రామ పరిసరాల్లో ఏనుగులు తిష్టవేశాయి. గ్రామానికి చెందిన సోమశేఖర్, కష్ణప్ప, బివి సుబ్రమణ్యం అనే రైతులకు చెందిన పంట పొలాలను ధ్వంసం చేశాయి. పంట పొలాలపై ఏనుగుల దాడులు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నామమాత్రంగా పంట నష్టపరిహారం చెల్లిస్తున్నారని, శాశ్వత పరిష్కారాలను అధికారులు చేయడంలేదని వాపోయారు. అటవీ చుట్టూ పూర్తి స్థాయిలో కంచె వేసి అడవి జంతువులు గ్రామాలవైపు రాకుండా అటవీ శాఖ సిబ్బంది చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రథమార్థంలో జెఎల్‌ఆర్ రికార్డ్ అమ్మకాలు

న్యూఢిల్లీ : ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ కంపెనీ జాగ్వర్ లాండ్ రోవర్ (జెఎల్‌ఆర్) 2023-24 ప్రథమార్థం (హెచ్1)లో రికార్డ్ అమ్మకాలను నమోదు చేసినట్లు తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన కాలంలో 105 శాతం వృద్ధితో 2,356 యూనిట్ల విక్రయాలు చేసినట్లు పేర్కొంది. గతేడాది ఇదే కాలంలో 1,308 యూనిట్ల అమ్మకాలు చేసింది. గడిచిన హెచ్1లో మెరుగైన ప్రగతిని కనబర్చామని జెఎల్‌ఆర్ ఇండియా ఎండి రాజన్ అంబా పేర్కొన్నారు.

కృత్రిమ మేథతో మానవాళికి ముప్పు

- ఎఐ నిపుణుడు జాఫ్రె హింటన్

న్యూఢిల్లీ : కృత్రిమ మేధాతో మానవాళికి ముప్పు పొంచి ఉందని ఎఐ గాడ్‌ఫాదర్, గూగల్ మాజీ పరిశోధకుడు జాఫ్రె హింటన్ హెచ్చరించాడు. ఓ వార్త సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. వచ్చే 5 నుంచి 20 ఏళ్లలో ఎఐతో పనుల తీరు పూర్తిగా మారొచ్చన్నారు. మనుషులు చేసే పనులను ఎఐ తారుమారు చేసే అవకాశం ఉందన్నారు. ఎఐ టూల్స్ అన్ని నవలలను చదవడం ద్వారా అది మనుషులను ఒప్పించడంలో సమర్థవంతంగా వ్యవహరిస్తుందని విశ్లేషించారు. రోబోట్‌లకు అన్నీ తెలుసని, ఏ పనులు ఎలా చక్కబెట్టాలో తెలుసునని హింటన్ పేర్కొన్నారు. వాతావరణ మార్పులు విసిరే సవాల్ కంటే ఎఐతోనే మానవాళికి పెను ముప్పు పొంచి ఉందని హెచ్చరించారు. దీనిపై పాలకులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

ప్రభుత్వం చేసిన అప్పులపై శ్వేతపత్రం

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో నాలుగున్నర ఏళ్ల కాలంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసిన అప్పులపై శ్వేతపత్రం ప్రకటించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాలు సంపదను సృష్టించే విధానాలను అవలంబించకుండా అప్పులతో నెగ్గుకొచ్చే విధానాలను అవలంబించాయని విమర్శించారు. నరేంద్రమోడి ప్రభుత్వం రూ 115లక్షల కోట్ల అప్పులు చేస్తే జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తానేమి తగ్గనంటూ రూ 10లక్షల కోట్ల అప్పుల్లోకి రాష్ట్రాన్ని నెట్టేశారని విమర్శించారు. ఈ నాలుగున్నర ఏళ్లలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రూ 8లక్షల కోట్లు అప్పు చేసిందన్నారు. ఈ ఆరు నెలల కాలంలో ఎఫ్ఆర్‌ఎంబి పరిధి దాటి రూ 67వేల కోట్లు అప్పులు చేసిందన్నారు.

ANANTAPURAMU MUNICIPAL CORPORATION
e-PROCUREMENT -Tender Notice.

1	Tender Notice No.	**461 to 513/MALADS/NCAP/GF**
2	Scope of Work	Construction of Minor Bridge,CC Roads & Drains, Culverts, Foot Paths. Laying of BT Roads, Paver Blocks, Development of Parks. **Supply & Delivery** of Veporized Chlorine Gas Cylenders. Soaps, Chappal & Coconut Oil, **Providing** of LED Lights. Tree Guards, Grill, Digital Screen Board, Supply, Installation & Maintenance of Street Light (CCMS) & Procurement of Tractor with Trolley
3	Estimate Cost Ranging	**Rs. 0.80 Lakhs to 70.00 Lakhs**

Note:The details of tender may be seen on e-procurement market Place available @ https://tender.apeprocurement.gov.in

Sd/-
Commissioner
Anantapuramu Municipal Corporation

సంపాదకీయం

దూడ గడ్డి కోసం..!

ఉత్తరాంధ్రను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయాన్ని, మంత్రులు, ఇతర ఉన్నతాధికారుల కార్యాలయాలు, వసతి సదుపాయాలను కూడా విశాఖలో ఏర్పాటు చేయడానికంటూ జారీ చేసిన జీఓ 2015 చూస్తే వెనకటికెవరో 'తాటిచెట్టు ఎందుకెక్కావంటే దూడ గడ్డి కోసం' అన్న సామెత గుర్తుకు వస్తోంది. 'ఉత్తరాంధ్ర ప్రాంతంలో చేపట్టే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించడానికి ముఖ్యమంత్రి, మంత్రులు తరచూ ఆ ప్రాంతంలో పర్యటించాల్సి వస్తుంది. ఆ సమయాల్లో ఉన్నతాధికారులు కూడా ముఖ్యమంత్రి, మంత్రులతో కలిసి పర్యటించడంతోపాటు, రాత్రి పూట కూడా అక్కడే బస చేయాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో మంత్రులు, ఉన్నతాధికారులు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాలు జరిపేందుకు ముఖ్యమంత్రి విశాఖలో బస చేస్తారు. అందువల్ల సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను క్షేత్రస్థాయి సిబ్బందికి తక్షణమే చేరవేయడం సాధ్యపడుతుంది. ఈ ప్రక్రియ సజావుగా సాగడం కోసం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంతో పాటు, ఇతర సహాయ సీనియర్ అధికారులకు వసతి సౌకర్యాలను అక్కడ ఏర్పాటు చేయాల్సి వస్తోంది' అని జీఓ లో పేర్కొన్నారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇటువంటి కృషి అవసరమని ఇప్పుడే ప్రభుత్వం గుర్తించిందా? ఇంతకుముందే గుర్తించినట్లయితే గడచిన నాలుగేళ్లలో ముఖ్యమంత్రి లేదా మంత్రులు, (ఆ యా జిల్లాలకు చెందిన లేదా ఇన్‌ఛార్జి మంత్రులు, ఉపాధ్యాయులను వేధించడమే ప్రధాన లక్ష్యంగా గలిగిన అధికారి తప్ప) ఉన్నతాధికార్లు ఎంతమంది ఎన్ని సార్లు పర్యటించారు? అక్కడ తగిన వసతి లేక వారు అదే రోజు రాత్రి అమరావతికి వెనక్కు రావడంలో ఎటువంటి ఇబ్బందులెదుర్కొన్నారు? ఇలాంటి వివరాలేమైనా ఉంటే వాటిని వెల్లడిస్తే ప్రభుత్వ లక్ష్య శుద్ధిని ప్రజలు అర్థం చేసుకుంటారు.

ఉత్తరాంధ్ర జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నాయన్నది నిర్వివాదాంశం. అలాగే 'ఆరోగ్యం, విద్య, నీటిపారుదల, రవాణా సౌకర్యాల్లో వెనుకబాటు ఉందని, పెద్ద సంఖ్యలో అత్యంత వెనుకబడిన గిరిజనులు (పి.వి.టి.జి) ఈ ప్రాంతంలో ఉన్నారని జీఓలో పేర్కొన్నదీ నిజమే! అయితే రాయలసీమ లోని ఎనిమిది జిల్లాలు, నిత్య కరువు పీడితమైన ప్రకాశం, పల్నాడు జిల్లాల మాటేమిటి? రక్షిత మంచినీరు కూడా లభించని వెనుకబడిన ఆ పది జిల్లాల అభివృద్ధికి కూడా ఇటువంటి కార్యాలయాలు ఏర్పాటు చేస్తారా అన్నది సామాన్యుల ప్రశ్న. అలాంటి జీఓ ఏదీ ఇప్పుడు రాలేదు కనుక అక్కడి ప్రజల అభివృద్ధి ఈ ప్రభుత్వానికి ప్రాధాన్యత కాదనుకోవాలా? అని అంటున్నారు. చారిత్రకంగా ఉన్న ఈ వెనుకబాటును గుర్తించి, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఈ ప్రాంతాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలని, ప్రోత్సాహకాలు ఇవ్వాలని జీఓ లో ఉటంకించడం బాగానే ఉంది. అదే చట్టంలో రాయలసీమ వెనుకబాటుతనం గురించి పేర్కొనడమేగాక (ఉమ్మడి) ఏడు జిల్లాలకు కేంద్రం అభివృద్ధి ప్యాకేజి ఇస్తుందని నాటి ప్రధాని నిండు పార్లమెంటుకు హామీలిచ్చారు. తొలి మూడేళ్లు మాత్రమే ఇచ్చి ఆ తరువాత ఎగ్గొట్టిన కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని పల్లెత్తు మాట్లాడని రాష్ట్ర ప్రభుత్వం జీఓ లో ఇప్పుడిలా పేర్కొనడం ద్వారా అభివృద్ధి బాధ్యతను కూడా తానే తీసుకుంటున్నానని చెప్పదలచుకున్నదా అన్నది మరో ముఖ్యమైన ప్రశ్న. అదే నిజమయితే రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపి కి మరింత సాగిలబడటమే కదా!

రాష్ట్ర అభివృద్ధికి అందునా వెనుకబడిన ప్రాంతాల బాగు కోసం అవసరమైన వ్యూహాలను నిర్ణయించుకోవడం, దానికి అనుగుణంగా మంత్రులను, అధికార యంత్రాంగాన్ని నడపడానికి ముఖ్యమంత్రికి నిర్నిబంధమైన అధికారాలున్నాయి. ఇంకా చెప్పాలంటే ప్రభుత్వ విద్యుక్త ధర్మమది. అయితే, అటువంటి మాటల వెనుక రియల్ ఎస్టేట్ ప్రయోజనాలు, రాజకీయ స్వప్రయోజనాలు ఉండరాదు. ముఖ్యమంత్రి వర్యులు చాలా కాలంగా చెబుతున్న మూడు రాజధానుల ప్రణాళిక మేరకే తాజాగా జీఓ 2015 విడుదల చేశారన్నది జనవాక్యం. విభజిత ఆంధ్రప్రదేశ్‌కు తగిన రాజధాని కూడా లేకుండా పోయిందన్నది రాష్ట్ర ప్రజల ఆవేదన. వెనుకబడిన అన్ని ప్రాంతాల పురోభివృద్ధికి తగు ప్రణాళికలు అమలు చేయడం, అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించిన అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేయడం ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవడం అవసరం.

మహనీయుల మాట



గెలుపు గురించి
అతిగా ఆలోచించొద్దు.
వచ్చిన అవకాశాన్ని
సక్రమంగా ఉపయోగించుకో చాలు.

- అబ్రహం లింకన్

Abraham Lincoln

వ్యాఖ్య

తిరోగమనంలో ప్రపంచ వృద్ధి రేటు!

కరోనా మహమ్మారి దెబ్బ నుంచి ప్రపంచం కోలుకోవాలి అన్న ఆశాభావం ఎంతగా వెల్లడి అవుతున్నా అందుకు అనుగుణంగా ప్రపంచ పరిణామాలు లేవు. తాజాగా అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) వెల్లడించిన ప్రపంచ ఆర్థిక దృక్కోణం రానున్న రోజుల్లో ప్రపంచ ప్రగతి మరింత దిగజారనుందని జోస్యం చెప్పింది. ఇతరత్రా అనేక మంది ఆర్థికవేత్తల విశ్లేషణలు, దేశాలు, ప్రాంతాల పని తీరును చూసినా అధోగతి తప్ప పురోగతి కనుచూపు మేరలో కనిపించటం లేదు. గత ఏడాది ప్రపంచ వృద్ధి రేటు 3.5 శాతం ఉండగా వర్తమానంలో మూడు, వచ్చే ఏడాది 2.9 శాతానికి తగ్గుతుందని ఐఎంఎఫ్ చెప్పింది. రెండు వేల నుంచి 2019 వరకు సగటు వృద్ధి రేటు 3.8 శాతం ఉంది. అభివృద్ధి చెందిన దేశాల పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. ఐరోపాలో పెద్ద దేశమైన జర్మనీ పురోగమనం సంగతి దేవుడెరుగు తిరోగమనం లోకి దిగజారుతుందా అన్న భయాలు ఉన్నాయి. ఇప్పటికే రోగిగా మారినట్లు వర్ణిస్తున్నారు. ధనిక దేశాల వృద్ధి రేటు గతేడాది 2.6 శాతం ఉండగా ప్రస్తుత సంవత్సరంలో 1.5, వచ్చే ఏడాది 1.4 శాతానికి దిగజారుతుందని, అభివృద్ధి చెందుతున్న దేశాల వృద్ధి రేటు 4.1 నుంచి నాలుగు శాతానికి తగ్గుతుందని అంచనా. ఇవన్నీ కూడా ఇప్పుడున్న పరిస్థితి ఇలాగే ఉంటే అన్న ప్రాతిపదిక మీద చెప్పిన మాటలు. ఉక్రెయిన్ సంక్షోభం కొత్త సమస్యలను తెచ్చిపెట్టింది. ఐఎంఎఫ్ తాజా అంచనాలను రూపొందించే సమయానికి ఇజ్రాయిల్-పాలస్తీనా సంక్షోభం ఊహలో కూడా లేదు. అమెరికా తన ఆయుధ పరిశ్రమలకు లాభాలను సమకూర్చేందుకు ప్రపంచంలో ఎప్పుడు ఏ మూలన చిచ్చు పెడుతుందో, అది అసలే అంతంత మాత్రంగా ఉన్న ఆర్థిక వ్యవస్థలను ఎలా ప్రభావితం చేస్తుందో చెప్పలేము. ఇటువంటి స్థితిలో ఎగుమతుల మీద ఆశలు పెట్టుకున్న మనవంటి దేశాల పరిస్థితి అగమ్యగోచరం, దిగుమతులతో వాణిజ్య లోటు పెరుగుంది అన్నది వేరే చెప్పనవసరం లేదు. ఎగుమతుల్లో మిగులు ఉన్న చైనాకు వాణిజ్య మిగులు తగ్గవచ్చు తప్ప ఇప్పటికిప్పుడు లోటులో పడే అవకాశం లేదు.

పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణ సంకటం అన్నట్లుగా తన ఆర్థిక ఇబ్బందుల నుంచి బయట పడేందుకు అమెరికా తీసుకుంటున్న చర్యలు యావత్ ప్రపంచాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నాయి. వడ్డీ రేటును పెంచటంతో ప్రపంచంలో ఉన్న డాలర్లన్నీ అమెరికాకు పయనం కట్టటం, దాని విలువ పెరగటంతో అనేక దేశాల కరెన్సీల విలువ పతనమౌతున్నది. అది కష్టజీవుల మీద ఎనలేని భారాన్ని మోపుతున్నది. 2022లో 8.7 శాతంగా ఉన్న ప్రపంచ ద్రవ్యోల్బణం క్రమంగా తగ్గుతూ 2024లో 5.8 ఉంటుందని అంచనా. ఇదేమీ తక్కువ కాదు. రెండు శాతానికి పరిమితం చేయాలన్న ప్రపంచ ద్రవ్యోల్బణ లక్ష్యం ఎప్పటికి నేరవేరుతుంది అన్నది ప్రశ్నే. మన దేశంతో సహా అనేక దేశాలు తీవ్రమైన లోటును ఎదుర్కొంటున్నాయి. అమెరికా విత్తలోటు 8 నుంచి వచ్చే ఏడాదికి 7.4 శాతానికి, ఐరోపాలో 3.4 నుంచి 2.7 శాతానికి తగ్గుతుందని చెబుతున్నారు. మరోసారి ప్రపంచ మార్కెట్లో ఇంధన ధరల పెరుగుదల సూచనలు కనిపిస్తున్నాయి. ఎగుమతి దేశాలు తమను తాము కాపాడుకొనేందుకు ఉత్పత్తి, సరఫరాను తగ్గించాలన్న నిర్ణయం దిగుమతి దేశాలకు ఆశనిపాతమే. ఒకవైపు రష్యా ఇంధన ఎగుమతులపై అమెరికా, ఐరోపా దేశాలు ఆంక్షలు విధించి దాన్ని దెబ్బ తీయాలని చూస్తున్నాయి. రష్యా నుంచి ఐరోపాకు ఇంధన సరఫరా చేసే పైప్‌లైన్లను ధ్వంసం చేయించింది అమెరికాయే అనే వాస్తవాలు వెల్లడయ్యాయి. ఉక్రెయిన్ సంక్షోభాన్ని అవకాశంగా తీసుకొని తన ఇంధనాన్ని ఎక్కువ ధరలకు ఐరోపాకు అంటగట్టేందుకు చేసిన కుట్ర ఇదని చెబుతున్నారు. తనను నమ్మిన దేశాలకే అమెరికా పంగనామాలు పెడుతోంది. ఇప్పటికే ఐరోపా దేశాలు ఇంధన ధరల పెరుగుదలతో సతమత మౌతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఎంత మేరకు తట్టుకోగలవు అన్నది ప్రశ్న. అంతిమంగా కార్మికవర్గం మీదనే ఆ భారాలు మోపుతారన్నది వేరే చెప్పనవసరం లేదు.

ఎంత చెట్టుకు అంతగాలి అన్నట్లుగా పెరిగిన ద్రవ్యోల్బణం గృహస్తుల పొదుపును ఇప్పటికే హరించింది. ఒత్తిడి తీవ్రత తగ్గింది తప్ప దాని పర్యవసానాలైన పెరిగిన రుణ భారం, ఇతర వ్యవస్థాగత ప్రతికూలతలు ఇంకా అలాగే ఉన్నాయి. ప్రపంచమంతటా వాణిజ్య విశ్వాస సూచిక దిగువ చూపులు చూస్తున్నది. గిరాకీ తగ్గుతున్నది, ఆ మేరకు ఉత్పత్తిని తగ్గిస్తే నిరుద్యోగం తీవ్రత పెరుగుతుంది. అది గిరాకీని మరింతగా తగ్గిస్తుంది. అలాంటపుడు కోలుకోవటం ఎలా అన్నది ప్రశ్న. తాజా ప్రపంచ ఆర్థిక దృక్కోణ నివేదిక వెల్లడించిన అంశాలు పరిస్థితి మరింతగా దిగజారటాన్నే సూచిస్తున్నాయి. ఇది ఆందోళన కలిగించే అంశం.

- ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

మీ వ్యాసాలు 5000 క్యారెక్టర్లు లేదా 700 పదాలు వుండాలి. పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

ప్రజలకు భారమవుతున్న ఆరోగ్యం

విశ్లేషణ



వి. రాంభూపాల్

సర్వేలో పాల్గొన్న కుటుంబాలు తమ ఆదాయంలో వైద్యం, విద్య కోసం ఎక్కువ మొత్తం ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్నవారు మరింత ఎక్కువగా ఖర్చు పెడుతున్నారు. వైద్య ఖర్చుల కోసం సంవత్సరంలో సగటున నెలకు రూ.5 వేల లోపు ఖర్చు పెడుతున్నవారు 19 శాతం మంది ఉండగా, 5-10 వేల లోపు ఖర్చు చేసిన వారు 41 శాతం మంది ఉన్నారు. 30-50 వేల వరకు ఖర్చు చేసినవారు 14 శాతం మంది ఉన్నారు. దేశంలో ఆరోగ్య సంరక్షణ కోసం మొత్తం హెల్త్ కేర్‌లో ప్రజలు పెట్టే ఖర్చు ('ఔటాఫ్ పాకెట్') వాటా 73 శాతం ఉందని 2019లో నేషనల్ హెల్త్ అకౌంట్స్ అంచనా వేసింది. ఇదే సమయంలో ప్రభుత్వం వైద్యం మీద దేశ స్థూల జాతీయాదాయంలో కేవలం 1.1 శాతం మాత్రమే ఖర్చు పెడుతుంది.

వైద్యం అత్యంత ఖరీదైన సరుకుగా మారింది. దేశంలో ప్రతి సంవత్సరం 29 లక్షల కోట్ల రూపాయల వైద్య వ్యాపారం జరుగుతోంది. మన రాష్ట్రంలో వేల కోట్ల రూపాయలను ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది. ఈ పథకం ద్వారా మూడు వేలకు పైగా ఉచిత వైద్య సేవలు ప్రజలకు అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నది. కానీ పేద, దిగువ మధ్యతరగతి ప్రజలు తాము పొందుతున్న ఆదాయంలో సుమారు 35 నుండి 41 శాతం వైద్యం కోసం ఖర్చు చేస్తున్నట్లు వాస్తవ పరిస్థితులు చెబుతున్నాయి. విద్యా, వైద్య రంగాల నుండి ప్రభుత్వం తప్పుకోవడం పెరిగేకొద్దీ ప్రజలపై భారాలు మరింతగా పెరుగుతున్నాయి. ప్రభుత్వాలు ఆరోగ్యశ్రీ పేరుతో ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులకు వేల కోట్ల రూపాయలు దోచి పెడుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు విద్యా వైద్యం ప్రైవేటీకరణకే తోడ్పడు తున్నాయి. అనంతపురం జిల్లాలో విద్యా, వైద్యం కోసం ప్రజలు చేస్తున్న ఖర్చుల గురించి 16 మండలాలు, మూడు పట్టణాల్లో వందలాది కుటుంబాల దగ్గర ప్రజారోగ్య వేదిక కార్యకర్తలు గత నెలలో సర్వే చేశారు. ప్రభుత్వ విద్యా వైద్య రంగాలను కాపాడుకోవలసిన అవసరాన్ని ఈ సర్వే బట్టబయలు చేసింది.

పెరుగుతున్న ఖర్చులు

సర్వేలో పాల్గొన్న కుటుంబాలు తమ ఆదాయంలో వైద్యం, విద్య కోసం ఎక్కువ మొత్తం ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్నవారు మరింత ఎక్కువగా ఖర్చు పెడుతున్నారు. వైద్య ఖర్చుల కోసం సంవత్సరంలో సగటున నెలకు రూ.5 వేల లోపు ఖర్చు పెడుతున్నవారు 19 శాతం మంది ఉండగా, 5-10 వేల లోపు ఖర్చు చేసిన వారు 41 శాతం మంది ఉన్నారు. 30-50 వేల వరకు ఖర్చు చేసినవారు 14 శాతం మంది ఉన్నారు. దేశంలో ఆరోగ్య సంరక్షణ కోసం మొత్తం హెల్త్ కేర్‌లో ప్రజలు పెట్టే ఖర్చు ('ఔటాఫ్ పాకెట్') వాటా 73 శాతం ఉందని 2019లో నేషనల్ హెల్త్ అకౌంట్స్ అంచనా వేసింది. ఇదే సమయంలో ప్రభుత్వం వైద్యం మీద దేశ స్థూల జాతీయాదాయంలో కేవలం 1.1 శాతం మాత్రమే ఖర్చు పెడుతుంది. ఈ పరిస్థితి అసమానతలను మరింతగా పెంచుతుంది. విద్య కోసం సగటున నెలకు 5 వేల వరకు ఖర్చు చేసినవారు 55 శాతం, 20-30 వేల లోపు 15 శాతం మంది ఖర్చు చేశారు. ప్రాథమిక విద్య, ఇంటర్, ఆపై చదువులు పూర్తిగా ప్రైవేట్‌పరం కావడంతో విద్య కోసం చేసే ఖర్చు ప్రతి సంవత్సరం పెరుగుతుంది. ప్రాథమిక విద్య కోసం ప్రైవేట్ విద్యాలయాల్లో చేరిన పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాల పిల్లల్లో సెకండరీ విద్యకు వచ్చే నాటికి 57 శాతం మంది డ్రాపౌట్ అయ్యారు.

పేద, దిగువ మధ్యతరగతి వారు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రభుత్వ ఆసుపత్రుల పైనే ఆధార పడుతున్నారు. ఈ ఆసుపత్రులను ప్రభుత్వాలు తమ విధానాల ద్వారా ఎంత బలహీనం చేసినప్పటికీ పేద, దిగువ మధ్యతరగతి వారు మాత్రం ప్రభుత్వ ఆసుపత్రుల మీదే ఆధారపడతున్నారు. విద్య కోసం ఖర్చు పెరిగే కొద్దీ పేదలు ప్రభుత్వ ఆసుపత్రుల మీద ఆధారపడడం పెరుగుతుంది. సర్వేలో పాల్గొన్నవారు తెలిపిన వివరాల ప్రకారం సంవత్సరంలో వైద్య సేవల కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లినవారు 50.9 శాతం మంది, అర్బన్/రూరల్ హెల్త్ సెంటర్లకు వెళ్లినవారు 35.8 శాతం మంది ఉన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద 3,255 రకాల వ్యాధులకు వైద్యసేవలు ఉచితంగా అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్న స్థితిలో కూడా ఈ పరిస్థితి ఉందనే విషయాన్ని గమనించాలి. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోజువారీ పేషెంట్లు వేల సంఖ్యలో వస్తున్నారు. అనంతపురం జిల్లా ఆసుపత్రిలో రోజుకు సగటున 1500-1700 మంది వైద్య సేవలు పొందుతున్నారు. అలాగే ఇన్‌పేషెంట్లు కూడా పడకలకు రెండింతలుగా ఆడ్మిట్ అవుతున్నారు. అన్నీ ఆరోగ్యశ్రీ కింద ప్రైవేట్ ఆసుపత్రుల్లో అందుతుంటే ప్రభుత్వ ఆసుపత్రులకు ఇంత పెద్ద సంఖ్యలో ఎందుకు వస్తున్నారో ప్రభుత్వాలు ఆలోచించడంలేదు. పేదలు వైద్యం కోసం అప్పుల మీద ఆధారపడడం పెరుగుతుంది. ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు పొందడానికి అనుమతి వచ్చే లోపుగానే వివిధ రకాల పరీక్షల పేరుతో ప్రైవేట్ ఆసుపత్రులు వేల రూపాయలు రోగుల నుండి లాగేస్తున్నారు. వైద్యం కోసం సంవత్సర కాలంలో 5-10 వేల లోపు అప్పులు చేసిన వారు 53 శాతం, 10-20 వేల వరకు అప్పులు చేసిన వారు 11 శాతం కాగా 50 నుండి లక్ష రూపాయల వరకు చేసిన వారు 15 శాతం మంది ఉన్నట్లు సర్వేలో పాల్గొన్న వారు తెలిపారు. తమ ఆదాయం కంటే ఖర్చులు పెరగడం వల్ల పేద, దిగువ మధ్యతరగతి ప్రజలు తమకున్న చిన్న ఇల్లు, కొద్దిపాటి భూమి, ఇతర ఆస్తులను కోల్పోయి మరింతగా పేదరికంలోకి దిగజారుతున్నారు. మందుల మీద చేసే ఖర్చుల వల్ల దేశంలో 3.4 కోట్ల మంది ప్రజలు దారిద్ర్యంలోకి నెట్టబడుతున్నారని అంచనాలు ఉన్నాయి.

ప్రజారోగ్యం రాజ్యాంగ హక్కు

రాజ్యాంగంలోని 47వ ఆర్టికల్ లోని ఆదేశిక సూత్రాల్లో ప్రజారోగ్యం గురించి చెప్పబడింది. 'పోషకాహార విని యోగాన్ని, తన ప్రజల జీవన ప్రమాణాల పెంపుదల, ప్రజారోగ్య అభివృద్ధి రాజ్యం యొక్క ప్రాథమిక విధి' అని రాజ్యాంగ నిపుణులు పేర్కొన్నారు. అందులో భాగంగా 1949లో భోర్ కమిటీ ఏర్పడింది. ఈ కమిటీ మూడు ముఖ్యమైన సిఫార్సులు చేసింది. ఒకటి-ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ అంటే ప్రజారోగ్యం మరియు వ్యాధుల్ని నిరోధించడం, రెండు-జిల్లా ఆసుపత్రుల్లో వైద్య సంరక్షణ, మూడు-నగరాల్లో అత్యున్నత స్థాయి ఆరోగ్య సంరక్షణ ఆసుపత్రుల ఏర్పాటు. 1952 నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటితో పాటు తాలుకా, జిల్లా, ప్రాంతీయ స్థాయి ఆసుపత్రుల్లో వైద్య సిబ్బందిని, వసతులనూ పెంచారు. 1999 నాటికి దేశంలో 25 వేలు, 2001 నాటికి మన రాష్ట్రంలో 1345 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పడ్డాయి. 2001 నాటికి రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో 40 బోధన స్థాయి, 21 జిల్లా మరియు 4 టి.బి ఆసుపత్రులు, 49 ఏరియా, 72 కమ్యూనిటీ ఆసుపత్రులు, 24 జిల్లా టి.బీ కేంద్రాలు ఏర్పడ్డాయి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం అంటే ప్రజల మానసిక, శారీరక శ్రమలను కాపాడుకోవడమే. శ్రమజీవులు ఆరోగ్యంగా ఉండడం అంటే...ఆరోగ్యం శ్రమను అమ్ముకునే వారికే కాదు, కొనేవారికి కూడా అంతే అవసరం. అందుకని ప్రభుత్వాలే ఆసుపత్రుల నిర్వహణ బాధ్యతను స్వీకరించాయి. వైద్య రంగంలో ప్రైవేట్ వైద్యం చాలా కాలం నుండి ఉన్నప్పటికీ అది చాలా తక్కువ మోతాదులో పట్టణాలు లేదా మహానగరాల్లో ఉండేది. ప్రైవేటీకరణ విధానాలే పాలకుల విధానాలుగా ఎప్పుడైతే మారాయో అప్పటి నుండి ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌లకు ప్రభుత్వాలు అనుమతులు ఇవ్వడం పెరిగి వైద్యం పెద్ద వ్యాపారంగా మారింది. ఆ తర్వాత ఈ రంగంలోకి తిమింగలాల లాంటి పెద్ద కార్పొరేట్ కంపెనీలు చొరబడ్డాయి. ప్రజలకు ఆరోగ్యాన్ని అందించాలనే రాజ్యాంగ స్ఫూర్తి నీరుగారిపోయింది.

కార్పొరేట్ సేవలో ఆరోగ్యశ్రీ పథకం

1987లో మద్రాసు అపోలో హాస్పటల్‌తో మొదలైన ఈ వ్యాపారం 1989 నుండి వేగంగా విస్తరించింది. ఈ ఆసుపత్రుల నిర్మాణానికి బ్యాంకు రుణాలు, నిర్వహణ కోసం విద్యుత్ రాయితీలు, నీటి వాడకంపై సబ్సిడీలు, యంత్రాల దిగుమతులకు ప్రత్యేక రాయితీలు కల్పించి వీటిని ప్రభుత్వాలు పెంచి పోషించాయి. ఇవి బతికి బట్టకట్టి బలపడాలంటే ప్రభుత్వ ఆసుపత్రులను చంపేయాలి. అందుకోసం సిబ్బందిని నియమించక పోవడం, మందులు, పరికరాలు అందించక పోవడం, నిధులు కోత కోయడం ఒక విధానంగా ప్రభుత్వాలు అమలు చేశాయి. ఇన్ని చేసినా ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రుల మీద నమ్మకం కొనసాగింది. కారణం అక్కడ ఉచితంగా వైద్యం అందడమే కాక నిపుణులైన వైద్యులు, సిబ్బంది ఉండడం. ప్రైవేట్ రంగం పట్ల వున్న భయం. ఈ భయాన్ని పోగొట్టేందుకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉన్నత వైద్యాన్ని ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా పొందడానికి విధానాలను మార్చారు.

2007 ఏప్రిల్ 1న రాజీవ్ ఆరోగ్యశ్రీ పేరుతో నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఒక పథకాన్ని ప్రారంభించారు. 2014లో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పథకానికి డాక్టర్ నందమూరి తారక రామారావు ఆరోగ్య సేవగా పేరు మార్చారు. ప్రస్తుత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.ఆర్ ఆరోగ్యశ్రీగా మరలా మార్చారు. పేర్లు మారినా విధానం ఒక్కటే. అది ప్రైవేట్ ఆసుపత్రులకు ప్రభుత్వ సొమ్ము అప్పగించి వాటిని బలోపేతం చేయడం. మొత్తం 3,256 సేవలను ఈ పథకం ద్వారా ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం పొందడానికి అవకాశం కల్పించారు. ఈ సేవలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా పొందవచ్చు కాని ఆచరణలో ప్రైవేట్ ఆసుపత్రులకు రోగులను తరమడానికే ఈ విధానాలు తోడ్పడ్డాయి. అందుకనే జిల్లా, తాలుకా కేంద్రాల్లో పెద్ద పెద్ద ప్రైవేట్ ఆసుపత్రులో అన్ని రకాల హంగు ఆర్భాటాలతో ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేసే అవకాశాన్ని పొందుతున్నారు.

2022-23 (22 డిసెంబర్ నాటికి) రాష్ట్రంలో 1,41,54,228 ఆరోగ్యశ్రీ కార్డులను ప్రజలకు అందించారు. ఇప్పటి వరకు 16,47,782 మంది ఈ పథకం కింద వైద్య సేవలు పొందారు. ఇందులో అత్యధిక భాగం ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రుల్లోనే వైద్యం చేయించుకున్నారు. ఇందుకు గాను రూ. 4,999.66 కోట్ల రూపాయలను ప్రభుత్వం చెల్లించింది. ఇది కాకుండా మెడికల్ రీయంబర్స్‌మెంట్ సదుపాయాన్ని ప్రైవేట్ ఆసుపత్రులకు అనుమతించారు. ఒకవైపు ప్రభుత్వ ఆసుపత్రులు నిధులు, సిబ్బంది, వైద్య పరికరాలు లేక ఈసురోమంటుంటే స్టార్ హోటళ్లను తలపించే కార్పొరేట్ ఆసుపత్రులకు సిరుల పంట పండిస్తున్నారు. ఈ మంగళవారం విడుదల చేసిన ధనవంతుల జాబితాలో మన రాష్ట్రంలోని టాప్ 19 మంది ధనవంతుల్లో పది మంది వైద్య రంగానికి చెందినవారే కావడం ఆశ్చర్యమేమీ కాదు. వీరి సంపద విలువ రూ.1,51,800 కోట్లు.

వైద్య కళాశాలలో సీట్ల భర్తీ నుండే వైద్యాన్ని మరింత వ్యాపారం చేసే ప్రక్రియను కేంద్రం, రాష్ట్రం కలగలిసి అమలు చేస్తున్నాయి. ప్రభుత్వ వైద్య రంగాన్ని కాపాడుకోవలసిన అవసరాన్ని కరోనా మహమ్మారి కళ్లకు కట్టినట్లు చూపిన తర్వాత కూడా ప్రైవేట్ సేవలో మునిగిపోతున్న పాలకుల కళ్ళను ప్రజా ఉద్యమాల ద్వారానే తెరిపించగలం.

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు /

అబద్ధాలలో వాస్తవాలు!

సెటైర్

డా॥ దేవరాజు మహారాజు

కొన్ని విషయాలకు ఉపోద్ఘాతం అక్కరలేదు. నేరుగా విషయంలోకి వెళ్ళొచ్చు. 2014 మే 16న బిజెపి పూర్తి మెజారిటీతో ఎన్నికల్లో గెలిచింది. అది ఊహించని ఆ పార్టీ కార్యకర్త, మోడీ వీరాభిమాని సంతోషంతో ఉక్కిరి బిక్కిరి అయిపోయాడు. తట్టుకోలేక మూర్ఛపోయాడు. కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్చారు. తర్వాత అతను కోమాలోకి వెళ్ళాడు. కొంత కాలం తర్వాత కోమాలోంచి బయటపడి, బాహ్య పరిస్థితుల్ని అర్థం చేసుకున్నాడు. ఇంతలో రౌండ్స్‌లో ఉన్న డాక్టరుగారు అక్కడికి వచ్చారు.

భారతదేశంలో పరిస్థితులన్నీ మారిపోయి ఉంటాయని, తమ ప్రియతమ నాయకుడు మోడీజీ అన్నీ చక్కదిద్ది ఉంటాడనుకుని, ఆ పేషంట్ కొన్ని ప్రశ్నలడిగాడు. "డాక్టర్ గారూ! అవినీతి లేని ఈ స్వేచ్ఛా భారతం మీకు ఎలా అనిపిస్తోందీ? రాహుల్ గాంధీ, సోనియా గాంధీ అందరూ జైల్లో పడ్డారా? లేక ఇటలీ పారిపోయారా? గాలి సోదరులు, రాబర్ట్ వాద్రాలంతా ఏ జైల్లో ఉన్నారూ? సరే డాక్టర్ సాబ్, నేను లక్నోకు బుల్లెట్ ట్రెయిన్‌లో వెళ్ళొచ్చా? మోడీజీ ప్రారంభించి ఉంటారుకదా? పెద్ద నోట్ల రద్దుతో దేశంలోని నల్లడబ్బంతా ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఉంటుంది. స్విస్ బ్యాంక్ నుండి బోలెడంత డబ్బు మోడీజీ వెనక్కి తెప్పించి ఉంటారు కదా? ఈ దేశానికి పట్టిన దరిద్రం అంతా వదిలిపోయి ఉంటుంది...!"

మాట్లాడే అవకాశం ఇవ్వకుండా పేషంట్ ప్రశ్నలు అడుగుతూ ఉంటే, డాక్టరు గుడ్లు మిటకరించి చూడటం తప్ప ఏమీ చేయలేకపోయాడు. అసలు దేశానికి పట్టిన దరిద్రమే ఆ పార్టీ అనీ, ఆ నాయకుడూ అనీ-ఆ కుర్ర డాక్టరు పేషంట్‌కు చెప్పలేకపోయాడు.

నాకు గొప్ప సంతోషంగా ఉంది డాక్టర్ గారూ! మోడీజీ ఒక్కొక్క భారతీయుడి ఖాతాల్లో రూ.పదిహేను లక్షలు వేసేసి ఉంటారు. నా అకౌంట్‌లో కూడా పడే ఉంటాయి. ఆ డబ్బు మా ఆవిడ ఏం చేసిందో-ఇంటికి వెళ్ళాక అడగాలి! ప్రతి భారతీయుడు మోడీజీయే తమకు జీవితకాలం ప్రధానిగా ఉండాలని కోరుకుని ఉంటాడు. వంట గ్యాసు ఉచితం. కూరగాయలు, ఉల్లిగడ్డలు, ఆలుగడ్డలు అన్నీ ఉచితం... జీవితం ఎంత ఆనందకరంగా మారిందోకదా? ఎంతైనా నడుస్తున్నది మన ప్రభుత్వం కదా? ప్రతి భారతీయ పౌరుడికీ మేలు జరిగే ఉంటుంది! ఇక నా గురించి నాకు ఏమాత్రం బెంగలేదు డాక్టర్ సాబ్! అన్నీ మా మోడీజీ చూసుకుంటాడు.

గుక్క తిప్పకోకుండా, పట్టలేని ఆనందంతో మాట్లాడుతున్న పేషంట్ మాటలు నిలబడి వింటున్న ఆ అమాయక డాక్టరు మీద బాగా పనిచేశాయి. ఆయన సున్నిత మనస్కుడు. అందుకే తలదిమ్మెక్కి, కళ్ళు తిరిగి కింద పడిపోయాడు. దేశంలోని సగటు మనిషి పరిస్థితి లాగా, ఈ కుర్ర డాక్టరు పని అయిపోయింది. విషయం తెలుసుకుని సీనియర్ డాక్టర్ పరుగు పరుగున అక్కడికి వచ్చాడు. పడిపోయిన కుర్ర డాక్టరుకు ట్రీట్‌మెంట్ ప్రారంభించాడు.

... ...

"పాత మొబైల్ ఇచ్చేసి కొత్త మొబైల్ తీస్కోండి!" అన్న ప్రకటన చూసి ఓ అమాయక ప్రాణి ఎగిరి గంతేశాడు. మోడీ చెప్పిన 'అచ్చే దిన్' అంటే ఇదేనేమో అనుకుని, ఎప్పటినుండో వాడుతున్న తన పాత ఆండ్రాయిడ్ ఫోన్ జేబులోంచి తీసి చూసుకున్నాడు. 'ఇది ఇచ్చేసి కొత్త ఫోన్ తెచ్చుకుందాం!' అనుకుని ప్రకటనలో ఉన్న అడ్రసుకు వెళ్ళాడు. అక్కడ అద్భుతమైన భవనమైతే ఉంది. కానీ, దుకాణమేదీ లేదు. ఆ భవనం ముందు ఇద్దరు మనుషులు కర్రలు పట్టుకుని ఉన్నారు. ఆ ప్రకటన గురించి వాళ్ళని అడిగాడు.

"అవును! ఆ ప్రకటన ఇచ్చింది మేమే! జై శ్రీరామ్" అన్నాడొకడు. "తియ్! నీ పాత ఫోను మాకు ఇచ్చెళ్ళు, పక్క వీధిలో మాదే మొబైల్ షాపుంది. అక్కడ కొత్తది కొను" అని ఆర్డరు వేశాడు మరొకడు. "నేను కొనుక్కోవడమేమిటీ? పాతది ఇస్తే కొత్తది ఇస్తామన్నారు కదా?" అన్నాడు అమాయక ప్రాణి.

"అలా అని ప్రకటనలో ఉందా." అని మరొకడు గుడ్లురిమి చూశాడు. కర్ర పైకెత్తాడు కూడా!

"నీలాగా బాగా చదువుకున్నోళ్ళకు విషయం అర్థం కాదు. పాతది ఇచ్చేసి కొత్త మొబైల్ తీస్కోండి" అన్నాం. అందులో తప్పు లేదు. వెళ్ళి కొనుక్కోరాదా? ఎవరు వద్దన్నారూ?" అని దబాయించాడు ఒకడు.

"గప్‌చిప్‌గా ఇచ్చేసి వెళ్ళు, లేదంటావా తల పగులుతుంది జాగ్రత్త!" అన్నాడు మరొకడు. దేశాన్ని నడుపుతున్న ఇద్దరు గూండాల్లాగానే ఉన్నారే వీళ్ళా-అనుకుని, మరో మార్గం లేక పాత మొబైల్ వారికి ఇచ్చేసి, భయం భయంగా వెనుదిరిగాడు అమాయక ప్రాణి. 'అమ్మ బాబోయ్ డబుల్ ఇంజన్ అంటే ఇదా?' అనుకున్న అమాయక ప్రాణికి జ్ఞానోదయమైంది.

... ...

హిట్లర్ కాలంలో జర్మనీ ఒకరకంగా 'వెలిగి'పోయింది. ఆయనకు ఒక మతమంటే, ఒక వర్గమంటే గిట్టదు. వారిని శత్రువులుగా చూసేవాడు. హిట్లర్‌ను ఎవరైనా విమర్శిస్తే ఆయన అనుచరగణం తట్టుకునేది కాదు. ఆ కాలంలో ఉన్న మీడియా సంస్థలన్నీ విధిగా ఆయన పాటే పాడాల్సి వచ్చేది. ప్రత్యర్థుల్ని అన్ని రకాలుగా నిర్దాక్షిణ్యంగా తొక్కేసేవాడు. వాళ్ళని దేశద్రోహులని పిలిచేవాడు. దేశ ప్రజల సమస్యలన్నీ కేవలం తను మాత్రమే తీర్చగలనని చెప్పుకునేవాడు. ఆయన ప్రవేశపెట్టిన గొప్ప నినాదం 'గుటే టాగే కొమ్మెన్' (అచ్చే దిన్) మంచి రోజులొస్తాయని ఆశ కల్పించేవాడు. రేడియోలో ప్రసంగించడానికి తెగ ఉత్సాహపడేవాడు. ప్రసంగించే ముందు ఫ్రెండ్స్-బ్రదర్స్ అండ్ సిస్టర్స్ (మిత్రోం-భాయియో! ఔర్ బహెనోం) అని సంభోదించేవాడు. ఫొటోలు దిగడానికి హిట్లర్ భలేగా ముచ్చటపడేవాడు. అడ్డంగా ఉన్న ఇతర దేశాధినేతల్ని పక్కకు లాగి కెమెరాకు ఫోజులిచ్చేవాడు కాదులెండి! అబద్ధాల్ని పచ్చి నిజాలన్నట్టు నమ్మించే ప్రయత్నం నిరంతరం చేస్తుండేవాడు. తను మాట్లాడటమే కాని, ఎదుటి వాడు చెప్తున్నదేమిటో అస్సలు వినిపించుకునేవాడు కాదు.

గమనిక: ఇవన్నీ నియంత హిట్లర్‌కు సంబంధించిన విషయాలే. వీటితో ఎవరికైనా, మరెవరైనా గుర్తుకొస్తే, తప్పు వారి విజ్ఞతదే, పరిజ్ఞానానిదే అవుతుంది! ఇది కేవలం హిట్లర్ వ్యక్తిత్వ చిత్రణే!

/ వ్యాసకర్త కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీత, జీవశాస్త్రవేత్త /

ఆ ఫోటోలు, వీడియోలు వద్దు

- హింసాత్మక కంటెంట్‌పై నిషేధం
- మణిపూర్ రాష్ట్ర సర్కారు ఆదేశం

ఇంఫాల్ : మణిపూర్ రాష్ట్రంలో హింసాత్మక చిత్రాలు, వీడియోలపై మణిపూర్ ప్రభుత్వం నిషేధం విధించింది. చిత్రాలు, వీడియోలు ఎవరైనా ప్రసారం చేస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించింది. ఒక వ్యక్తి మృతదేహాన్ని కందకంలో కాల్చినట్టు చూపించే వీడియో సోషల్ మీడియాలో వెలువడిన మూడు రోజుల తర్వాత రాష్ట్ర హోం శాఖ ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఇది మే 4వ తేదీకి సంబంధించిన వీడియో అని పోలీసులు స్పష్టం చేశారు. ఇటువంటి ఫోటోలు, వీడియోలు ఆందోళనకారుల గుంపులను సమీకరించగలవనీ, దీంతో శాంతిభద్రతల ఆందోళనలు తీవ్రతరం అవుతాయని ప్రభుత్వం తెలిపింది. సాధారణ స్థితిని తీసుకురావడానికి ఇటువంటి విషయాలను నిరోధించాలని నిర్ణయించినట్టు వెల్లడించింది. హింస, ద్వేషాన్ని ప్రేరేపించడానికి ఎవరైనా సాంకేతికతను దుర్వినియోగం చేస్తే సమాచార సాంకేతిక చట్టం, భారతీయ శిక్షాస్మృతిలోని సంబంధిత నిబంధనల ప్రకారం తగిన విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర హోం శాఖ వివరించింది. మే ప్రారంభంలో మణిపూర్‌లో వివాదం చెలరేగినప్పటి నుంచి హింసకు సంబంధించిన అనేక వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. జులై 19న ఇద్దరు కుకీ మహిళలను ఒక గుంపు నగ్నంగా ఊరేగించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇది దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహజ్వాలలకు దారి తీసిన విషయం విదితమే. మే 4న మహిళలపై దాడి జరగగా.. మే 18న కేసు నమోదు చేసిన పోలీసులు.. ఆ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన తర్వాతే ఈ కేసులో తొమ్మిది మందిని అరెస్ట్ చేయటం గమనార్హం.

ఏడుగురు పాలస్తీనా జర్నలిస్టుల మృతి

జెరూసలెం: గత అయిదు రోజులుగా గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న భీకర వైమానిక దాడుల్లో వందలాది మంది పౌరులతో బాటు ఏడుగురు పాలస్తీనా జర్నలిస్టులు కూడా మరణించారు. సలామ్ మెమా అనే జర్నలిస్టు, ఆమె కుటుంబం మొత్తం యుద్ధంలో చనిపోయింది. ఇజ్రాయిల్ బాంబు దాడుల్లో ధ్వంసమైన భవనాలను కెమెరాలో బంధించేందుకు జర్నలిస్టు వెళ్తుండగా ఈ దాడి జరిగింది. అణు యుద్ధ విమాన వాహక నౌక యుఎస్ గెరాల్డ్ ఆర్ ఫోర్డ్‌ను అమెరికా ఇజ్రాయిల్‌కు చేరవేసింది. ఈ నౌక ఒకేసారి 70 యుద్ధ విమానాలను అందజేసింది.

గాజాలో పాలస్తీనీయులకు మానవతా సాయం అందించేందుకు ముందుకు రావాలని ఈజిప్టు విదేశాంగ మంత్రి గురువారం తెలిపారు. ఇజ్రాయిల్ అధీనంలోని ఏకైక పవర్ ప్లాంట్ ఇంధన కొరత వల్ల మూత పడింది. దీంతో ఆసుపత్రుల పనులు నిలిచిపోయాయి. ఐరాస నిర్వహిస్తున్న ఆసుపత్రులతో సహా అనేక ఆసుపత్రుల్లో మందులు అయిపోయాయి. కొన్ని ఆసుపత్రులు మాత్రమే రెండు రోజులకు సరిపడా మందులున్నాయి. ఈ స్థితిలో ఇజ్రాయిల్ భూతల దాడులకు సిద్ధమవుతోంది. ఏ క్షణంలోనైనా గాజాలోకి చొరబడేందుకు ఇజ్రాయిలీ సేనలు కాచుక్కూర్చొన్నాయి.

బాట్లా హౌస్ ఎన్‌కౌంటర్ కేసులో

ఆరిజ్‌ఖాన్‌కు మరణశిక్ష రద్దు

న్యూఢిల్లీ : 2008 బాట్లా హౌస్ ఎన్‌కౌంటర్ కేసులో ఉరిశిక్ష పడిన దోషి, ఇండియన్ ముజాహిదిన్(ఐఎం) ఉగ్రవాది ఆరిజ్‌ఖాన్ మరణశిక్షను ఢిల్లీ హైకోర్టు గురువారం రద్దు చేసింది. మరణ శిక్షను జీవిత ఖైదుగా మారుస్తున్నట్టు వెల్లడించింది. ఢిల్లీ పోలీసు ఇన్‌స్పెక్టర్ మోహన్‌చంద్ హత్య, ఇతర అభియోగాలపై రెండేళ్ల క్రితం ఢిల్లీలోని ట్రయల్ కోర్టు ఆరిజ్‌ఖాన్‌ను దోషిగా తేల్చి మరణశిక్ష విధించిన విషయం తెలిసిందే.

ఒకరి కాపీరైట్ ఉన్న పనిని మరొకరు ఉపయోగించుకోలేరు

- ఢిల్లీ హైకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ : ఒకరి కాపీరైట్ ఉన్న పనిని మరొకరు ఉపయోగించుకోవద్దని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. స్టోరీ టెల్లింగ్ ప్లాట్‌ఫారమ్‌లు అయిన హ్యూమన్స్ ఆఫ్ బాంబే, పీపుల్ ఆఫ్ ఇండియా కేసులో న్యాయస్థానం ఈ విధంగా వెల్లడించింది. అయితే, ఏదైనా ప్లాట్‌ఫారమ్‌లకు వ్యక్తులు పంపిన ప్రయివేటు ఫోటోగ్రాఫ్‌లకు కాపీరైట్ క్లెయిమ్‌లు ఉండవని కోర్టు వివరించింది. గత నెలలో, హ్యూమన్స్ ఆఫ్ బాంబే కాపీరైట్ ఉల్లంఘన విషయంలో పీపుల్ ఆఫ్ ఇండియాపై దావా వేసింది. ఇందులో ఒకే రకమైన కంటెంట్ ఉన్నదని ఆరోపించింది. బాంబేలోని హ్యూమన్స్ ఆఫ్ ఇండియా తన సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో అనేక ఫోటోలు, వీడియోలను పునరావృతం చేసిందని ఆరోపించింది.

పాలస్తీనాకు కాశ్మీర్ సంఘీభావం

- హురియత్

శ్రీనగర్: కాశ్మీర్ ప్రజలు పాలస్తీనాకు తిరుగులేని మద్దతుగా ఐక్యంగా ఉన్నారని పాలస్తీనియన్లకు ఆల్ పార్టీస్ హురియత్ కాన్ఫరెన్స్ చైర్మెన్ మిర్వాయిజ్ ఉమర్ ఫరూక్ సంఘీభావం తెలిపారు. నాలుగు సంవత్సరాల తర్వాత ఇటీవల తన గృహ నిర్బంధం నుంచి విడుదలైన మిర్వాయిజ్ ఉమర్ ఫరూఖ్ తాజాగా ఈ ప్రకటన చేశారు.

IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT JUDGE, AT VIJAYAWADA
E.P. No. 241/2023 IN A.O.P. No. 796/2012

Between:
M/s. Shriram Transport Finance Co. Ltd.,
Rep. by its Authorized Signatory ...DHR/Claimant
Vs
1.Swapna Gollapudi
2.. Sita Ramanjaneyulu Parnam ... JDRs/Respondents

NOTICE TO JDR NO.1&2/ RESPONDENT

1. Swapna Gollapudi, W/o Siva Rama Krishna, D.No. 1-7, Royyuru, Kankipadu Mandal, Krishna Dist.
2. Sitha Ramanjeneyulu Parnam, S/o.Venkateswara Rao, D. No. M73-4-11, Patamata, Thota vari Street, Vijayawada, Krishna Dist.
Take notice that the above Execution Petititon filed by the DHR/ Climant praying orders against JDR-2. The same is posted to 13-10-2023 for your appearance on that day you should attend the court in person or through an advocate at 10.30 A.M. failing which the matter will be decided in your absence by the Hon'ble Court

(BY ORDER OF THE HON'BLE COURT)
BATTULA VENKATESWARLU, Advocate,
D.NO: 30-19-6, Chaparla vari Street,
Seetaramapuram, Vijayawada-520002
Cell No: 7702342345

IN THE COURT OF THE HON'BLE XII ADDL. DISTRICT JUDGE, AT VIJAYAWADA
E.P. No. 175/2019 IN A.O.P. No. 1236/2016

Between:
M/s. Shriram Transport Finance Co. Ltd.,
Rep. by its Authorized Signatory ...DHR/Claimant
Vs
1.Naga Raju Kopparati
2. Seshu Babu Ambula ... JDRs/Respondents

NOTICE TO JDR NO.1&2/ RESPONDENT

1. Naga raju Kopprati, S/o Koteswara rao, D.No. 9-27, Kankipadu village and Mandal, Krishna Dist.
2. Seshu Babu Ambula, S/o. Venkateswara Rao, D. No. 10-141, Five Star Supar Bazar, Kankipadu village and Mandal, Krishna Dist
Take notice that the above Execution Petititon filed by the DHR/ Climant praying orders against JDR -1 and JDR-2. The same is posted to 13-10-2023 for your appearance on that day you should attend the court in person or through an advocate at 10.30 A.M. failing which the matter will be decided in your absence by the Hon'ble Court.

(BY ORDER OF THE HON'BLE COURT)
P. BABU RAO
B SURYA PRAKASA RAO B.SC., B.ED., L.L.B, Advocate,
D.No: 27-22-28, JD Hospital Road, Governorpet,
VIJAYAWADA-520002. Cell No: 9849695243.
Mail ID : mrbsprao@gmail.com.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రేపల్లె బ్రాంచి, రైల్వేస్టేషన్ రోడ్డు, తాలూకా ఆఫీస్ ఎదురు, రేపల్లె, బాపట్ల జిల్లా. ✆ 08648-222048

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఈ దిగువ తెలియపరచిన వారు తమ బంగారు ఆభరణములు హామీపై తాకట్టు పెట్టి మా బ్యాంకు నుండి ఋణములు పొంది సకాలంలో చెల్లించనందున వారి యొక్క ఆభరణములను **ది.31-10-2023, మంగళవారం, సాయంత్రం 4-00 గంటలకు** బహిరంగ వేలం వేయబడును. వేలంపాటలో పాల్గొనువారు ధరావత్తు రూ.10,000/- **మ॥ 2-00 గంటలలోపు** చెల్లించవలెను.

అకౌంట్ నెం.	అకౌంట్ పేరు & చిరునామా	స్థూలబరువు గ్రాములలో
047716540000079	**షేక్ హసీనా, W/o.తాజు,** డోర్ నెం. 1-1-18/2, రాణిసత్రం వీధి, రేపల్లె-522265	**12.8**

ముఖ్య నియమ నిబంధనలు : 1) పైన తెలిపిన ఋణగ్రహీతలకు గతంలో జారీచేసిన నోటీసుకు (అవి ఏ కారణము చేతనైనను తిరిగి వచ్చిననూ) దీనినే ఆఖరి నోటీసుగా భావించవలసినది. **2)** ఒకవేళ ఋణగ్రహీత మరణించినచో వారి వారసులకు కూడా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. **3)** ధరావత్తును బ్యాంకు వారు వేలం తేది మధ్యాహ్నం 2.00 గం॥ల వరకు మాత్రమే స్వీకరించబడును. **4)** విజయవంతమైన పాటదారుడు వేలం తేదీ సాయంత్రం 5.00 లోగా ధరావత్తు మినహా మిగిలిన పాట మొత్తమును చెల్లించి నగలను స్వంత బాధ్యత వహించి పొందవలెను. **5)** నగల నాణ్యతను పాటకు ముందుగానే పాటదారుడు సరి చూసుకోవలెను. అందుకు బ్యాంక్ బాధ్యత వహించజాలదు. **6)** ఏవిధమైన ముందస్తు ప్రకటన లేకుండగనే వేలంను పాక్షికముగా గానీ పూర్తిగా గాని రద్దు చేయు అధికారము బ్యాంక్‌కు కలదు. **7)** పాటదారుడు సరైన ఫోటో మరియు చిరునామా ఋజువులను ప్రాధమికముగా దాఖలు చేయుట తప్పనిసరి. **8)** రిజర్వుధర, ధరావత్తు మరియు ఇతర పూర్తి నియమ నిబంధనల కొరకు ఈ దిగువ బ్రాంచి నందు సంప్రదించగలరు.

తేది : **12.10.2023** — సం/- బ్రాంచి మేనేజర్
ప్రదేశం : రేపల్లె — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఫారం నెం.14 (రెగ్యులేషన్ 33(2) చూడవలెను)

రికవరీ ఆఫీసర్ వారి కార్యాలయం-II
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
(ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము)
31-31-21, నారాయణ భవనం, సాయి బాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020.

డిమాండ్ నోటీసు

అప్పులు & దివాలా చట్టం 1993 నందలి రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు మరియు ఆదాయపు పన్ను చట్టం 1961 నందలి రెండవ షెడ్యూలు 2వ నియమము ప్రకారం
R.P.No.1136 of 2019 in OA No.889 of 2018
ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, ఆంధ్ర లయోలా బ్రాంచ్, విజయవాడ
వర్సెస్
శ్రీ పువ్వాడ సతీష్ & ఇతరులు

దిగువ వారికి
(సిడిఆర్-1) శ్రీ పువ్వాడ సతీష్, ప్రొప్రయిటర్ మెస్సర్స్ టైల్ సిటీ, డి.నెం.54-19-57/ఇ, ఫ్లాట్ నెం.101, శ్రీ నిలయ అపార్ట్‌మెంట్, జయప్రకాష్ నగర్, విజయవాడ-520008
(సిడిఆర్-2) శ్రీ మేడ వెంకట రాజేంద్ర ప్రసాద్, తండ్రి. సత్యనారాయణ, డి.నెం.60-6-3, మొదటి అంతస్తు, కార్తికేయ రెసిడెన్సీ, 3వ లేన్, సిద్ధార్థ నగర్, పిన్నమనేని పోలిక్లినిక్ రోడ్డు, విజయవాడ-520010.

జారీ చేయబడిన రికవరీ సర్టిఫికేట్ దృష్ట్యా గౌరవనీయ ప్రెసిడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం ద్వారా **OA/889/2018** ఆమోదించబడింది. మొత్తం **రూ.65,55,788/- (అక్షరాల అరవై ఐదు లక్షల యాభై ఐదు వేల ఏడు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే)** భవిష్య వడ్డీతో పాటుగా నెలవారీ @ 13.45 % వడ్డీతో పాటు పైన పేర్కొన్న మొత్తంపై **తేది.10.08.2018** నుండి రియలైజ్ అయ్యే వరకు / చెల్లింపు తేదీ వరకు చెల్లించాల్సి ఉంటుంది. (ఉమ్మడిగా మరియు అనేకంగా / పూర్తిగా / పరిమితంగా)

2. మీరు ఈ నోటీసు అందుకున్న తేది నుండి 15 రోజుల లోపు మొత్తం చెల్లించవలసి ఉంటుంది. లేని యెడల "బ్యాంకు మరియు ఆర్థిక సంస్థల" చట్టం ప్రకారం ఋణాల రికవరీలోని 1993 నియమము ప్రకారం వసూలు చేయబడుతుందని ఆదేశించడమైనది.
3. దీని ప్రకారము మీరు కలిగియున్న ఆస్తుల మొత్తం వివరాలను అఫిడవిట్‌లో ప్రకటించాలని ఆదేశించడమైనది.
4. పై ఆదేశానుసారం, **తేది.14.11.2023 ఉదయం గం.10.30 ని.లకు** తదుపరి చర్యలు నిమిత్తం ఆదేశించిన అధికారి వారి ముందు హాజరవ్వాలని ఆదేశించడమైనది.
5. పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు నిబంధనల ప్రకారం ఈ క్రింది విధంగా చెల్లించవలసి ఉంటుంది.
ఎ) ప్రొసీడింగ్ ప్రకారం జారీ చేయబడిన నోటీసు తేది తరువాత నుండి అయ్యే ఖర్చులు గాని, విధించబడే వడ్డీలు గానిన అదనంగా వసూలు చేయబడుతుంది.
బి) ఈ నోటీసు తయారీ, వారంట్ పంపుట (విడుదల) మరియు ఇతర సేవా ప్రక్రియలకు అయ్యే ఖర్చులు, ఛార్జీలు మీ వద్ద నుండి వసూలు చేయబడునని అని మీకు తెలియపరచడమైనది.

(నా స్వహస్తములతో మరియు ఈ ట్రిబ్యునల్ యొక్క ముద్రతో తేది.27.09.2023 న ఇవ్వబడినది)
(బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె.బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్

Home First Finance Company India Limited,
CIN:L65990MH2010PLC240703, Website: homefirstindia.com
Phone No.: 180030008425 Email ID: loanfirst@homefirstindia.com
homefirst We'll take you home

అనుబంధం-IV-ఎ [రూల్ 8(6)కు నిబంధన చూచుట]
స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల యొక్క అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు. సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా కాలమ్ (II) ప్రకారం దిగువ వివరించిన స్థిరాస్తులు కాలమ్ (III) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/చార్జ్ చేసినవి, దిగువ ఇచ్చిన వివరాలు గల బకాయిలు ప్లస్ వడ్డీ తెలిసిన మేరకు మరియు బకాయిలు తిరిగిచెల్లించుటలో విఫలమైనందున హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకోబడి, సదరు ఆస్తి/లు విక్రయం ద్వారా తెలిసిన మేరకు బకాయిలు ప్రతిపాదిస్తూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద అధికారాం అధ్యాయనం చేస్తూ దిగువసంతకందారుడు "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతి మీద" మరియు "ఏది ఏమైనా ఆ విధంగా" దిగువ వివరించిన విధంగా విక్రయించబడును. హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్‌కు బకాయిలు కాలమ్ (I) ప్రకారం రుణగ్రహీత(లు) మరియు సహా-రుణగ్రహీత(లు) బకాయిలు తిరిగిరాబట్టుకొనుటకు "ఆన్ లైన్"గా వేలం నిర్వహించడును.

క్ర. సం	రుణగ్రహీత(లు) మరియు సహా-రుణగ్రహీత(లు) పేరు	ఆస్తి చిరునామా	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు మొత్తం	స్వాధీనత తేది	మార్కెట్ విలువ	బయానా మొత్తం	వేలం తేది మరియు సమయం	బయానా & డాక్యుమెంట్ దాఖలకు చివరి తేది & సమయం	అధీకృత అధికారి నంబర్
1.	**జయవరపు గోపి కృష్ణా, జయవరపు మాధవి**	ఫ్లాట్ నం.102, ఆర్ఎస్ నం.559/1, ప్లాట్ నం.35, ప్లాట్ నం.26, గొల్లపూడి గ్రామం, గొల్లపూడి గ్రామ పంచాయతీ ఏరియా, విజయవాడ రూరల్ మండలం, ఇబ్రహీంపట్నం, సబ్ రిజిస్ట్రీ, ఎల్లక, కృష్ణా జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520012	06-05-2023	19,44,082	09-10-2023	23,50,000	2,35,000	13-11-2023 (11am-2pm)	11-11-2023 (upto 5 pm)	9491222189

ఇ-వేలం సర్వీసు ప్రొవైడర్	ఇ-వేలం వెబ్‌సైట్/వివరాలకు, ఇతర నియమాలు & షరతులు	ఎ/సి నం: బయానా/ఇతర మొత్తం డిపాజిట్ కొరకు	శాఖ ఐఎఫ్ఎస్‌సి కోడ్	లబ్ధిదారుని పేరు
కంపెనీ పేరు: ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్-ఆక్షన్ టైగర్ హెల్ప్ లైన్ నం: 079-35022160/149/182 సంప్రదించాల్సిన వ్యక్తి: రామ్‌శర్మ- 8000023297, E-mail id:ramprasad@auctiontiger.net and Support@auctiontiger.net	http://www.homefirstindia.com https://homefirst.auctiontiger.net	912020036268117- హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ - యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, ఎంఐడిసి, అంధేరి ఈస్ట్.	UTIB0000395	అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

బిడ్ పెంపుదల మొత్తం - రూ.10,000/-. వెబ్ పోర్టల్ (https://homefirst.auctiontiger.net) వద్ద ఏర్పాటు చేసిన ఇ-వేలం ప్లాట్‌ఫారమ్ ద్వారా దిగువసంతకందారుని ద్వారా విక్రయం జరుగుతుంది. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారమ్, డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం విక్రయానికి సంబంధించిన సాధారణ నిబంధనలు & షరతులు కలిగిన ఇ-వేలం టెండర్ డాక్యుమెంట్ పోర్టల్ సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. అధీకృత అధికారి యొక్క ఉత్తమ జ్ఞానం మరియు సమాచారం మేరకు, ఆస్తులపై ఎటువంటి భారం లేదు. ఏది ఏమైనప్పటికీ, వేలం వేయబడిన ఆస్తి/హక్కులు మరియు ఆస్తిని ప్రభావితం చేసే క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలు/ప్రభావానికి సంబంధించిన భారాలు, వారి బిడ్‌ను సమర్పించే ముందు తమ స్వంత స్వతంత్ర విచారణలను ఉద్దేశించిన బిడ్డర్లు చేయాలి. ఇ-వేలం ప్రకటన ఏర్పరచబడదు మరియు హోమ్ ఫస్ట్ యొక్క ఏదైనా నిబద్ధత లేదా ఏదైనా ప్రాతినిధ్యంగా పరిగణించబడదు. హోమ్ ఫస్ట్‌కు తెలిసినా లేదా తెలియకపోయినా ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో ఉన్న అన్ని భారాలతో ఆస్తి విక్రయించబడుతోంది. అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటర్ ఏదైనా థర్డ్-పార్టీ క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలకు ఏ విధంగానూ బాధ్యత వహించరు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సూచించిన నియమాలు/షరతులకు లోబడి విక్రయం జరుగును.

SARFAESI చట్టం, 2002 క్రింద చట్టబద్ధమైన 30 రోజుల విక్రయ నోటీసు

రుణగ్రహీత/హామీదారులు డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని ఇ-వేలం తేదీకి ముందు నవీనమైన వడ్డీ మరియు అనుబంధ ఖర్చులతో పాటు చెల్లించాలని దీని ద్వారా తెలియజేయబడతారు, లేని పక్షంలో ఆస్తి వేలం వేయబడుతుంది/విక్రయం చేయబడుతుంది మరియు బకాయిలు ఏదైనా ఉంటే, వడ్డీ మరియు ఖర్చుతో తిరిగి పొందవచ్చు.

తేది: 13-10-2023 స్థలం: విజయవాడ — **అధీకృత అధికారి ద్వారా సంతకం, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్**

TATA
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదు కార్యాలయం చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సుల బిజినెస్ పార్క్, గనపత్‌రావు కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబాయి-400013
శాఖ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డో.నం: 54-15-4సి/1, 5వ అంతస్తు, అర్‌కె గల్లెరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీసు రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ భవనం, విజయవాడ-520008

స్థిరాస్తి అమ్మకం కొరకు నోటీసు
(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1) క్రింద)
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) నిబంధనలను చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం నోటీసు.

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్ఎఫ్ఎల్)కి తనఖాగా ఉంచబడిన స్థిరాస్తిని క్రింద వివరించిన స్థిరాస్తిని గురించి సాధారణ ప్రజలుకు మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత లేదా వారి చట్టపరమైన వారుసులు/ప్రతినిధులు (రుణగ్రహీతలు)లకు దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది. టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి తీసుకున్న స్వాధీనం చేసుకున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలు బకాయిలను రికవరీ చేయడానికి 30.10.2023న "ఎక్కడ ఉందో అలాగే ఉంది" మరియు "ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది" ఆధారంగా విక్రయించబడతాయి. రిజర్వ్ ధర మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ దిగువన పేర్కొనబడ్డాయి. ఏదైనా వాయిదా/విక్రయాలు నిలిపివేయబడినప్పుడు, పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్/ఆస్తి దీని ద్వారా విక్రయించబడుతుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ఇ -వేలం 30.10.2023న మ. 2గం.లకు . ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎండి యొక్క డిమాండ్ డ్రాఫ్ట్‌ను కలిగి ఉన్న సీల్డ్ ఎన్వలప్‌ను టిసిహెచ్ఎఫ్ఎల్ ఆధీకృత అధికారికి బ్రాంచ్ అడ్రసు: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్, డోర్ నెం. 54.15.4సి/1, 5వ అంతస్తు, ఆర్.కె. గల్లెరియా శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్డు, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద 28.10.2023, సా.5గం.ల లోపు సమర్పించాలి.
క్రింద వివరించిన క్లుప్త వివరాల ప్రకారం సురక్షి ఆస్తి/ స్థిరాస్తి విక్రయం "పరిస్థితి ఉన్న చోటనే" ఉంటుంది.

క్ర. సం	లోన్ ఎకౌంట్ నెం. మరియు శాఖ	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) చట్టపరమైన వారసులు/ న్యాయ ప్రతినిధి/ తనఖాదారు(లు) పేర్లు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వ్ మొత్తం	బయానా మొత్తం	స్వాధీనత విధానం
2.	TCHHL08 03000100 087395	దుర్గా ప్రసాద్ అంబటి, శ్రీమతి. శివమాధురి అంబటి	రూ. 9,53,318/- (తొమ్మిది లక్షల యాభై మూడు వేల మూడు వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే) మరియు 15.11.2022	Rs. 6,25,000/- (ఆరు లక్షల ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)	Rs. 62,500/- (అరవై రెండు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)	భౌతికం

స్థిరాస్తి యొక్క వివరణ: ఎస్ఆర్ఓ అమరావతి, పెదకురపాడు మండలం, బలుసుపాడు గ్రామంలో ఉన్న ఆర్.ఎస్.నం.144బి/2(పి) యొక్క మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ శ్రీ.అంబటి దుర్గా ప్రసాద్ పేరు మీద ఉన్న వైడ్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.3411/2018 ఎల్‌పి నం.23/2018/జిఎన్‌టి, సిఆర్‌డిఎ-12027(35)/12/2018, ప్లాట్ నం.18 విస్తీర్ణం 173-33 చ.గ.లు. మరియు క్రింది విధమైన హద్దులు : సరిహద్దులు : తూర్పు: 40 అ.లు. వెడల్పు రోడ్డు 30 అ.లు., దక్షిణం: 40 అ.లు. వెడల్పు రోడ్డు 52 అ.లు., పడమర: ప్లాట్ నం.09 స్థలం 30 అ.లు., ఉత్తరం: ప్లాట్ నం.17 స్థలం 52-1 అ.లు. ఈ సరిహద్దుల మధ్య ఖాళీ భూమి విస్తీర్ణం 173-33 చ.గ.లు. లేదా 144-90288 చ.మీ.లు.

4.	10124413	శ్రీ.ఎస్. కోటేశ్వరరావు, శ్రీమతి. ఎస్.పుష్పలత	రూ.20,72,293/- (ఇరవై లక్షల డెభై రెండు వేల రెండు వందల తొంభై మూడు రూపాయలు మాత్రమే) మరియు 12.10.2022	Rs. 20,90,000/- (ఇరవై లక్షల తొంభై వేల రూపాయలు మాత్రమే)	Rs. 2,09,000/- (రెండు లక్షల తొమ్మిది వేల రూపాయలు మాత్రమే)	భౌతికం

స్థిరాస్తి వివరణ : కృష్ణాజిల్లా, ఎస్ఆర్ఓ జగ్గయ్యపేట పరిమితులలోని వాత్సవాయి, భీమవరం గ్రామం మరియు గ్రామ పంచాయతీ లో శ్రీ.శంకబత్తుల కోటేశ్వరరావు పేరు మీద ఉన్న వైడ్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.12939/2017 ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఆర్.ఎస్.నం.327/1బి, 2,3, 328/1(పి), 2ఎ1, 2ఎ2, 2బి మరియు 330/2ఎ (పి) మరియు 327/2 లో విస్తీర్ణం 516 చ.గ.లు. ఎసి. 2.00 సెంట్లు., ప్లాట్ నం.115 డి.టి.సి.పి. లే అవుట్ నం.3217/138/2015/ఆర్3 ఆమోదం ప్రకారం తేది : 02.04.2015న రిఫరెన్స్ ఆర్.సి.నం.సిఎఫ్‌జి5-10/2013 క్రింద టిఎల్‌పి నం.141/2015/ఆర్, హద్దులు : తూర్పు: 33-0 అ.లు. వెడల్పు రోడ్డు 99-0 అ.లు., పడమర: ప్లాట్ నం.లు.138, 137, 136లో ఆస్తి 99-0 అ.లు., ఉత్తరం : ప్లాట్ నం.128లో ఆస్తి 47-0 అ.లు., దక్షిణం : ప్లాట్ నం.124లో ఆస్తి 47-0 అ.లు.

5.	10134363	శ్రీమతి. నల్లని చక్రవర్తులు సౌజన్య, శ్రీ.రాజమణికంఠ కె.	రూ.25,99,363/- (ఇరవై ఐదు లక్షల తొంభై తొమ్మిది వేల మూడు వందల అరవై మూడు రూపాయలు మాత్రమే) మరియు 14.04.2023	Rs. 20,00,000/- (ఇరవై లక్షల రూపాయలు మాత్రమే)	Rs. 2,00,000/- (రెండు లక్షల రూపాయలు మాత్రమే)	భౌతికం

స్థిరాస్తి వివరణ : షెడ్యూల్-ఎ : కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం ఉపజిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి గ్రామ పంచాయతీ ఆర్.ఎస్.నం.119/2, ప్లాట్ నం.4 సైట్ కొలిచే 246.8 చ.గ.లు. ఉన్న హద్దులు : తూర్పు: 33' అ.లు. వెడల్పు రోడ్డు-40.4 అ.లు., దక్షిణం: రామకృష్ణ నగర్-55.0 అ.లు., పడమర: ఎమ్.వి.రమణకు చెందిన ప్లాట్ నం.3-40.4 అ.లు., ఉత్తరం: జిఆర్ సుబ్రమణ్యంకు చెందిన ప్లాట్ నం.5-55.0 అ.లు. ఈ సరిహద్దుల మధ్య పేర్కొనబడని ఉమ్మడి వాటా పరిధిలో 49.2 చ.గ.లు. లేదా 41.1 చ.మీ.లు. మొత్తం నుండి బయట కొలిచే 246.8 చ.గ.లు. లేదా 206.35 చ.మీ.లు. షెడ్యూల్-బి : పైన పేర్కొన్న మొత్తం షెడ్యూల్-ఎ ఆస్తి "బాలాజీ టవర్స్" పేరు మరియు శైలిలో నిర్మించబడిన అపార్టుమెంట్లలోని రెండవ అంతస్తులో ఆ ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-1 ఉన్న హద్దులు : తూర్పు: ఈ ఫ్లాట్ మరియు ఎస్ఎఫ్-2 మధ్య ఉమ్మడి గోడ, దక్షిణం: ఓపెన్ టు స్కై మరియు కామన్ కారిడార్, పడమర: బాల్కనీ, ఓపెన్ టు స్కై, ఉత్తరం: కామన్ కారిడార్, మెట్లు. పై సరిహద్దుల ఎస్ఎఫ్-1 మధ్య కొలిచే 875 చ.అ.లు.ప్లింత్ ఏరియా, 150 చ.అ.లు. కామన్ ఏరియాలు, 20 చ.అ.లు. పార్కింగ్, తో అన్నీ సౌకర్యాలు, ఫిక్చర్లు, ఫిట్టింగులతో కలిపి సాధారణ సౌకర్యాలలో ఉమ్మడి హక్కులు అనగా మెట్లకేస్ తో కలిపి అన్నీ సౌలభ్య హక్కులు.

6.	10421835	శ్రీ.వరద కోటేశ్వరరావు, శ్రీమతి. వరద లోక కళ్యాణి	రూ.9,83,782/- (తొమ్మిది లక్షల ఎనభై మూడు వేల ఏడు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే) మరియు 15.11.2022	Rs. 7,56,000/- (ఏడు లక్షల యాభై ఆరు వేల రూపాయలు మాత్రమే)	Rs. 75,600/- (డెభై ఐదు వేల ఆరు వందల రూపాయలు మాత్రమే)	భౌతికం

స్థిరాస్తి వివరణ : కృష్ణాజిల్లా, ఎస్ఆర్ఓ జగ్గయ్యపేట, జగ్గయ్యపేట మండలం, షేర్ ఎమ్‌డి పేట, రవికంపాడు శివారు లో శ్రీ.వరద కోటేశ్వరరావు పేరు మీద ఉన్న వైడ్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.5689/2018 మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ సర్వే నం.56లో సైట్ విస్తీర్ణం ఎసి. 11.50 సెంట్లు. "సిద్దార్థ టౌన్‌షిప్" ఎల్.పి.నం.49/2016/విజెడ్‌ఎ, ప్లాట్ నం.31 మరియు క్రింది విధమైన హద్దులు : సరిహద్దులు : తూర్పు: 40 అ.లు. వెడల్పు రోడ్డు-36 అ.లు., దక్షిణం: ప్లాట్ నం.30 లో స్థలం-50 అ.లు., పడమర: ప్లాట్ నం.55లో స్థలం-36 అ.లు., ఉత్తరం: ప్లాట్ నం.32లో స్థలం-50 అ.లు. ఈ సరిహద్దుల ఓపెన్ ప్లాట్ పరిధిలో 200 చ.గ.లు.

7.	10556840	శ్రీ.బండి శ్రీనివాస్, శ్రీమతి. బండి సాయిలక్ష్మి	రూ.9,41,379/- (తొమ్మిది లక్షల నలభై ఒక వేల మూడు వందల డెభై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు 12.12.2022	Rs. 5,40,000/- (ఐదు లక్షల నలభై వేల రూపాయలు మాత్రమే)	Rs. 54,000/- (యాభై నాలుగు వేల రూపాయలు మాత్రమే)	భౌతికం

స్థిరాస్తి వివరణ : నందిగామ ఎస్ఆర్ఓ, చందర్లపాడు మండలం, ముప్పల గ్రామ పంచాయతీ ఏరియా, ముప్పల గ్రామం లో శ్రీ.బండి శ్రీనివాస్ పేరు మీద ఉన్న వైడ్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.1991/2019 మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ప్లాట్ నం.27 విస్తీర్ణం 150 చ.గ.లు. ఆర్‌సి.నం.225/4, 225/5, ఎపిసిఆర్‌డిఎ ఎల్.పి.నం.28/2016, మరియు క్రింది విధమైన హద్దులు : సరిహద్దులు : తూర్పు: 40-00 అ.లు. వెడల్పు రోడ్డు 30-0 అ.లు., దక్షిణం: ప్లాట్ నం.26 సరిహద్దు 45-0 అ.లు., పడమర: ఇతరుల స్థలం 30-0 అ.లు., ఉత్తరం: ప్లాట్ నం.28 సరిహద్దు 45-0 అ.లు. ఈ సరిహద్దుల మధ్య ఓపెన్ స్థలం విస్తీర్ణం 150-0 చ.గ.లు. లేదా 125-419 చ.మీ.లు. తో అన్నీ సౌలభ్య హక్కులు.

8.	10514991 & 10687761	శ్రీ.పడాల గోపి, శ్రీమతి. పడాల అనురాధ, వర్ధన కిరణా	ఒప్పందం నం.10687761 క్రింద మీరు చెల్లించవల్సిన మరియు బకాయి రూ.2,06,518/- (రెండు లక్షల ఆరు వేల ఐదు వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే) ఒప్పందం నం.10514991 క్రింద మీరు చెల్లించవల్సిన మరియు బకాయి రూ.13,95,487/- (పదమూడు లక్షల తొంభై ఐదు వేల నాలుగు వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే) మొత్తం రూ.16,02,005/- (పదహారు లక్షల రెండు వేల ఐదు రూపాయలు మాత్రమే) మరియు 31.01.2022	Rs.12,37,500/- (పన్నెండు లక్షల ముప్పై ఏడు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)	Rs. 1,23,750/- (ఒక లక్షా ఇరవై మూడు ఏడు వందల యాభై రూపాయలు మాత్రమే)	భౌతికం

న్యూఢిల్లీ: తన 26 వారాల గర్భాన్ని వైద్యపరంగా విచ్ఛిత్తి చేసుకునేందుకు అనుమతినివ్వాలంటూ ఓ మహిళ చేసిన అభ్యర్థనపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. కోర్టు ఉత్తర్వుల ద్వారా బిడ్డను చంపేందుకు పిటిషనర్ అనుమతి కోరుతున్నారా.. అని సిజెఐ ప్రశ్నించారు. బతికే అవకాశాలు ఎక్కువగా ఉన్న పిండాన్ని తాము చంపలేమని వ్యాఖ్యానించారు. తన గర్భవిచ్ఛిత్తికి అనుమతించాలని కోరుతూ ఇద్దరు పిల్లలున్న ఒక 27 ఏళ్ల వివాహిత ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గత ప్రసవాల తర్వాత నుంచి తాను కుంగుబాటుతో ఇబ్బంది పడుతున్నానని.. మానసికంగా, ఆర్థికంగా తాను మూడో బిడ్డను కని పెంచే పరిస్థితుల్లో లేనని ఆమె న్యాయస్థానానికి వివరించారు. ఈ పిటిషన్‌పై తొలుత విచారణ జరిపిన ద్విసభ్య ధర్మాసనం.. వైద్య పరంగా గర్భవిచ్ఛిత్తి చేసుకునేందుకు అక్టోబరు 9న ఆమెకు అనుమతినిచ్చింది. అయితే, ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేంద్రం పిటిషన్ దాఖలు చేసింది. పిండం బతికే అవకాశాలు ఉన్నాయని ఎయిమ్స్ వైద్యులు తాజాగా ఇచ్చిన నివేదికను ప్రస్తావించింది. దీంతో ఈ పిటిషన్ ప్రధాన న్యాయమూర్తి (పిజెఐ) జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ముందుకు చేరింది. ఈ క్రమంలోనే గర్భవిచ్ఛిత్తి ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేసిన సిజెఐ అధ్యక్షతన ధర్మాసనం.. దీనిపై గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సిజెఐ కీలక వ్యాఖ్యలు చేశారు. "తల్లి హక్కుతో పాటు గర్భస్థ శిశువు హక్కుల మధ్య సమతౌల్యం పాటించాల్సిన అవసరం ఉంది. ఆ పిండం సజీవంగా ఉంది. బతికే అవకాశాలున్నాయి. ఇప్పుడు ఆ పిండం గుండె చప్పుడును ఆపమని మేమే ఎయిమ్స్ వైద్యులతో చెప్పాలని మీరు కోరుకుంటున్నారా? ఆ బిడ్డను మేం చంపలేం" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

"ఈ పిండాన్ని మోస్తూ 26 వారాలుగా ఎదురుచూశారు. ఇంకొన్ని వారాలు మోయలేరా? అప్పుడైతే ఆరోగ్యకరమైన శిశువు జన్మించే అవకాశం ఉంటుంది" అని కోర్టు అభిప్రాయపడింది. మరికొన్ని వారాలు బిడ్డను మోసే బాధ్యత గురించి ఆ మహిళతో మాట్లాడాలని కేంద్రం, పిటిషనర్ తరపు న్యాయవాదులకు సూచించింది. అనంతరం తదుపరి విచారణను శుక్రవారం ఉదయానికి వాయిదా వేసింది.

'మార్షల్ లా' రోజులు గుర్తుకొస్తున్నాయి

- స్వతంత్ర మీడియాపై ఆగని కక్షసాధింపు

న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థ తదితరులను అరెస్టు చేస్తున్న పోలీసులు (ఫైల్)

న్యూఢిల్లీ : న్యూస్‌క్లిక్ పోర్టల్ పైన, అందులో పనిచేస్తున్న, గతంలో పనిచేసిన సిబ్బంది, ఉద్యోగుల నివాసాల పైన జరిగిన దాడులు ప్రపంచాన్ని నివ్వెరపరిచాయి. దేశవ్యాప్తంగా యాభై మంది పాత్రికేయులు సహ సుమారు ఎనభై మంది వ్యక్తుల నివాసాలపై జరిగిన దాడులను బహుశా స్వతంత్ర భారతదేశంలో ఓ మీడియా సంస్థపై జరిగిన అతి పెద్ద దాడిగా చెప్పవచ్చు. పాత్రికేయులపై క్రూరమైన ఉపా చట్టం కింద కేసులు నమోదు చేయడమంటే స్వతంత్ర జర్నలిజాన్ని ఉగ్రవాదంతో ముడిపెట్టడమే అవుతుంది. రెండు రోజుల పాటు న్యూస్‌క్లిక్ పోర్టల్ కార్యాలయాన్ని మూసివేయడంతో దాని రోజువారీ కార్యకలాపాలన్నీ నిలిచిపోయాయి. ఈ వ్యవహారాన్ని చూస్తుంటే జలియన్ వాలాబాగ్ ఊచకోత తర్వాత పంజాబ్‌లో మార్షల్ లా విధించి అనేక వార్తా పత్రికల సంపాదకులను అరెస్ట్ చేసి విచారించిన ఉదంతం గుర్తుకు వస్తోంది.

వాస్తవానికి 2021 నుండీ న్యూస్‌క్లిక్‌తో సంబంధమున్న అనేక మందిపై ఈడీ దాడులు చేస్తూనే ఉంది. పోర్టల్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థ నివాసంపై కూడా వారం రోజులు దాడులు చేశారు. ఈ వ్యవహారంలో పోలీసులు ఇంకా ఛార్జిషీటు దాఖలు చేయలేదు. పుర్కాయస్థ, ఇతరులపై బలవంతపు చర్యలు తీసుకోకుండా ఢిల్లీ హైకోర్టు వారికి రక్షణ కల్పించడం ఊరట కలిగించే విషయం.

1919లో జలియన్ వాలాబాగ్‌లో జరిగిన ఊచకోత ఘటన తర్వాత పంజాబ్‌లో మార్షల్ లా (యుద్ధ చట్టం) విధించారు. అప్పుడు ట్రిబ్యూన్ పత్రిక ట్రస్టీగా వ్యవహరించిన ఓ న్యాయవాదిని వారంట్ లేకుండానే అరెస్ట్ చేశారు. ఏ ఆరోపణపై అరెస్టు చేస్తున్నదీ చెప్పలేదు. ఇప్పుడు పుర్కాయస్థ, అమిత్ చక్రవరిని కూడా వారంట్ చూపకుండానే అరెస్ట్ చేశారు. పోలీస్ కస్టడీకి (ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీ) ఎందుకు పంపింది కూడా తెలియజేయలేదు. కనీసం ఎఫ్‌ఐఆర్ కాపీ సైతం ఇవ్వలేదు. కోర్టును ఆశ్రయించిన తర్వాతే వారికి ఆ కాపీ అందింది.

1919 నుండీ అదే కథ

దేశానికి ద్రోహం తలపెట్టే రాతలు రాస్తున్నారంటూ 1919లో ట్రిబ్యూన్ సంపాదకుడు కాళీనాథ్ రాయ్‌ని అరెస్ట్ చేసి, విచారించి, శిక్ష విధించారు. ఆయన రాతల్లో అలాంటిదేమీ కన్పించలేదు. అప్పుడే ప్రారంభించిన ప్రతాప్ అనే పత్రిక సంపాదకుడిపై కూడా ఇలాంటి క్రూరమైన చర్యలే తీసుకున్నారు. మార్షల్ లా కాలంలో స్వతంత్ర జర్నలిజం మనుగడకే చోటు లేకుండా పోయింది. ట్రిబ్యూన్, పంజాబీ, ప్రతాప్ పత్రికలు విధిలేని పరిస్థితుల్లో ప్రచురణలు నిలిపివేశాయి. గతంలో కూడా దైనిక్ భాస్కర్ వంటి పత్రికలు, ది వైర్, న్యూస్‌లాండ్రీ, కారవాన్ వంటి వార్తా సంస్థలు పోలీసు చర్యకు గురయ్యాయి. నిబంధనలు, విలువలకు కట్టుబడి కార్యకలాపాలు సాగించినప్పటికీ వాటిపై తీవ్రమైన కక్షపూరిత చర్యలు ఆగలేదు.

"ఇప్పుడు దేశంలో ఎమర్జెన్సీ లేదు. మార్షల్ లా కూడా అమలులో లేదు. అయినప్పటికీ స్వతంత్ర మీడియాపై యథేచ్ఛగా దాడులు జరుగుతున్నాయి. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లి లాంటిదనే నానుడి అపహాస్యం పాలవుతోంది" అని మాజీ రాష్ట్రపతి కెఆర్ నారాయణన్ ఎస్‌ఓడిగా పనిచేసిన ఎన్ఎన్. సాహూ చేసిన ఈ వ్యాఖ్యలు ఈ దేశవర్తమానానికి అద్దం పడుతున్నాయి.

తమిళనాడుకు నీటి విడుదల కొనసాగించండి

- కర్ణాటకకు కావేరి కమిటీ ఆదేశం

న్యూఢిల్లీ : తమిళనాడుకు ఈ నెల 16 నుండి 31వ తేదీ వరకూ ప్రతి రోజూ మూడు వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని కావేరీ జల నియంత్రణ కమిటీ కర్ణాటకను ఆదేశించింది. అయితే దీనిపై అప్పీలుకు వెళతామని, రైతుల ప్రయోజనాలు కాపాడతామని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ తెలిపారు. అక్టోబర్ 15వ తేదీ వరకూ రోజుకు మూడు వేల క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేయాలని గత నెలలో కర్ణాటకను కమిటీ ఆదేశించింది. రోజుకు 12 వేల క్యూసెక్కుల నీటిని అందించాలంటూ తమిళనాడు చేసిన అభ్యర్థనను తోసిపుచ్చింది. ఈ నెల 10వ తేదీ వరకూ తమ రిజర్వాయర్లలోకి నీటి ప్రవాహం తక్కువగా ఉంటుందని కమిటీకి కర్ణాటక తెలియజేసింది. పరిస్థితి తీవ్రతను గుర్తించిన తమిళనాడు రాబోయే పదిహేను రోజులు 16 వేల క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేయాలని కర్ణాటకను కోరింది. కావేరీ జలాల పంపిణీపై ఒకప్పటి మద్రాస్ ప్రెసిడెన్సీ, మైసూర్ రాష్ట్రాల మధ్య 1892, 1924 సంవత్సరాల్లో ఒప్పందాలు కుదిరాయి. అప్పటి నుంచీ కర్ణాటక, తమిళనాడు మధ్య వివాదం నడుస్తూనే ఉంది. దీనిపై కేంద్రం 1990లో ఏర్పాటు చేసిన ట్రిబ్యునల్ 2007లో తీర్పు ఇచ్చింది. ఈ తీర్పుపై సమీక్ష కోరుతూ రెండు రాష్ట్రాలు పిటిషన్లు దాఖలు చేశాయి. ఈ నేపథ్యంలో ట్రిబ్యునల్ తీర్పు అమలు కోసం కావేరీ జల నిర్వహణ సంస్థను ఏర్పాటు చేయాలని 2018 ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు కేంద్రానికి సూచించింది.

ట్రాక్ నిర్వహణ అధ్వానం

- బీహార్ రైలు ప్రమాదానికి కారణమిదే
- ప్రాథమిక విచారణ నివేదిక

పాట్నా : బుధవారం రాత్రి బీహార్‌లో జరిగిన రైలు ప్రమాదానికి ట్రాక్ నిర్వహణ లోపమే కారణమని ప్రాథమిక విచారణ నివేదిక పేర్కొంది. రైలు డ్రైవర్‌తో సహ ఆరుగురు రైల్వే అధికారులు ఈ నివేదికపై సంతకం చేశారు. అయితే దీనిని రైల్వే అధికారులు ఖండించారు. బక్సర్ జిల్లాలో నార్త్‌ఈస్ట్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు చెందిన ఆరు కోచ్‌లు పట్టాలు తప్పిన ప్రమాదంలో నలుగురు ప్రయాణీకులు మృతి చెందగా, 50 మందికి గాయపడ్డారు. మృతుల్ని ఉషా భండారి (33), ఆమె కుమార్తె అకృతి భండారి (8), అబు జైద్ (68), నరేంద్ర (70)గా గుర్తించారు. ఢిల్లీలోని ఆనంద్ విహార్ టెర్మినల్ నుంచి బుధవారం రాత్రి 7:30 గంటలకు ఈ రైలు బయలుదేరింది. అస్సాంలోని తిన్సుకియాకు (గౌహతి) వెళ్తున్న రఘునాథ్‌పూర్ రైల్వే స్టేషన్‌కు సమీపంలో రాత్రి 9:53 గంటల సమయంలో ప్రమాదానికి గురయిన సంగతి తెలిసిందే. రైలులో మొత్తం 22 బోగీలు, ఇంజన్ పట్టాలు తప్పగా.. వీటిలో రెండు పూర్తిగా బోల్తా పడ్డాయని, మరో రెండు సగం ఒరిగాయని నివేదిక తెలిపింది. అలాగే ప్రమాదంతో రూ. 52 కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్లు నివేదిక అంచనా వేసింది. ప్రమాద సమయంలో రైలు గంటకు 128 కిలో మీటర్ల వేగంతో ప్రయాణిస్తున్నట్లు నివేదిక తెలిపింది. ప్రమాదానికి గురైన రైలులో ఉన్న 1,006 ప్రయాణీకులను గౌహతి తరలించడానికి ప్రత్యేక రైలును ఏర్పాటు చేశారు. గాయపడిన వారిలో 12 మందిని పాట్నాలోని ఎయిమ్స్‌లో చేర్చారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొరికి రూ 10 లక్షల పరిహారాన్ని రైల్వే శాఖ ప్రకటించింది. గాయపడిన వారికి రూ 50 వేల పరిహారం ప్రకటించింది.



ప్రమాదానికి గురైన రైల్వే కోచ్‌లను తొలగిస్తున్న దృశ్యం

ఈ ప్రమాదంపై బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాల ఒక్కొరికీ రూ. 4 లక్షలు, గాయపడిన వారికి రూ 50 వేల పరిహారం ప్రకటించారు. బాధితులకు తమ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

తీర్పులో కులమతాల ప్రస్తావన ఉండకూడదు : సుప్రీం

న్యూఢిల్లీ : కోర్టు తీర్పుల్లో కులమతాల ప్రస్తావనే ఉండకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఐదు సంవత్సరాల బాలికపై లైంగిక దాడి చేసిన గౌతమ్ అనే వ్యక్తికి విధించిన శిక్షను తగ్గిస్తూ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రాజస్థాన్ ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానంలో సవాలు చేసింది. దీనిని విచారించిన సందర్భంగా న్యాయమూర్తులు అభయ్ ఎస్ ఓకా, పంకజ్ మిథల్‌తో కూడిన బెంచ్ ఈ వ్యాఖ్య చేసింది. ట్రయల్ కోర్టు, రాజస్థాన్ హైకోర్టు ఇచ్చిన తీర్పుల్లో నేరస్తుడి కులాన్ని ఎందుకు ప్రస్తావించారని ధర్మాసనం ప్రశ్నించింది. ఏదైనా కేసును విచారించేటప్పుడు నిందితుడు ఏ కులానికి లేదా ఏ మతానికి చెందినవాడన్న విషయాన్ని కోర్టు పట్టించుకోదని తెలిపింది. అలాంటప్పుడు ఈ కేసులో నిందితుడి కులాన్ని ఎందుకు ప్రస్తావించారో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించింది. తీర్పు ఇచ్చిన తర్వాత టైటిల్ నుండి కులాన్ని తొలగించేలా తీర్పులో సవరణలు చేస్తామని తెలిపింది. నిందితుడికి ట్రయల్ కోర్టు జీవిత ఖైదు విధించగా దానిని హైకోర్టు 12 సంవత్సరాలకు తగ్గించింది. నిందితుడి వయసు తక్కువగా ఉండడం, పేద ఎస్సీ కులానికి చెందినవాడు కావడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంది. పైగా నిందితుడు 2014 మే నుంచి జైలులోనే ఉన్నాడన్న విషయాన్నీ గమనంలోకి తీసుకుంది. ఇలాంటి కేసుల్లో దాక్షిణ్యం చూపడానికి నిందితుడి కులం కారణం కాకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

లైంగికదాడి కేసులో
బిజెపి నేత షానవాజ్ హుస్సేన్‌కు సమన్లు

- 20న న్యాయస్థానం ముందు హాజరు కావాలని ఢిల్లీ కోర్టు ఆదేశం

న్యూఢిల్లీ : లైంగికదాడి కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బిజెపి సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి షానవాజ్ హుస్సేన్‌కు ఢిల్లీ కోర్టు సమన్లు జారీ చేసింది. ఈనెల 20న కోర్టు ముందు హాజరు కావాలని అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ వైభవ్ మెహతా ఆదేశించారు. 2018 ఏప్రిల్‌లో హుస్సేన్ తనను ఫామ్‌హౌస్‌కి తీసుకెళ్లి కూల్‌డ్రింక్‌లో మత్తుమందు కలిపి తనపై లైంగికదాడి చేశాడని బాధితురాలు ఆరోపించింది. మేజిస్ట్రేట్ ఎఫ్‌ఐఆర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించారు. ఆ తర్వాత షానావాజ్ హుస్సేన్ ఈ ఉత్తర్వును ఢిల్లీ హైకోర్టులో సవాలు చేశారు. గతేడాది ఆగస్టులో హైకోర్టు హుస్సేన్ పిటిషన్‌ను కొట్టివేసింది. ఇప్పుడు అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఎఫ్‌ఐఆర్‌ను రద్దు చేయాలని కోరుతూ పోలీసులు ఇచ్చిన నివేదికను తోసిపుచ్చారు. విచారణ సమయంలో మహిళ వాదనల విశ్వసనీయతను పరీక్షించవచ్చని చెప్పారు.

హమాస్‌ది 'టెర్రర్' చర్యే

- పాలస్తీనా సార్వభౌమత్వానికి మద్దతు ఉంటుంది
- మోడీ ప్రభుత్వ స్వల్ప సవరణ

న్యూఢిల్లీ : గాజాలో యుద్ధంలో ఇజ్రాయిల్, పాలస్తీనా మధ్య సమతూకం పాటించేలా భారత్ తన వైఖరిని సవరించుకుంది. హమాస్ దాడి టెర్రర్ కిందికే వస్తుందని, అయితే పాలస్తీనా సార్వభౌమత్వానికి అండగా వుంటామని ప్రధాని మోడీ ప్రభుత్వం గురువారం వెల్లడించింది. పాలస్తీనా విషయంలో భారత్ సాంప్రదాయ వైఖరిలో మార్పు లేదని తెలిపింది. హమాస్ దాడిని మాత్రమే ఖండించిన భారత ప్రభుత్వం పాలస్తీనీయులపై ఇజ్రాయిల్ దురాక్రమణ పూరిత దాడుల గురించి మాట్లాడడం లేదని విమర్శలు రావడంతో మోడీ ప్రభుత్వం తన వైఖరిని స్వల్పంగా సవరించుకుంది. ఈ మేరకు విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. సార్వభౌమాధికార, స్వతంత్ర, క్రియాశీల పాలస్తీనా దేశం, ఇజ్రాయిల్ పక్క పక్కన జీవించడానికి భారత్ మద్దతిస్తుందని ఆ ప్రకటన పేర్కొంది. హమాస్ దాడి తర్వాత పాలస్తీనాపై మొదటిసారిగా భారత్ తన వైఖరిని స్పష్టం చేసింది. గురువారం పత్రికా సమావేశంలో విదేశాంగ శాఖ ప్రతినిధి అరిందమ్ బగ్చి ఈ మేరకు ఒక ప్రకటన చేశారు. "పాలస్తీనా పట్ల భారత్ వైఖరి శాశ్వతమైనది, దృఢమైనది. భద్రమైన, గుర్తించబడిన సరిహద్దుల్లో జీవిస్తూ, సార్వభౌమాధికార, స్వతంత్ర, క్రియాశీల పాలస్తీనా దేశం ఏర్పాటు దిశగా ప్రత్యక్ష చర్చలను పునరుద్ధరించడానికి, ఇజ్రాయిల్ పక్కనే శాంతితో జీవించడానికి భారత్ ఎల్లప్పుడూ మద్దతిస్తుంది. " అని ఆ ప్రకటన పేర్కొంది. హమాస్‌ను తీవ్రవాద సంస్థగా భారత్ పరిగణిస్తోందా అని ప్రశ్నించగా, తీవ్రవాద సంస్థగా పరిగణించడమన్నది చట్టసంబంధమైన అంశం. దీన్ని భయానక దాడిగానే మేం పరిగణిస్తున్నామని చెప్పారు. ఉక్రెయిన్, రష్యా మధ్య ఘర్షణల నేపథ్యంలో ఉద్రిక్తతలు నివారించాల్సిందిగా భారత్ పిలుపునిచ్చింది, పాలస్తీనా విషయంలో మధ్యేమార్గ వైఖరిని అనుసరిస్తూ అత్యంత జాగ్రత్తగా ప్రకటన రూపొందించింది. గాజాలో మానవతా సంక్షోభం పట్ల ప్రశ్నించగా, మానవతా చట్టాన్ని అమలు చేయడమన్నది సార్వజనీనమైన బాధ్యత అని బగ్చి వ్యాఖ్యానించారు.

ADITYA BIRLA CAPITAL
రక్షిత పెట్టుబడి ఆర్థిక సలహా
ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: ఇండియన్ రాయన్ కాంపౌండు వెరవల్, గుజరాత్-362266.
బ్రాంచి ఆఫీసు: ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నం.40-2-5ఎ, సి.వి.ఆర్ చాంబర్, 6వ అంతస్తు, కళానికేతన్ ప్రక్కన, ఎం.జి.రోడ్, విజయవాడ-520010.
1. ఎబిహెచ్ఎఫ్ఎల్: అధీకృత అధికారి, శ్రీ రవి కుమార్ యాదవ్, సంప్రదించాల్సిన నం.7899965229, శ్రీ దినేశ్ ఆర్, సంప్రదించాల్సిన నం. 9940544482, మరియు చిరాగ్ లోఖండే, సంప్రదించాల్సి నం. 9773758208.
2. వేలం సర్వీస్ ప్రొవైడర్ (ఎఎస్‌పి): మెసర్స్ గ్లోబ్ టెక్ ఇన్ఫోసిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్-శ్రీ షామీర్ చక్రవర్తి;

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తి(ల) అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తులు ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/ సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు/చార్జ్‌చేయబడినవి, వాటిని ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/ సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారిచేత స్వాధీనంచేసుకోబడినవి, రుణగ్రహీతలు **మట్టా రాఘవేంద్ర రావు మరియు సాయి దుర్గ పాలిమర్స్ & మట్టా సక్కుభాయి మరియు మట్టా స్వర్ణలత** ల నుండి ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/ సెక్యూర్డ్ క్రెడిటర్‌కు బకాయిల రియలైజేషన్ తేదీ వరకు దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయాలతో **రూ.32,75,343.69 (రూపాయలు ముప్పై రెండు లక్షల డెబ్బై ఐదు వేల మూడు వందల నలభై మూడు మరియు అరవై తొమ్మిది మాత్రమే)**లను రికవరీచేయుట కొరకు **30.10.2023**న "ఏది ఎక్కడ ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది" ప్రాతిపదికన వేలం ద్వారా అమ్మకానికి పెట్టబడుతుంది.
రిజర్వు ధర **రూ.26,90,575/- (రూపాయలు ఇరువై ఆరు లక్షల తొంబై వేల ఐదు వందల డెబ్బై ఐదు మాత్రమే)** మరియు ధరావత్తు డిపాజిట్ (ఇఎండి) **రూ.2,69,057.46 పై.లు (రూపాయలు రెండు లక్షల అరవై తొమ్మిది వేల యాభై ఏడు మరియు నలభై ఆరు పైసలు మాత్రమే).**
ధరావత్తు డిపాజిట్‌చేయుటకు చివరి తేది **28.10.2023.** సదరు ఆస్తిని పరిశీలించు తేది **27.10.2023**న ఉ॥ **11:00**గం.ల నుండి సా॥ **04:00**గం.ల మధ్యగా నిర్ణయించబడినది.

స్థిరాస్తి వివరణ
కృష్ణా జిల్లా, సబ్ డిస్ట్రిక్ట్ పెడన మున్సిపల్ ఏరియా రెవెన్యూ గ్రామం పెడన, ఆర్.ఎస్.నం.612/1, విస్తీర్ణం 519చ.గ.లుగల ఇంటి సైటు మరియు ఉమ్మడి దారి హక్కులతో డోర్ నం.3-58-9గల ఆర్‌సిసి ఇల్లు వద్దగల ఆస్తి యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** మట్టా రాధా కృష్ణ మూర్తి ఆస్తి, **పడమర:** నిమ్మగడ్డ మస్తాన్ రావు ఆస్తి, **ఉత్తరం:** మట్టా రాఘవేంద్ర రావు ఆస్తి, **దక్షిణం:** మట్టా నాగన్న సైటు మరియు ఇల్లు.
అమ్మకం యొక్క వివరణాత్మక వివరాలు కొరకు, దయచేసి ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/ సెక్యూర్డ్ క్రెడిటర్స్ వెబ్‌సైట్ అనగా., https://homefinance.adityabirlacapital.com లో ఇవ్వబడిన లింకును పరిశీలించండి.

ప్రదేశం: విజయవాడ
తేది: 13.10.2023
సం/- అధీకృత అధికారి,
ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

అనుబంధం IV-A
(నిబంధన 8(6)కి ప్రతిబంధం చూడండి)
స్థిరాస్తి విక్రయం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1)కి ప్రతిబంధంతో కలిపి చదవవలసిన ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్ చట్టం, 2002 అమలు కింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఈ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా ప్రజానీకానికి సాధారణంగామరియు రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటార్(ల)కు ప్రత్యేకంగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కి తనఖాపెట్టిన/చార్జ్‌చేసిన, **ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (CIN: L65922DL2005PLC136029) (''సెక్యూర్డ్ క్రెడిటార్'')**, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి **భౌతిక స్వాధీనం** చేసుకున్న ఈ కిందవివరించినస్థిరాస్తిని, **రాహుల్ శశిధరన్ మరియు కుంబాలతు సుకుమారన్ శశిధరన్ నాయర్ అలియాస్ కె.ఎస్. శశిధరన్ నాయర్** నుంచి సెక్యూర్డ్ క్రెడిటార్‌కి బకాయివున్న ఉన్న లీగల్ ఖర్చులు మరియు ఇతర చార్జీలతో పాటు **08.10.2023** నుంచి రుణ ఒప్పంద నిబంధనలతో ప్రకారం వర్తించే భవిష్యత్తు వడ్డీతో కలిపి అసలు, బకాయిలను (ప్రాప్తించిన ఆలస్య చార్జీలతో సహా) మరియు **07.10.2023** వరకు అయిన వడ్డీని రుణ ఖాతా నం. **HHLVJW00230564**కింద బాకీవున్న **రూ. 32,93,504/- (ముప్పై రెండు లక్షల తొంభై మూడు వేల అయిదు వందల నాలుగు రూపాయలు మాత్రమే)** మొత్తాన్ని రికవరి చేసేందుకు **''ఎక్కడ ఉన్నది అక్కడ'', ''ఏది ఉంటే అది'' మరియు ''అక్కడ ఉన్నదేదైనా''** ప్రాతిపదికన **31.10.2023**న మధ్యాహ్నం **02** నుంచి సాయంత్రం **04** గంటల మధ్య విక్రయించబడును.
సదరు స్థిరాస్తి వేలానికిరిజర్వు ధర **రూ. 20,00,000/- (ఇరవై లక్షల రూపాయలు మాత్రమే)** మరియు ధరావతు సొమ్ము (ఇఎండి) **రూ. 2,00,000/- (రెండు లక్షల రూపాయలు మాత్రమే)** అంటే రిజర్వు ధరలో 10%కి సమానం.

స్థిరాస్తి/స్థిరాస్తుల వివరాలు
విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ సరిహద్దుల లోపల పటమటలంకలోని అశోక్ నగర్‌లో మరియు కృష్ణా జిల్లా పటమట ఎస్.ఆర్.ఒ, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల లోపల ఆర్.ఎస్. నం. 225/4, మున్సిపల్ వార్డు నం. 32/1, పాత ఎసెస్‌మెంట్ నం. 31605/82ఎ, కొత్త ఎసెస్‌మెంట్ నం. 246122 డోర్ నం. 74-24-25/2లో 'సాయి కన్య టవర్స్' పేరు మరియు స్టైల్ కింద నిర్మించిన గ్రూప్ హౌస్‌లో మొత్తం 242 చదరపు గజాలు లేదా 202.34 చదరపు మీటర్ల మేరకు నిర్మించిన 28.0 చదరపు గజాలు లేదా 23.411 చదరపు మీటర్ల అవిభక్త మరియు అనిర్దిష్టమైన ఉమ్మడి హక్కు వాటా మరియు 72 చదరపు అడుగుల కారు పార్కింగ్ ఏరియాతో పాటు 3వ అంతస్తులో గల కామన్ ఏరియాతో పాటు 911 చదరపు అడుగుల విస్తీర్ణం గల ఫ్లాట్ నం. 1.
సదరు ఫ్లాట్‌కి సరిహద్దులు ఈ కింది విధంగా ఉన్నాయి:
పశ్చిమం : కామన్ కారిడార్ | తూర్పు : ఓపెన్ టు స్కై
దక్షిణం : ఓపెన్ టు స్కై | ఉత్తరం : ఓపెన్ టు స్కై

విక్రయం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్ www.indiabullshomeloans.comలో ఇవ్వబడిన లింకును చూడండి. బిడ్డింగ్ కొరకు www.auctionfocus.inకి లాగ్ ఆన్ అవ్వండి.

తేదీ : 09.10.2023
స్థలం : విజయవాడ
ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున, అధీకృత అధికారి

అనుబంధం IV-A
(నిబంధన 8(6)కి ప్రతిబంధం చూడండి)
స్థిరాస్తి విక్రయం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1)కి ప్రతిబంధంతో కలిపి చదవవలసిన ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్ చట్టం, 2002 అమలు కింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఈ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా ప్రజానీకానికి సాధారణంగామరియు రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటార్(ల)కు ప్రత్యేకంగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కి తనఖాపెట్టిన/చార్జ్‌చేసిన, **ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్(CIN: L65922DL2005PLC136029) (''సెక్యూర్డ్ క్రెడిటార్'')**, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి **భౌతిక స్వాధీనం** చేసుకున్న ఈ కిందవివరించినస్థిరాస్తిని, **రాహుల్ శశిధరన్ మరియు కుంబాలతు సుకుమారన్ శశిధరన్ నాయర్ అలియాస్ కె.ఎస్. శశిధరన్ నాయర్** నుంచి సెక్యూర్డ్ క్రెడిటార్‌కి బకాయివున్న ఉన్న లీగల్ ఖర్చులు మరియు ఇతర చార్జీలతో పాటు **08.10.2023** నుంచి రుణ ఒప్పంద నిబంధనలతో ప్రకారం వర్తించే భవిష్యత్తు వడ్డీతో కలిపి అసలు, బకాయిలను (ప్రాప్తించిన ఆలస్య చార్జీలతో సహా) మరియు **07.10.2023** వరకు అయిన వడ్డీని రుణ ఖాతా నం. **HHLVJW00230643**కింద బాకీవున్న **రూ. 32,76,269/- (ముప్పై రెండు లక్షల డెబ్బై ఆరు వేల రెండు వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే)** మొత్తాన్ని రికవరి చేసేందుకు **''ఎక్కడ ఉన్నది అక్కడ'', ''ఏది ఉంటే అది'' మరియు ''అక్కడ ఉన్నదేదైనా''** ప్రాతిపదికన **31.10.2023**న మధ్యాహ్నం **02** నుంచి సాయంత్రం **04** గంటల మధ్య విక్రయించబడును.
సదరు స్థిరాస్తి వేలానికిరిజర్వు ధర **రూ. 21,00,000/- (ఇరవై ఒక్క లక్షల రూపాయలు మాత్రమే)** మరియు ధరావతు సొమ్ము (ఇఎండి) **రూ. 2,10,000/- (రెండు లక్షల పది వేల రూపాయలు మాత్రమే)** అంటే రిజర్వు ధరలో 10%కి సమానం.

స్థిరాస్తి/స్థిరాస్తుల వివరాలు
విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ సరిహద్దుల లోపల పటమటలంకలోని అశోక్ నగర్‌లో మరియు కృష్ణా జిల్లా పటమట ఎస్.ఆర్.ఒ, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల లోపల ఆర్.ఎస్. నం. 225/4, మున్సిపల్ వార్డు నం. 32/1, పాత ఎసెస్‌మెంట్ నం. 31605/82ఎ, కొత్త ఎసెస్‌మెంట్ నం. 246122 డోర్ నం. 74-24-25/2లో 'సాయి కన్య టవర్స్' పేరు మరియు స్టైల్ కింద నిర్మించిన గ్రూప్ హౌస్‌లో మొత్తం 242 చదరపు గజాలు లేదా 202.34 చదరపు మీటర్ల మేరకు నిర్మించిన 28.0 చదరపు గజాలు లేదా 23.411 చదరపు మీటర్ల అవిభక్త మరియు అనిర్దిష్టమైన ఉమ్మడి హక్కు వాటా మరియు 72 చదరపు అడుగుల కారు పార్కింగ్ ఏరియాతో పాటు 3వ అంతస్తులో గల కామన్ ఏరియాతో పాటు 911 చదరపు అడుగుల విస్తీర్ణం గల ఫ్లాట్ నం. 2.
సదరు ఫ్లాట్‌కి సరిహద్దులు ఈ కింది విధంగా ఉన్నాయి:
పశ్చిమం : ఓపెన్ టు స్కై | తూర్పు : కామన్ కారిడార్
దక్షిణం : ఓపెన్ టు స్కై | ఉత్తరం : ఓపెన్ టు స్కై

విక్రయం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్ www.indiabullshomeloans.comలో ఇవ్వబడిన లింకును చూడండి. బిడ్డింగ్ కొరకు www.auctionfocus.inకి లాగ్ ఆన్ అవ్వండి.

తేదీ: 09.10.2023
స్థలం: విజయవాడ
ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున, అధీకృత అధికారి

BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT BANGALORE
M.V.C. No. 4513/2023
BETWEEN: Sri Ashok Kumar .N And others ...**Petitioners**
AND: M/s. National Ins Co.Ltd., & another ...Respondents
NOTICE TO THE RESPONDENT No.2
Sri. Mellela Venkata Ramana Reddy, S/o Mallela Subbarayudu Reddy, Plot No.178/179, 1st Cross, 4th Road, Jawahar Auto Nagar, Vijayawada, Urban Vijayawada, NTR, Andrapradesh- 520 007. (Insurer of the Lorry bearing No. AP-39-V-4909).
WHEREAS the above named petitioner has filed the claim petition claiming of Rs. 02,00,00,000/- (Two Crores only) on the account for the death of 1st petitioner Wife and Mother of 2nd and 3rd Petitioners in a road traffic accident at about 09.30 AM on 04-07-2023 at SH-95, Hosakote-Malur Road, Devanagudi Cross, Bangalore Rural District. Offending by your vehicle No.AP-39-V-4909, the insurer of Respondent No.2 is hereby direct to appear before this Hon'ble Tribunal (SCCH-21) Mayo Hall, Bangalore City, in person or through the pleader on **17-11-2023** at 11.00 AM, failing which the matter will be heard to Ex-parte and case will be disposed off in accordance with law.
Given under my hand and seal of the this court on 11-10-2023.
By order of the Court, Sheristedar, Court of Small Causes Mayo Hall Unit, Bangalore
Advocate for Petitioner:
T. Manjunatha
No. 1/1, Near Shriram Hospital, K.R. Puram, Bangalore- 560 036.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్)
CIN : L65110TN2014PLC097792
IDFC FIRST Bank
రిజిస్టర్డు ఆఫీసు: కెఆర్ఎం టవర్స్, 7వ అంతస్తు, హరింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై-600031,
టెలి: +91 44 4564 4000, ఫ్యాక్స్: +91 44 4564 4022.
అధీకృత అధికారి- ఎన్. రాజేందర్,
సంప్రదించాల్సిన నం. **+91 9874702021**

అనుబంధం-4-ఎ (రూల్ 8(6) కు నియమాలను చూడండి)
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తి, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు/చార్జ్‌చేయబడినది, దానిని **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా పేరుగలది** యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనంచేసుకోబడినది. **1. మెసర్స్ శ్రీ వెంకట రమణ ఏజెన్సీస్, 2. వందవాసి వెంకట హిమలత, 3. వెంకట రమేశ్ వందవాసి, 4. వందవాసి వెంకట సుబ్రమణ్యం, 5. వందవాసి సురేఖ, 6. వెంకట సత్యవతి వందవాసి, మరియు 7. మెసర్స్ శ్రీ లక్ష్మి శ్రీనివాస ఏజెన్సీస్** నుండి **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్**కు బకాయిగా **16.12.2021** నాటికి **రూ.1,74,81,906/- పై.లు (రూ. ఒక కోటి డెబ్బై నాలుగు లక్షల ఎనభై ఒక వేల తొమ్మిది వందల ఆరు మాత్రమే)** లను రికవరీచేయుట కొరకు **31.10.2023**న **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది"** అన్న ప్రాతిపదికన విక్రయించబడుతుంది. రిజర్వు ధర **రూ.1,16,79,876/- (రూపాయలు ఒక కోటి పదహారు లక్షల డెబ్బై తొమ్మిది వేల ఎనిమిది వందల డెబ్బై ఆరు మాత్రమే)** మరియు ధరావత్తు డిపాజిట్ **రూ.11,67,987.60పై.లు (రూపాయలు పదకొండు లక్షల అరవై ఏడు వేల తొమ్మిది వందల ఎనభై ఏడు మాత్రమే)**

తాకట్టుపెట్టిన ఆస్తి వివరణ
ఆస్తి-1: కృష్ణా జిల్లా, ఈస్ట్ డి.ఆర్.ఒ. గునడాలా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, దుర్గా అగ్రహారం, నంబూరి వారి వీధి, రెవెన్యూ వార్డు నం.9, బ్లాక్ నం.13, ఎన్‌టిఎస్ నం.669/ఎ, పాత ముని వార్డు నం.25, కొత్త ముని వార్డు నం.34, పాత అసెస్మెంట్ నం.22252, కొత్త అసెస్మెంట్ నం.187111, పాత డోర్ నం.296, ప్రస్తుత డోర్ నం.30-9-25, విస్తీర్ణం 130చ.గ.లు లేదా 108.69చ.మీ.లు ఆంధ్రప్రదేశ్, దానిపై అన్ని దాని అప్పుటెనన్సెస్ అన్ని ఈజిమెంట్ హక్కులతో దానిలో ఆర్‌సిసి బిల్డింగ్ మరియు సైటు. **సరిహద్దులు: ఐటెం.1: 116చ.గ.లు లేదా 96.99చ.మీ.; తూర్పు:** ఐటెం నం.2 మరియు తమలపాకుల విజయశేఖర్ ఆస్తి, **పడమర:** నంబూరి వీధి, మున్సిపల్ రోడ్, **ఉత్తరం:** కొనిదేవ ఉమాశంకర్ ఆస్తి, **దక్షిణం:** కోసురు సుబ్రమణ్యం ఆస్తి.
ఐటెం నం.2: 14చ.గ.లు లేదా 11.70చ.మీ.: తూర్పు: తమలపాకుల విజయశేఖర్ ఆస్తి, **దక్షిణం:** తమలపాకుల విజయశేఖర్ ఆస్తి, **పడమర:** ఐటెం నం.1, **ఉత్తరం:** ఇతర ఆస్తి.
ఐటెం నం.1&2 ల యొక్క పూర్తి విస్తీర్ణం: 130.0చ.గ.లు లేదా 108.69చ.మీ.ల సైటు మరియు దానిలో ఆర్‌సిసి బిల్డింగ్.

అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& నిబంధనల కొరకు, దయచేసి ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ వెబ్‌సైట్ అనగా., www.idfcfirstbank.com లో ఇవ్వబడిన లింకును రెఫర్‌చేయండి
తేది: 13.10.2023
సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్

ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
CIN: U67100MH2007PLC174759
రిటైల్ సెంట్రల్ & రిజిష్టర్డు ఆఫీసు: ఇడెల్‌వీస్ హౌజ్, ఆఫ్ సిఎస్‌టి రోడ్డు, కలిన, ముంబయి-400098.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్& ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇవ్వబడిన కాలం లో స్పష్టంగా పేర్కొన్న వివిధ ట్రస్టీల యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యంమేరకు ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్‌కు **మెసర్స్ ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క ఆర్థిక సదుపాయాలు అసైన్డ్ చేయబడినవి. సదరు అసైన్‌మెంట్ అనుసరించి, ఇఎఆర్‌సి సెక్యూర్డ్ క్రెడిటర్‌గా దాని అధికారాలను వినియోగించుకొని మరియు అసైనర్‌కు చేరువుగా ముందుకుసాగింది. సదరు ఇఎఆర్‌సి, దీని సామర్థ్యంలో సెక్యూర్డ్ క్రెడిటర్‌గా, షార్ఫసీ యాక్ట్ యొక్క 13(4) మరియు దాని క్రింది రూల్స్ క్రింద హామీచూపిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులను స్వాధీనంచేసుకునుట జరిగింది.
ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత& హామీదారులకు 30 రోజుల ప్రకటన ఇవ్వడమేమనగా,, దిగువ వివరించిన హామీచూపిన స్థిరాస్తులు సెక్యూర్డు క్రెడిటరు పేరున తాకట్టుపెట్టబడిన వాటిని, సెక్యూర్డు క్రెడిటరు యొక్క అధీకృత అధికారి (ఏఓ) ద్వారా భౌతిక స్వాధీనంచేసుకోబడినది మరియు రుణగ్రహీత& హామీదారు నుండి ఇఎఆరుసి ద్వారా స్వీకరించబడిన ఏవేని నగదును తీసివేసి ఇఎఆరుసికు బకాయిగా ఉన్న దిగువ పేర్కొన్న మొత్తాలును వాటిపై తదుపరి వడ్డీ& ఇతర వ్యయాలు/ఖర్చులతోసహా రికవరీచేయుట కొరకు **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన విక్రయించబడుతుంది.

ఇ-వేలం కొరకు పెట్టు సెక్యూర్డు అసెటు వివరాలు

క్ర. సం.	రుణ ఖాతా నం./ విక్రేత సంస్థ పేరు	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత /హామీదారు పేరు	ట్రస్టు పేరు	బ్యాంకు& బ్రాంచి పేరు, ఖాతా నంబరు & ఐఎఫ్ఎస్‌సి కోడ్	11.10.2023 నాటికి బకాయి మొత్తాలు	రిజర్వు ధర (రూ.)	ధరావత్తు (ఇఎండి) రూ.లలో	వేలం తేది & సమయం	స్వాధీనతా విధానం
1	LVIJ0HL0000043740	1) శ్రీ సంజయ్ కుమార్ ఫకిరాబాద్ ("రుణగ్రహీత"), 2) శ్రీమతి ఫకిరాబాద్ శ్రీ లక్ష్మి ("సహ-రుణగ్రహీత"), 3) శ్రీ టి. శ్రీనివాస రావు (హామీదారు)	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 418	ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, నారిమన్ పాయింట్ 000405124803 ICIC0000004	Rs. 2,71,17,411.67	Rs. 1,70,00,000/-	Rs. 17,00,000/-	15.11.2023 at 11:00 AM	భౌతికం

తాకట్టుపెట్టిన ఆస్తి వివరణ: కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్, పటమట, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ, పటమట, దానయ్య గారి వీధి, పటమట రంగారావు బజార్ లో గల ఆర్.ఎస్.నం.114/3, మున్సిపల్ వార్డు నం.32/6, పాత అసెస్మెంట్ నం.35334/1, కొత్త అసెస్మెంట్ నం.275774, డోర్ నం.58-5-29/1, కరెంట్ సర్వీస్ నంబరు: 6512130037401 లోగల అన్ని ఈసిమెంట్ హక్కులతో ఏసిసి షెడ్ యొక్క 1000చ.అ.ల ఫ్లింత్ 2వ అంతస్తు మరియు 1500చ.అ.ల ఫ్లింత్ ఏరియాతో 1వ అంతస్తు, 1415చ.అ.ల ఫ్లింత్ ఏరియాతో ఆర్‌సిసి రూఫ్డ్ గ్రౌండ్ ఫ్లోర్‌తోపాటు 239.9చ.గ.లు లేదా 200.58చ.మీ.ల విస్తీర్ణంగల నివాసిత సైటు. **సరిహద్దులు: తూర్పు:** లిక్కి రామారావు ఆస్తి-31.66చ.అ.లు, **దక్షిణం:** యెమినేటి పద్మావతి ఆస్తి-68.9చ.అ.లు, **పడమర:** మున్సిపల్ కార్పొరేషన్ రోడ్-31.6చ.అ.లు, **ఉత్తరం:** శివపార్వతి ఆస్తి-67.11చ.అ.లు

వేలం ప్రక్రియకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం:

1	ముంబయి వద్ద చెల్లించబడునట్లు పై పేర్కొన్న ట్రస్టీ పేరున తీసిన అన్ని డిమాండ్ డ్రాఫ్టులు (డిడిలు)	
2	ధరావత్తు దాఖలుచేయుటకు చివరి తేది	వేలం తేదీకి 1 రోజు ముందుగా స్వీకరించబడును.
3	బిడ్స్ దాఖలుచేయుట కొరకు ప్రదేశం	1వ అంతస్తు, ఇడెల్‌వీస్ హౌజ్, ఆఫ్ సిఎస్‌టి రోడ్, కలిన, ముంబయి-400098
4	వేలం ప్రదేశం (వేలం కొరకు వెబ్‌సైట్)	ఇ-వేలం (https://auction.edelweissarc.in)
5	సంప్రదించాల్సిన వ్యక్తి ఫోను నంబరు	18002666540
6	ఆస్తి పరిశీలన తేది& సమయం	ముందస్తు అనుమతి ప్రకారం

అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& నిబంధనల కొరకు, దయచేసి ఇఎఆర్‌సి వెబ్‌సైట్ అనగా. **https://auction.edelweissarc.in** లో ఇవ్వబడిన లింకును రెఫర్‌చేయండి.
తేది: 12.10.2023
ప్రదేశం: ముంబయి
సం/- అధీకృత అధికారి
ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరపున
Edelweiss Asset Reconstruction

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా
అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచి, 1వ ఫ్లోర్, ప్లాట్ నెం.50, శ్రీనగర్ కాలనీ, రోడ్డు నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073.
ఫోన్ : 040-23755686/23745686
ఇ-మెయిల్ : hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్ : www.karnatakabank.com
CIN : L85110KA1924PLC001128

స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన
స్థిరాస్తులు అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు లోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన **ఇ-వేలం అమ్మకం ప్రకటన**, రుణదాతకు మార్టిగేజి చేసిన / చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్** అధీకృత అధికారిచే **నిర్మాణాత్మక స్వాధీనం** చేసుకోబడిందని, సదరు ఆస్తులను రుణదాతచే ''ఎక్కడ ఉన్నది అక్కడే'' ''ఉన్నది ఉన్నట్లే'' మరియు ''యదాతథం'' ప్రాతిపదికపై **16-11-2023 తేదీన** విక్రయించబడునని దిగువ పేర్కొనబడిన **ఋణగ్రహీతలు / హామీదారులు / సహపూచీదారుల నుండి** బకాయిపడిన మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవనీ సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రస్తుడు(లు) మరియు గ్యారంటీదారుడు(లు)లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు బ్రాంచి (ఫోన్: 0863-2222444(G), 9985202444 (BM), 9676444469 (ABM))

వ.నెం.1: ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారుల యొక్క పేర్లు & చిరునామా, సింబాలిక్ స్వాధీనత యొక్క తేదీ మరియు సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరములు: ఋణగ్రహీతలు/హామీదారులు/సహపూచీదారులు: 1) మెస్సర్స్ శ్రీ లక్ష్మీ శ్రీనివాస కాటన్ ట్రేడర్స్ తరపున యజమాని: శ్రీ పరిమి శ్రీనివాసరావు, చిరునామా: డి.నెం. 65/1, ఏటుకూరు రోడ్డు, గుంటూరు-522003, ఆంధ్రప్రదేశ్. **2) శ్రీ పరిమి శ్రీనివాసరావు, తండ్రి: పరిమి నరసయ్య, 3) శ్రీ వెంకటరావు పరిమి, తండ్రి: పరిమి నరసయ్య, 4) శ్రీ నాగేశ్వరరావు పరిమి, తండ్రి: పరిమి నరసయ్య**, అందరు నెం.2), 3) మరియు 4) నివాసం: డోర్ నెం.20-18-183, 10వ లైను, డియస్ నగర్, గుంటూరు-522003. **నిర్మాణాత్మక స్వాధీనత తేదీ:** 30.01.2020.
బకాయి మొత్తం: PSOD Loan A/c 2557000600474501 క్రింద రూ.97,83,433.20 (అక్షరాల తొంభై ఏడు లక్షల ఎనభై మూడు వేల నాలుగు వందల ముప్పైమూడు రూపాయలు మరియు ఇరవై పైసలు) + 01.01.2019 నుండి భవిష్య వడ్డీ మరియు ఖర్చులు మొ॥.
ఆస్తి యొక్క వివరము: 1) గుంటూరు సిటీ, ఏటుకూరు రోడ్డు, నల్లచెరువు దగ్గర, రామచంద్రాపుర అగ్రహారం, సిద్ధివినాయక బార్ ఎదురు రోడ్డు, డి.నెం. 56/1E నందు **శ్రీ పరిమి వెంకటరావు మరియు శ్రీ పరిమి నాగేశ్వరరావుకు చెందిన** 266 చ॥గ॥ విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** జె.సుబ్బారావుకు చెందిన ఆస్తి; **పడమర:** రోడ్డు; **ఉత్తరం:** సత్యనారాయణ రెడ్డికి చెందిన ఆస్తి; **దక్షిణం:** పరిమి వెంకటరావుకు చెందిన ఆస్తి.

రిజర్వుధర: రూ.31,00,000/- (అక్షరాల ముప్పై ఒక్క లక్షల రూపాయలు)
చెల్లించవలసిన బయానా: రూ.3,10,000/- (అక్షరాల మూడు లక్షల పది వేల రూపాయలు)

2) గుంటూరు సిటీ, బొంతపాడు రోడ్డు, వీరాంజనేయ వేబ్రిడ్జి దగ్గర, రామచంద్రాపుర అగ్రహారం, బ్లాక్ నెం.9, 10, సమీప డోర్ నెం.19-13-225, పైమాషి నెం.5, పట్టా ప్లాట్ నెం.1053, ప్లాట్ నెం.28 & 29 యొక్క ఉత్తరదిశలో **శ్రీ పరిమి నాగేశ్వరరావుకు చెందిన** 160 చ॥గ॥ విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.15; **పడమర:** రోడ్డు; **ఉత్తరం:** ప్లాట్ నెం.29 లో మిగిలిన స్థలము మరియు **దక్షిణం:** శ్రీ పి.కృష్ణయ్యకు చెందిన దక్షిణంవైపు వున్న ప్లాట్ నెం.28.

రిజర్వుధర: రూ.8,00,000/- (అక్షరాల ఎనిమిది లక్షల రూపాయలు)
చెల్లించవలసిన బయానా: రూ.80,000/- (అక్షరాల ఎనభై వేల రూపాయలు)

(సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు / సహపూచీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాల వ్యవధిని వినియోగించు కోగలరు.) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ (8) సబ్ రూల్ (6) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది) అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు **కర్ణాటక బ్యాంక్** యొక్క వెబ్‌సైట్ అనగా **www.karnatakabank.com** లో **"mortgaged assets for sale"** హెడ్ క్రింద సందర్శించండి.
ఇ-వేలము 16.11.2023 తేదీన ఉ॥ 11.00 గం॥ నుండి ఉ॥ గం॥ 11.20 ని॥ల వరకు https://bankauctions.in/ పోర్టల్ ద్వారా 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో నిర్వహించబడును. ఉద్దేశించిన బిడ్డర్ తమ పేరును **https://bankauctions.in/** నందు నమోదు చేసుకొని, యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు ఇ-వేలంపై శిక్షణను **(తాత్కాలికంగా 15.11.2023న)** ఆన్‌లైన్ ద్వారా **M/s.4closure**, 605ఎ, HMDA మైత్రీవనం, అమీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ- 500038, సంప్రదించవలసిన నెం: **040-23736405, Mobile: 8142000062/63/64/66, Email: prakash@bankauctions.in and info@bankauctions.in** నుండి పొందవచ్చును.
తేది: 10.10.2023, ప్రదేశం: హైదరాబాద్
సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

మీకోసం

కాటన్ బట్టను సోడాలో ముంచి తుప్ప పట్టిన ఇనుప వస్తువులను తుడిస్తే, తుప్ప వదులుతుంది.

జీవన సౌరభం

నిద్రలో వచ్చే కలలు ఎప్పుడూ నిజం కావు. ఏ కల కోసమైతే నిద్రను వదులుకుంటారో అదే నిజమవుతుంది.

నాకిష్టం

ఆటలంటే నాకిష్టం
బొమ్మలంటే నాకిష్టం
ఆటల కన్నా బొమ్మల కన్నా
అఆలు అంటే మరీ నాకిష్టం

అల్లరంటే నాకిష్టం
చిల్లర డబ్బులంటే నాకిష్టం
అల్లర చిల్లరకన్నా
అమ్మా నాన్నంటే మరీ నాకిష్టం

చినుకంటే నాకిష్టం
కునుకంటే నాకిష్టం
చినుకు కునుకు కన్నా
తోడబుట్టినోళ్లంటే మరీ నాకిష్టం

అక్షరాలంటే నాకిష్టం
బడంటే నాకిష్టం
అక్షరాలు బడి కన్నా
విద్య నేర్పే గురువంటే మరీ నాకిష్టం

- గాదిరాజు రంగరాజు



జతపర్చండి

పిల్లలూ, ఇక్కడ గడుల్లో కొన్ని బొమ్మలు ఇచ్చాం. ప్రశ్నార్థకం ఉన్న గడిలో ఉండాల్సిన బొమ్మలు కింది వరుసలో ఉన్నాయి. బాగా పరిశీలించి సరైన బొమ్మను జతపర్చండి చూద్దాం.

నేను గీసిన బొమ్మ

బుస్సవేని రిషిత,
7వ తరగతి,
జక్కాపూర్,
సిద్దిపేట జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

అనాథలకు అన్నీ తామై ...

మచిలీపట్టణానికి చెందిన బెరకా మినిస్ట్రీస్ అధినేత కిరణ పాల్ దంపతులకు 190 మందికిపైగా పిల్లలు ఉన్నారు. వాస్తవానికి వారంతా వారి పిల్లలు కాదు. వారి ఆధ్వర్యంలో నడుస్తున్న బెరాకా ఆశ్రమం (బాలురు, బాలికలు) పెరిగిన, పెరుగుతున్న పిల్లలు వారు. నా అనే వారు లేక వీధుల్లో తిరుగుతున్న ఎందరినో ఆదరించి.. వసతి కల్పిస్తున్నారు కిరణ్ పాల్, ఆయన భార్య నాగలక్ష్మి. ఈ దంపతులు చేరదీయడంతో ఎందరో పిల్లలు ఎందరో పెద్ద పెద్ద చదువులు చదివి నేడు ఉన్నత ఉద్యోగాలు, చదువులు, వివిధ వత్తులు, వ్యాపారాల్లోనూ స్థిరపడి రాణిస్తున్నారు.

మచిలీపట్టణానికి చెందిన కిరణ్‌పాల్ ఎంఎ ఇంగ్లీషు, సోషల్‌వర్క్ పూర్తిచేసి ఆ తర్వాత ఎంఫిల్‌ను అందుకున్నారు. ఆయన కుటుంబంలో చాలా మంది ఉద్యోగాలు చేస్తున్నవారు ఉన్నారు. 2001లో ఓ విద్యాసంస్థలో అధ్యాపకుడిగా చేరారు. ఓరోజు మచిలీపట్నం రూరల్ మండలం పెద్దపట్నం (గొల్లగూడెం) ప్రాంతానికి ఓ శుభ కార్యక్రమానికి హాజరయ్యారు. అతిథులు అందరూ వచ్చారు. అందరూ భోజనాలు చేస్తున్నారు. ఓ ఇద్దరు పిల్లలు మాత్రం బయట రోడ్డుపక్కన నిలబడి ఉన్నారు. ఒంటిపై సరిగా బట్టలు కూడా లేవు. లోపల భోజనాలు జరుగుతున్నాయి. 'అమ్మా...అయ్యా కాస్త అన్నం పెట్టండయ్యా..' అంటూ అరుస్తున్నారు. కానీ వారి పరిస్థితిని చూసినా ఎవ్వరూ పిలిచే పరిస్థితి లేదు. దీనిని స్వయంగా పరిశీలించిన కిరణ్‌పాల్ తనే వారి వద్దకు వెళ్లి భోజనానికి పిలిచారు. తనతోపాటు కూర్చోపెట్టుకుని భోజనం చేయించారు.

తర్వాత వారితో మాట్లాడితే కుటుంబ దయనీయ పరిస్థితులు అర్థమయ్యాయి. ఆరోజే ఆయన నిర్ణయించుకున్నారు. సమాజానికీ, పేదలకు, అభాగ్యులకు ఏదో ఒకటి చేయాలనే భావించాడు. వెంటనే ఆ ఇద్దరు పిల్లలను తనతోపాటు తీసుకెళ్లారు. బెరకా ఆశ్రమం పేరుతో పిఆర్ కాలనీలో చిన్నపాటి పూరిపాకను తీసుకుని పిల్లలకు

విద్యాబుద్ధులు నేర్పించటం ప్రారంభించారు. వీధిబాలలు, బాలకార్మికులు, బస్టాండ్, రైల్వే స్టేషన్లనో చోరీ చేసే పిల్లలు, తల్లిదండ్రుల ఆదరణ లేక, చనిపోయిన వారి పిల్లలు ఇలా అనేక రూపాల్లో పిల్లలు వచ్చి చేర్చేవారు. వారి ఆలనా పాలనా చూసుకుంటుండటంతో మరికొంతమంది చేరిపోయారు. 2005 సునామీ తర్వాత మరింత మంది పిల్లలు వచ్చి చేరారు.

ఈ క్రమంలోనే బెరాకా ఆశ్రమంలో బాలురు, సత్యభారతి పేరుతో బాలకలకు వసతి గహాలు ఏర్పాటుచేశారు. రెండు వసతి గహాల్లో 190 మందిఉంటున్నారు. గడిచిన 20 ఏళ్ల కాలంలో ఎందరో పిల్లలు ఈ ఆశ్రమాల్లో వసతి పొంది నేడు ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారు. అమెరికా, ఇంగ్లాండ్, సింగపూర్ తదితర దేశాల్లో ఉద్యోగాలు, ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్న వారు కూడా ఉన్నారు. అలాంటివారిలో కందేపు గోపీచంద్ ఒకరు. కిరణ్‌పాల్ గురించి అతని బంధువు దిలీప్ తెలుసుకుని తెనాలి దగ్గర కూచిపూడి గ్రామం నుండి తెచ్చి వసతి గృహంలో ఉంచి పెంచారు.

అతడి తల్లిదండ్రులు ఇద్దరూ వ్యాధి వారిని పడి మరణించారు. అతను వచ్చేసరికి టిబి వ్యాధితో బాధ పడుతున్నారు. గోపీచంద్‌ను సొంత బిడ్డగా వైద్యం, విద్యనిచ్చి పెంచారు. ఎంబీఏ పూర్తి చేసిన అతను ప్రస్తుతం సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్నారు. చిన్నపిల్లలుగా వచ్చిన దశ్యశ్రీ, జోయల్, పగిడి రేవతి, వాణీ వీణా నేడు ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్నారు.

2014లో రోడ్లపై బిక్షాటన చేస్తున్న మేరీ, నరసమ్మ, డవీనా, దుర్గ నేడు మంచి విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తున్నారు. ప్రభుదేవా ఇంజనీరింగ్ పూర్తిచేసి ఎంఎస్ చదువుకోసం యుఎస్ఎ వెళ్లారు. నరేష్ యాదవ్, అతని భార్య నర్సింగ్ చేసి ఆర్ఎంపీలుగా ఉద్యోగం చేస్తున్నారు. పసిగుడ్డుగా ఉండగా బెరాకా ఆశ్రమానికి వచ్చిన పాప కరుణ ఇప్పుడు ఏడో తరగతి చదువుతోంది. ఇలా ఏ పిల్ల వాడిని కదిలించినా హృదయ విధారమైన గాథలే... తల్లిదండ్రులు చనిపోయిన పిల్లలు కొందరైతే... అమ్మానాన్న ఇద్దరిలో ఒకరు చనిపోయిన పిల్లలు మరికొందరు ఉన్నారు. అసలు తల్లి, తండ్రి ఎవరో తెలియని పిల్లలు మరికొందరు ఉన్నారు. వికలాంగులూ ఉన్నారు. వీరిని తమ పిల్లలుగా భావిస్తూ ఈ సంస్థ వ్యవస్థాపకులు కిరణ్‌పాల్, ప్రతినిధులు సాకుతున్నారు.

అభాగ్యుల సేవల్లో ...

సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా బెరాకా మినిస్ట్రీస్ ప్రతినిధులు నిరంతరం కృషిచేస్తున్నారు. ఏటేటా ప్రకృతి విపత్తులు చోటు చేసుకున్నప్పుడు, అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లి అక్కడి బాధితులకు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. దుస్తులు, వంట సామగ్రి బియ్యం వంటివి అందిస్తున్నారు. పేద పిల్లలకు చదువు నిమిత్తం పలుసార్లు ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. ఏటేటా వందలాది మంది పిల్లలకు ఉన్నత చదువుల నిమిత్తం లక్షలాది రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. ఆశ్రమాల్లో చదువుకునే పిల్లలకు ఎక్కడా అభద్రతా భావం రాకుండా ప్రశాంతమైన వాతావరణం, పౌష్టికాహారం కల్పిస్తున్నారు. వారిలో సృజనాత్మకత పెంపొందించటానికి బయట పిల్లలతో కలిపి ఆటలపోటీలు ఏర్పాటు చేయించటం, అనాథ పిల్లలతో వారికి బహుమతులు అందించే ఏర్పాట్లు చేస్తున్నారు.

ఆపన్నుల ఆనందంలోనే సంతృప్తి

సమాజంలో తల్లిదండ్రుల ఆదరణ లేని పిల్లలు చాలామంది ఉంటున్నారు. వారు పేదరికంలో మగ్గుతూ చదువు సంధ్యలకు దూరమవుతున్నారు. అలాంటి వారిని అక్కున చేర్చుకుంటున్నాం. గత కొన్నేళ్లుగా అగ్ని ప్రమాదాల్లో ఇళ్లు కాలిపోయిన వారికి ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నాం. చదువుకునే పిల్లలకు ఎల్‌కెజి నుంచి పీజీ వరకూ ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నాం. అనాథలు, అన్నార్తులకు ఆశ్రయం కల్పించి వారికి విద్య, ఆరోగ్యం, క్రమ శిక్షణ, వసతి కల్పిస్తూ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతున్నాం. పోలీసు, రెవెన్యూ, కార్పొరేషన్ అధికారుల నుండి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల నుంచి కూడా మాకు సహకారం అందుతోంది. ఇక్కడ ఆశ్రయం పొందిన వారిలో ఇప్పటికే ఉన్నతి చెంది మేనేజర్లు, అకౌంటెంట్లు, అనలిస్టులు, టీచర్లు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, నర్సులు, వ్యాపారులు, గహిణులుగా ఉన్నారు. మహిళలకు జ్యూయలరీ, గార్మెంట్ మేకింగ్, గాజుల తయారీ, గ్రీటింగ్‌కార్డుల తయారీ, డిటర్జెంట్ వంటి వాటిపై శిక్షణ ఏర్పాటు చేయిస్తున్నాం. చల్లపల్లిలో 25 పేద కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం నిమిత్తం రూ.50వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించాం. ఆపన్నుల కళ్లల్లో కనిపించే ఆనందమే మాకు కొండంత సంతృప్తి!

- బి.ఎస్.కిరణ్‌పాల్
బెరాకా మినిస్ట్రీస్ అధినేత మచిలీపట్నం

- కొడాలి శ్రీను
9492487322,
ప్రజాశక్తి కలెక్టరేట్ విలేకరి, మచిలీపట్నం, కష్ణాజిల్లా

ఈ నిబంధనలు పాటించాల్సిందే!

- 10గంటల నుంచే ప్రేక్షకులకు అనుమతి
- టోపీలు, మొబైల్స్, అత్యవసర మందులకు ఓకే...
- హాజరుకానున్న బాలీవుడ్ స్టార్స్
- రేపు భారత్ × పాకిస్తాన్ మహా సంగ్రామం

పోలీస్ బందోబస్తుతో హోటల్ గదికి వెళ్తున్న పాకిస్తాన్ కెప్టెన్ బాబర్ అజమ్

అహ్మదాబాద్: భారత్-పాకిస్తాన్ జట్ల మధ్య అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగే మ్యాచ్‌ను వీక్షించేందుకు స్టేడియంలోకి వెళ్లే ప్రేక్షకులు పాటించాల్సిన నిబంధనలను గుజరాత్ క్రికెట్ అసోసియేషన్(జిసిఏ) గురువారం విడుదల చేసింది. భద్రతాపరమైన కారణాల దృష్ట్యాఉదయం 10గంటల నుంచే ప్రేక్షకులను స్టేడియంలోకి అనుమతించనున్నట్లు వెల్లడించింది. స్టేడియంలోకి వెళ్లే ప్రేక్షకులు పర్సులు, టోపీలు, మొబైల్ ఫోన్లతోపాటు అత్యవసర మందులను తీసుకెళ్లేందుకు అనుమతిస్తున్నట్లు తెలిపింది. ఈ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లన్నీ ఇప్పటికే హాట్‌కేకుల్లా అమ్ముడయ్యాయని, సుమారు లక్షా 20వేల సీట్ల సామర్థ్యంగల స్టేడియంలో ఈసారి పూర్తిస్థాయిలో ప్రేక్షకులతో నిండుకోనుందని పేర్కొంది. ఇప్పటివరకు విడుదల చేసిన టికెట్లన్నీ అమ్ముడైపోయాయని, ఈ మ్యాచ్‌కోసం సుమారు 11వేలమంది పోలీసులను నియమించినట్లు జిసిఏ తెలిపింది. దీంతో భారత్-పాకిస్తాన్ జట్ల మధ్య జరిగే మ్యాచ్ హోరాహోరీగా సాగడం ఖాయమని పేర్కొంది. ఇక వన్డే ప్రపంచకప్‌లో భాగంగా ఇరుజట్లు తొలి రెండు లీగ్ మ్యాచుల్లో గెలిచిన ఉత్సాహంతో బరిలోకి దిగనున్నాయి. అహ్మదాబాద్‌కు చేరుకున్న పాకిస్తాన్ ఆటగాళ్లు గురువారం సాయంత్రం శిక్షణకు వెళ్లేటప్పుడు, బసచేసిన హోటల్ ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. భారతజట్టు ఆటగాళ్లు కూడా చేరుకోవడంతో వారు కూడా స్టేడియంలో నెట్‌ప్రాక్టీస్‌లో కఠోర సాధన చేశారు.

మ్యాచ్‌కు ముందు సాంస్కృతిక కార్యక్రమాలు...

వన్డే ప్రపంచకప్‌ముందు ఎలాంటి ప్రారంభో త్సవ వేడుకలు చేయని కారణంగా అహ్మదాబాద్‌లో భారత్-పాకిస్తాన్ జట్ల మధ్య జరిగే మ్యాచ్‌కు ముందు 45నిమిషాలపాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని బిసిసిఐ భావిస్తోంది. భారత్-పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్‌ను వీక్షించేందుకు రావాల్సిం దిగా బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్, రజనీకాంత్, దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్‌లకు బిసిసిఐ కార్యదర్శి జే షా గోల్డెన్ టికెట్లను ఇప్పటికే అందజేసి న సంగతి తెలిసిందే. వీరితోపాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా హాజరుకానున్నట్లు సమాచారం.

నకిలీ టిక్కెట్ల విక్రయం...

భారత్-పాకిస్తాన్ జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్‌ను అదునుగా తీసుకున్న కొందరు నకిలీ టిక్కెట్లతో లక్షల రూపాయలు దోచుకున్నారు. గాంధీనగర్, అహ్మదాబాద్‌లో నలుగురు వ్యక్తులు నకిలీ టిక్కెట్ల మోసానికి పాల్పడ్డారు. మొదట ఈ నలుగురు ఒరిజినల్ టిక్కెట్లను కొనుగోలు చేశారు. ఆ తర్వాత అచ్చం అలాగే పదుల సంఖ్యలో నకిలీ టిక్కెట్లను ముద్రించారు. తొలుత 50 టిక్కెట్లను ముద్రించి సొమ్ము చేసుకున్నారు. ఆ తర్వాత మరో 200 టిక్కెట్లను ముద్రించారు. ఒక్కో టిక్కెట్‌ను రూ.2వేల నుంచి రూ.20వేలకు విక్రయించారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు నిందితులు జైమీన్, ధ్రుమిల్, రాజ్ వీర్, ఖుష్‌లను అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.3 లక్షలు స్వాధీనం చేసుకున్నారు.

నెట్స్‌లో శుభ్‌మన్ ప్రాక్టీస్

టీమిండియా స్టార్ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ గురువారం నెట్ ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. డెంగ్యూ జ్వరం కారణం ఆస్ట్రేలియా, ఆఫ్ఘనిస్తాన్ లతో మ్యాచ్‌లకు శుభ్‌మన్ దూరం కాగా.. జ్వరం నుంచి కోలుకున్న శుభ్‌మన్ పాకిస్తాన్‌తో మ్యాచ్‌కు సిద్ధమౌతున్నాడు.

ఆర్కిటిక్ క్వార్టర్స్‌లో సింధు

వంతా(ఫిన్‌లాండ్): ఆసియా క్రీడల్లో విఫలమైన పీవీ సింధు ఆర్కిటిక్ ఓపెన్‌లో అదరగొడుతోంది. మహిళల సింగిల్స్‌లో క్వార్టర్‌ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఎనిమిదో సీడ్ సింధు గురువారం 38 నిమిషాల్లోనే చైనీస్ తైపీకి చెందిన వెన్ చీ హ్సూను 21-11, 21-10తో మట్టికరిపించింది. ఈ ఏడాది ఒక్క టోర్నీలోనూ కార్టర్స్ దాటని ఆమె ఈసారి ఆ గండాన్ని దాటి టైటిల్ గెలవాలనే పట్టుదలతో ఉంది. మరోవైపు.. పురుషుల సింగిల్స్‌లో శ్రీకాంత్, కిరణ్ జార్జ్ అనూహ్యంగా టోర్నీ నుంచి నిష్క్రమించారు. జపాన్ ప్లేయర్ కంటా త్సునేయమ చేతిలో శ్రీకాంత్ 15-21, 12-21తో.. చైనా ఆటగాడు లూ ఝూంగ్ జూ చేతిలో జార్జ్ 10-21, 20-22తో ఓటమిపాలయ్యారు.

"మా దివ్యాంగ్ సోదరీమణులు మరియు సోదరుల కోసం సమగ్రమైన, ప్రాప్యతమైన మరియు సమానమైన భవిష్యత్తును నిర్ధారించడానికి మేము దృఢంగా పని చేస్తున్నాము."
- నరేంద్రమోదీ, ప్రధాన మంత్రి

సామాజిక అధికార శివిర్ ద్వారా సాధికారత

ADIP పథకం కింద దివ్యాంగులకు సహాయక పరికరాల పంపిణీ

శివిర్‌లో 3 వేల మంది లబ్ధిదారులకు సహాయ పరికరాలను ఉచితంగా పంపిణీ చేయడం

మొత్తం ఖర్చు భారత ప్రభుత్వం భరిస్తుంది

శివిర్‌లో కొత్త లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంది

13 అక్టోబర్, 2023 ఉ.09:30 గం.ల నుండి
కన్వెన్షన్ హాల్, జిల్లా పరిషత్, మచిలీపట్నం, కృష్ణ (ఆం.ప్ర)

ముఖ్య అతిథి
ఎ.నారాయణస్వామి
గౌరవ సామాజిక న్యాయం & సాధికారత సహాయ మంత్రి

దివ్వంగజన్ జీవితాలను మార్చడం

ఇప్పటి వరకు 15 వేల శివిరీలు నిర్వహించారు

26 లక్షల మంది లబ్ధిదారులకు సహాయ, సహాయక పరికరాల పంపిణీ, మోటరైజ్డ్ ట్రైసైకిళ్లతో 45 వేల మంది దివ్యాంగులకు లబ్ధి

6 వేలకు పైగా కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు

దివ్యాంగజన్ అర్జున్ పోర్టల్‌లో సహాయక పరికరాల కోసం నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు:
adip.disabilityaffairs.gov.in

CBC 38117/13/0036/2324

ఆరు తప్పిదాలతో ఆసీస్ ఓటమి

సునాయాస క్యాచ్‌లు జారవిడిచిన కంగారు ఫీల్డర్లు

134 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా గెలుపు



డికాక్
(109 పరుగులు)

లక్నో: ఐసిసి వన్డే ప్రపంచకప్‌లో ఐదుసార్లు ఛాంపియన్ ఆస్ట్రేలియా జట్టు మరో ఓటమిని చవిచూసింది. గురువారం జరిగిన రెండో లీగ్ మ్యాచ్‌లో ఆసీస్ జట్టు 134 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా చేతిలో ఓటమిపాలైంది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా నిర్ణీత 50 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 311పరుగులు చేయగా.. భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆస్ట్రేలియా 40.5 ఓవర్లలో 177 పరుగులకే కుప్పకూలింది. ఆసీస్ ఓటమికి ఫీల్డర్లు వదిలేసిన ఆరు క్యాచ్‌లే ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. తొలుత దక్షిణాఫ్రికాను ఓపెనర్లు డికాక్, కెప్టెన్ బవుమా సెంచరీ భాగస్వామ్యంతో ఆదుకున్నారు. వీరిద్దరూ కలిసి తొలి వికెట్‌కు 108 పరుగులు జతచేశారు. ఈ క్రమంలో కెప్టెన్ బవుమా వ్యక్తిగత స్కోర్ 35 పరుగుల వద్ద ఔట్యయ్యాడు. ఆ తర్వాత డికాక్(109) సెంచరీకి తోడు మార్‌క్రమ్(56) అర్ధసెంచరీతో మెరిసాడు. జట్టు స్కోర్ 197 పరుగుల వద్ద డీకాక్ మూడో వికెట్‌గా ఔటయ్యాడు. చివర్లో క్లాసెన్(29), జెన్సన్(26) కూడా బ్యాట్ ఝుళిపించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్, గ్లెన్ మ్యాక్స్‌వెల్‌కు రెండేసి, హేజిల్ వుడ్, కమిన్స్, జంపాకు ఒక్కో వికెట్ దక్కాయి. ఛేదనలో ఆస్ట్రేలియా జట్టు ఓపెనర్ మిచెల్ మార్ష్(7) వికెట్‌ను త్వరగా కోల్పోయింది. వార్నర్(13), స్మిత్(19)కి తోడు ఇంగ్లీస్(5), మ్యాక్స్‌వెల్(3), స్టొయినీస్(8) సింగిల్ డిజిట్‌కే పెవీలియన్‌కు చేరారు. దీంతో ఆసీస్ జట్టు 70 పరుగులకే 6వికెట్లు కోల్పోయి ఓటమి కోరల్లో నిలిచింది. లబూషేన్(46) టాప్ స్కోరర్. చివర్లో స్టార్క్(27), కమిన్స్(22) రెండంకెల స్కోర్ చేశారు. రబడాకు మూడు, మహరాజ్, షాంసీ, జెన్సన్‌కు రెండేసి, ఎన్గిడికి ఒక వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ డికాక్‌కు లభించింది.

వన్డే ప్రపంచకప్‌లో నేడు..
న్యూజిలాండ్ × బంగ్లాదేశ్
(వేదిక: చెన్నై; మ.2.00గం॥లకు)

స్కోర్‌బోర్డు..

దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్: డికాక్ (బి)మ్యాక్స్‌వెల్ 109, బవుమా (సి)వార్నర్ (బి)మ్యాక్స్‌వెల్ 35, డుస్సెల్ (సి-సబ్)అబాట్ (బి)జంపా 26, మార్‌క్రమ్ (సి)హేజిల్‌వుడ్ (బి)కమిన్స్ 56, క్లాసెన్ (సి)ఇంగ్లీస్ (బి)హేజిల్‌వుడ్ 29, మిల్లర్ (బి)స్టార్క్ 17, జెన్సన్ (సి)వార్నర్ (బి)స్టార్క్ 26, రబడా (నాటౌట్) 0, మహరాజ్ (నాటౌట్) 0, అదనం 13. (50 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి) 311పరుగులు. **వికెట్ల పతనం:** 1/108, 2/158, 3/197, 4/263, 5/267, 6/310, 7/311 **బౌలింగ్:** స్టార్క్ 9-1-53-2, హేజిల్‌వుడ్ 9-0-60-1, మ్యాక్స్‌వెల్ 10-1-34-2, కమిన్స్ 9-0-71-1, జంపా 10-0-70-1, మిచెల్ మార్ష్ 1-0-6-0, స్టొయినీస్ 2-0-11-0

ఆస్ట్రేలియా ఇన్నింగ్స్: మిచెల్ మార్ష్ (సి)బవుమా (బి)జెన్సన్ 7, వార్నర్ (సి)డుస్సెన్ (బి)ఎన్గిడి 13, స్టీవ్ స్మిత్ (ఎల్‌బి)రబడా 19, లబూషేన్ (సి)బవుమా (బి)మహరాజ్ 46, ఇంగ్లీస్ (బి)రబడా 5, మ్యాక్స్‌వెల్ (సి అండ్ బి) మహరాజ్ 3, స్టొయినీస్ (సి)డికాక్ (బి)రబడా 5, స్టార్క్ (సి)డికాక్ (బి)జెన్సన్ 27, కమిన్స్ (సి)మిల్లర్ (బి)షాంసీ 22, జంపా (నాటౌట్) 11, హేజిల్‌వుడ్ (సి)రబడా (బి)షాంసీ 2, అదనం 17. (40.5ఓవర్లలో ఆలౌట్) 177పరుగులు. **వికెట్ల పతనం:** 1/27, 2/27, 3/50, 4/56, 5/65, 6/70, 7/139, 8/143, 9/175, 10/177 **బౌలింగ్:** ఎన్గిడి 9-2-18-1, జెన్సన్ 7-0-54-2, రబడా 8-1-33-3, మహరాజ్ 10-0-30-2, షాంసీ 7.5-0-16-2.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68